జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | గురువారం 7 మే 2026 | సంపుటి : 01 | సంచిక : 104 | పేజీలు : 12 | వెల :3/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



### నూతన ప్రభుత్వ ఏర్పాటుకు
## మార్గం సుగుమం

- సీఎం పదవికి హిమంత బిశ్వశర్మ రాజీనామా
- సీఎం పదవికి రాజీనామా చేసిన అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ
- గవర్నర్‌కు సమర్పించిన రాజీనామా లేఖ

### ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా
# రూపాంతరం



- రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు
- 39 వేల ఉద్యోగాలు
- ఎస్ఐపీబీ కీలక నిర్ణయాలివే
- సీఎం అధ్యక్షతన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు సమావేశం
- రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ ఎస్ఐపీబీ ఆమోదం

**అమరావతి**

రాష్ట్రాన్ని పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో భారీ అడుగు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 17వ ఎస్ఐపీబీ సమావేశంలో రూ.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఆమోదం తెలపగా, వీటి ద్వారా దాదాపు 39 వేల మందికి ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. విశాఖలో రిలయన్స్ డేటా సెంటర్‌కు గ్రీన్ సిగ్నల్‌తో పాటు శక్తి, పరిశ్రమలు, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో విస్తృత ప్రాజెక్టులు ముందుకు వచ్చాయి. అనుమతుల నుంచి ప్రారంభోత్సవం వరకు ప్రతి దశలో వేగం, పారదర్శకతతో ఏపీకి ప్రత్యేక బ్రాండ్ తీసుకురావాలని - మిగతా3లో



## టెన్నల్‌లోనే మంత్రి
## ఏకంగా 20 గంటలు..
### వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ**

సాగునీటి వనరులను సద్వినియోగం చేసుకుని ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కషి చేస్తోందని జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల పర్యవేక్షణ నిమిత్తం మంగళవారం మధ్యాహ్నం వచ్చిన ఆయన బుధవారం మధ్యాహ్నం వరకు ఇక్కడే ఉండి పోయారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలవరం తో సహా రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులు ప్రోగ్రెస్ గురించి వివరించారు. పనులు ఇంత సంక్లిష్టమైపోయి నరకయాతన చవి చూడటానికి ఐదేళ్ల జగన్ అరాచక పాలనే కారణమని ఆయన పేర్కొన్నారు. ఇందుకు వెలిగొండ పెద్ద ఉదాహరణ అని అన్నారు. 3000 కోట్ల రూపాయల పనులు మిగిలి ఉండగా జాతికి అంకితం చేసిన ద్రోహి జగన్ గా ఆయన పేర్కొన్నారు. అయినా ఆయనలో కించిత్తు మార్పు - మిగతా3లో



### పంజాబ్‌లో
## హై అలర్ట్

- రెండు గంటల్లో 2చోట్ల పేలుళ్లు.. రంగంలోకి ఎన్ఐఏ
- పేలుడులో ఏదైనా కుట్రకోణం ఉందా అనే దానిపైనా దర్యాప్తు
- ఘటనా స్థలికి చేరుకుని ఆధారాలు సేకరించిన జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు

## భారత్- వియత్నాం ద్వైపాక్షిక వాణిజ్యం

- 25బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం
- భారత్ అనుసరిస్తున్న 'యాక్ట్ ఈస్ట్' విధానంలో వియత్నాం కీలక దేశం
- యుపిఐ వ్యవస్థను వియత్నాం ఫాస్ట్ పేమెంట్ సిస్టమ్‌తో త్వరలో అనుసంధానం
- రెండు దేశాల మధ్య విమాన అనుసంధానం నిరంతరం పెరుగుతుండటం చాలా సంతోషంగా ఉంది.



### కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై
### సమగ్రంగా పూర్తి వివరాలు
# సమర్పించండి

- భూసేకరణ, జరిగిన పని, చేయాల్సిన పని ఇలా అన్ని వివరాలుండాలని ఆదేశించిన సీఎం
- 21, 22 ప్యాకేజీల పనుల గురించి ఇటీవల ముఖ్యమంత్రి సమీక్ష
- తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు



**హైదరాబాద్**

అక్కడో పని ఇక్కడో పని చేపట్టడం కాకుండా కాళేశ్వరం ప్రాజెక్టులో చేపట్టిన అన్ని ప్యాకేజీల వివరాలను సమగ్రంగా తయారు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు టీఎంసీ పనులతో సహా అన్నింటిలోనూ భూసేకరణ, జరిగిన పని, చేయాల్సిన పని ఇలా అన్ని వివరాలు ఉండాలని సూచించారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా శ్రీరామ్? సాగర్ ప్రాజెక్ట్? నుంచి ఉమ్మడి నిజామాబాద్‌కు నీటిని మళ్లించే 21, 22 ప్యాకేజీల పనుల గురించి ఇటీవల సీఎం సమీక్షించారు. మాసాని, మంచిప్ప చెరువుల సామర్థ్యం పెంచడానికి గతంలో ఇచ్చిన ఉత్తర్వులు, మళ్లీ రద్దు చేయడం, కొత్తగా ఐదు టీఎంసీలతో చెరువుల కెపాసిటీని పెంచి నీటిని సప్లై చేయడం తదితర ప్రతిపాదనలపై - మిగతా3లో



## ఆసక్తికరంగా తమిళ రాజకీయాలు

- గవర్నర్‌ను కలిసిన విజయ్
- మద్దతు ఇవ్వమంటున్న లెఫ్ట్ పార్టీలు
- లోక్‌భవన్‌కు చేరుకున్న టీవీకే అధినేత విజయ్
- గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను కలిసిన విజయ్
- ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరిన విజయ్

### వైద్యులకు
# ఉద్వాసన

- విధులకు డుమ్మా..
- 51 మంది వైద్యులకు ఉద్వాసన
- త్వరలో మరో ముగ్గురు ప్రొఫెసర్లపై వేటు
- మరో 33 మంది వైద్యులకు ఛార్జిమెమోల జారీ
- బాధ్యతారాహిత్యాన్ని ఉపేక్షించమని మంత్రి సత్యకుమార్ వెల్లడి




**అమరావతి**

అనధికారికంగా విధులకు దూరంగా ఉన్న డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పరిధిలోని 51 మంది వైద్యులను విధుల నుంచి ప్రభుత్వం వారిని శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగించింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. వీరిలో ఎనిమిది మంది అసోసియేట్ ప్రొఫెసర్లు , 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారని తెలిపారు. ఆరేళ్ల నుంచి - మిగతా3లో

## లోక్‌సభలో ప్రతి 6వ బీజేపీ ఎంపీ ఓట్ల చోరీ ద్వారానే గెలిచారు

- నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే లోక్‌సభలో బీజేపీ 140 స్థానాలు కూడా గెలుచుకోలేదని రాహుల్ గాంధీ జోస్యం
- ఓటర్ల జాబితాలను, ఎన్నికల ప్రక్రియను వక్రీకరించడానికి వారు తమ జేబులో పెట్టుకున్న సంస్థలు 'రిమోట్ కంట్రోల్'తో నడుస్తున్నాయి



# ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 25 ప్రాజెక్టులకు సంబంధించిన భారీ పెట్టుబడులకు కీలక నిర్ణయాలు తీసుకుంది. విశాఖలో రిలయన్స్ సంస్థ రూ.1,08,010 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్?ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను కూడా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును, తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది.

**వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్**

ప్రతిపాదనలు ఒప్పందాలుగా, ఒప్పందాలు నేలమీద పెట్టుబడులుగా మారాల్సిందేనని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అనుమతుల జారీ విషయంలో ఒక్కరోజు కూడా ఆలస్యం ఉండకూడదని, పరిశ్రమలు త్వరితగతిన స్థాపన దశకు చేరుకునేలా సమన్వయం అవసరమని స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఈలకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం, "వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్" లక్ష్యాన్ని సాధించడంలో వాటి పాత్ర కీలకమని వివరించారు. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు, గ్యాస్ పైప్‌లైన్ వంటి మౌలిక వసతుల విస్తరణపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు.

రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విశాఖలో డేటాసెంటర్ ఏర్పాటు రూ.1,08,010 కోట్ల పెట్టుబడి, 1000 మందికి ఉద్యోగాలు

రిలయన్స్ ఇండస్ట్రీస్ - శ్రీసత్యసాయి జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు రూ.51,300 కోట్ల పెట్టుబడులు, 20 వేల మందికి ఉద్యోగాలు

అదాని హైడ్రో ఎనర్జీ ఎలెవెన్ కడప జిల్లాలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ రూ. 12,297 కోట్ల పెట్టుబడులు, 3375 మందికి ఉద్యోగాలు

రాయల్ ఎన్ ఫీల్డ్, తిరుపతి జిల్లా, రూ.2508 కోట్ల పెట్టుబడులు, 3 వేల మందికి ఉద్యోగాలు

ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం

రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వచ్చిన ప్రతీ ప్రతిపాదనా ఒప్పందంగా మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కుదుర్చుకున్న ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం చెందాలన్నారు. ఒక పెట్టుబడి, పరిశ్రమ రాష్ట్రానికి వచ్చే విషయంలో అనుమతుల నుంచి శంకుస్థాపన, ప్రారంభోత్సవం వరకు నిర్దేశిత గడువులోగా జరిగేలా చూడాలన్నారు. ఒప్పందం చేసుకున్న కంపెనీల శంకుస్థాపన నుంచి ఉత్పత్తి వరకూ నిర్దిష్టమైన కాలపరిమితిలో జరిగేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.

నంద్యాలలో క్లీన్ రెన్యూబుల్ ఎనర్జీ హైబ్రిడ్ త్రీ రూ.155 కోట్లతో 40 ఉద్యోగాలు, అనంతపురంలో క్లీన్ ఎనర్జీ హైబ్రిడ్ ట్వెల్వ్, థర్టీన్ సంస్థలు చెరో రూ.779 కోట్లతో 125 ఉద్యోగాలు కల్పించనున్నాయి. కడపలో అదానీ హైడ్రో ఎనర్జీ ఎలెవన్ రూ.12,297 కోట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌తో 3375 మందికి ఉపాధి, తిరుపతిలో యమాన్కో గ్రీన్ హైడ్రోజన్ రూ.9398 కోట్లతో 5820 ఉద్యోగాలు అందిస్తుంది. విజయనగరంలో అమృత శ్రీ బయో సీఎన్‌జీ రూ.89 కోట్లతో 402 ఉద్యోగాలు, నెల్లూరులో బాలాజీ బయోఎనర్జీ రూ.59 కోట్లతో 335 ఉద్యోగాలు, ఏలూరులో హెచ్‌పీసీఎల్ గ్రీన్ ఎనర్జీ రూ.100 కోట్లతో 150 ఉద్యోగాలు, తిరుపతిలో ఎనర్జియా బయోఫ్యూయల్స్ రూ.59 కోట్లతో 335 ఉద్యోగాలు, తూర్పుగోదావరిలో విభా బయోఫ్యూయల్స్ రూ.67 కోట్లతో 110 ఉద్యోగాలు, ఎన్టీఆర్ జిల్లాలో ఐఓసీ జీపీఎస్ రూ.120 కోట్లతో 200 ఉద్యోగాలు, పలనాడులో డెల్టా బయోగ్యాస్ రూ.100 కోట్లతో 750 ఉద్యోగాలు కల్పించనున్నాయి.

క్లీన్ రెన్యూబుల్ ఎనర్జీ హైబ్రీడ్ త్రీ లిమిటెడ్, నంద్యాలలో రూ.155 కోట్ల పెట్టుబడులు, 40 మందికి ఉద్యోగాలు

క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ ట్వెల్వ్ లిమిటెడ్ అనంతపురం జిల్లా రూ.779 కోట్ల పెట్టుబడులు, 125 మందికి ఉద్యోగాలు

క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ థర్టీన్ లిమిటెడ్ అనంతపురం జిల్లా రూ.779 కోట్ల పెట్టుబడులు 125 మందికి ఉద్యోగాలు

యమాన్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతి జిల్లాలో గ్రీన్ హైడ్రోజన్ రూ.9398 కోట్ల పెట్టుబడులు, 5820 మందికి ఉద్యోగాలు

అమృత శ్రీ బయో సీఎన్జీ లిమిటెడ్ విజయనగరం రూ.89 కోట్ల పెట్టుబడులు, 402 మందికి ఉద్యోగాలు

బాలాజీ బయోఎనర్జీ ఆర్గానిక్స్, నెల్లూరు జిల్లా రూ.59 కోట్ల పెట్టుబడులు, 335 మందికి ఉద్యోగాలు

హెచ్ పీసీఎల్ రెన్యూబుల్ గ్రీన్ ఎనర్జీ, ఏలూరు జిల్లా రూ.100 కోట్ల పెట్టుబడులు, 150 మందికి ఉద్యోగాలు

ఎనర్జియా బయో ఫ్యూయల్స్ తిరుపతి జిల్లాలో సీబీజీ ప్లాంట్ రూ.59 కోట్ల పెట్టుబడులు, 335 మందికి ఉద్యోగాలు

విభా బయో ఫ్యూయల్స్ తూర్పుగోదావరి జిల్లా రూ.67 కోట్ల పెట్టుబడులు, 110 మందికి ఉద్యోగాలు

ఐఓసీ జీపీఎస్ రెన్యువబుల్స్ ఎన్టీఆర్ జిల్లాలో సీబీజీ ప్లాంట్ రూ.120 కోట్లు పెట్టుబడులు, 200 మందికి ఉద్యోగాలు

డెల్టా బయోగ్యాస్ పలనాడు జిల్లా రూ.100 కోట్లు పెట్టుబడులు, 750 మందికి ఉద్యోగాలు

క్యారియర్ ఎయిర్ కండిషనింగ్, తిరుపతి జిల్లాలో బల్క్ చిల్లర్స్ తయారీ రూ.863 కోట్ల పెట్టుబడులు, 721 మందికి ఉద్యోగాలు

ఎన్ఎస్టీఎల్ డీఆర్డీఓ, అమరావతి క్వాంటం వ్యాలీ రూ.22.5 కోట్ల పెట్టుబడి, 20 మందికి ఉద్యోగాలు

అనుమతుల విషయంలో ఎక్కడా జాప్యం జరగకూడదు : ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో ఒక్క రోజు కూడా జాప్యం జరగకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అనుమతుల జారీ విషయంలో ఏపీ బ్రాండ్ సృష్టించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఆకర్షించాలంటే ఇతరుల కంటే మనం ఎలా భిన్నమో ఏపీలో అనుమతులు ఎంత సులభతరమన్నది చాటి చెప్పాలని దిశానిర్దేశం చేశారు. ఏపీలో ప్రాజెక్టులు రావాలన్న తపన ఉన్న అధికారులను అనుమతులు ఇచ్చే స్థానాల్లో నియమించాలని సూచించారు. ఐటీ, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లోనూ కీలక పెట్టుబడులకు ఆమోదం లభించింది. తిరుపతిలో క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ రూ.863 కోట్లతో 721 ఉద్యోగాలు, అమరావతిలో ఎన్ఎస్టీఎల్ క్వాంటం వ్యాలీ రూ.22.5 కోట్లతో 20 ఉద్యోగాలు కల్పించనున్నాయి. అనంతపురం, అన్నమయ్య జిల్లాల్లో స్నేహ ఫార్మ్స్ రూ.277.94 కోట్లతో 435 ఉద్యోగాలు, కర్నూలులో గ్రైడోన్ ఎనర్జీ రూ.3149 కోట్లతో 320 ఉద్యోగాలు, శ్రీసిటీలో అపోలో టైర్స్ రూ.6100 కోట్లతో 1000 ఉద్యోగాలు, నెల్లూరులో ఇఫ్కో సెజ్‌లో ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్ అండ్ ఫ్రాగ్రెన్సెస్ రూ.3153 కోట్లతో 172 ఉద్యోగాలు, తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ రూ.2508 కోట్లతో 3 వేల ఉద్యోగాలు సృష్టించనున్నాయి.

పల్నాడులో చెట్టినాడ్ సిమెంట్స్ రూ.1340 కోట్లతో 360 ఉద్యోగాలు, కాకినాడలో ఏఏకె సౌత్ ఈస్ట్ ఇండియా రూ.171.52 కోట్లతో 102 ఉద్యోగాలు, గుంటూరులో ఐటీసీ రూ.51.65 కోట్లతో 50 ఉద్యోగాలు, తిరుపతిలో హ్యాంగ్యో ఐస్‌క్రీమ్స్ రూ.74.49 కోట్లతో 110 ఉద్యోగాలు కల్పించనున్నాయి. ఈ సమగ్ర పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు తీసుకురానున్నాయి.

స్నేహ ఫార్మ్స్ లిమిటెడ్ అనంతపురం, అన్నమయ్య జిల్లాలు, రూ,277.94 కోట్ల పెట్టుబడులు, 435 మందికి ఉద్యోగాలు

గ్రైడోన్ ఎనర్జీ లిమిటెడ్, కర్నూలు జిల్లా, రూ.3149 కోట్ల పెట్టుబడులు, 320 ఉద్యోగాలు

అపోలో టైర్స్, తిరుపతి జిల్లా, శ్రీసిటీ రూ,6100 కోట్లు పెట్టుబడులు, 1000 మందికి ఉద్యోగాలు

ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్, ఫ్రాగ్రెన్సెస్ ఇఫ్కో సెజ్ నెల్లూరు, రూ.3153 కోట్ల పెట్టుబడులు, 172 మందికి ఉద్యోగాలు

చెట్టినాడ్ సిమెంట్స్. పల్నాడు జిల్లా, రూ.1340 కోట్లు పెట్టుబడులు, 360 మందికి ఉద్యోగాలు

ఏఏకె సౌత్ ఈస్ట్ ఇండియా కాకినాడ జిల్లా, రూ.171.52 కోట్ల పెట్టుబడులు, 102 మందికి ఉద్యోగాలు

ఐటీసీ లిమిటెడ్, గుంటూరు జిల్లా రూ.51.65 కోట్ల పెట్టుబడులు, 50 మందికి ఉద్యోగాలు

హ్యాంగ్యో ఐస్ క్రీమ్స్ తిరుపతి జిల్లా రూ.74.49 కోట్ల పెట్టుబడులు, 110 మందికి ఉద్యోగాలు

ఎంఎస్ఎంఈలకు అంతే ప్రాధాన్యం : పెట్టుబడుల విషయంలో భారీ పరిశ్రమలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో, ఎంఎస్ఎంఈలకు అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ విషయంలో ఎంఎస్ఎంఈలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అన్ని పారిశ్రామిక ప్రాంతాలకు గ్యాస్ పైప్ లైన్ అందుబాటులో ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పించాలని చంద్రబాబు సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్? రంగంలో రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని పెట్టుబడులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యాన, వాణిజ్య పంట ఉత్పత్తులకు విలువ జోడింపు జరగాలన్నారు. ఆయిల్ పాం, మామిడి, కొబ్బరి, కోకో సహా పలు పంటలకు వ్యాల్యూ అడిషన్ ఇస్తే రైతులకు ఎంతో మంచి జరుగుతుందని సీఎం చంద్రబాబు వివరించారు. ఈ సమావేశంలో సీఎస్ సాయిప్రసాద్, మంత్రులు టీజీ భరత్, అచ్చెన్నాయుడు, సుభాష్, వివిధ శాఖల అధికారులు, వర్చువల్‌గా మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రలో వారసులొస్తున్నారు



**విశాఖపట్టణం :** రాజకీయాల్లో వారసత్వాలకు కొరత, కొదవలేదు. సీనియర్లు తమ కుటుంబాల నుంచి నాయకులను పరిచయం చేస్తున్నారు. యువ నేతలు కూడా దూకుడుగానే వ్యవహరిస్తున్నారు. టికెట్ వస్తుందా రాదా అనే విషయాన్ని పక్కన పెడితే యువ నేతలు ఉత్సాహంగానే రాజకీయాలు చేసేందుకు ముందుకు వస్తున్నారు .ఈ క్రమంలో రాయలసీమ నుంచి ఎక్కువ మంది యువ నేతలు కనిపిస్తుండగా.. అదే స్థాయిలో ఉత్తరాంధ్ర నుంచి కూడా యువ నేతలు రాజకీయ రంగ ప్రవేశం ఇప్పటికే చేశారు. మరి కొందరు రెడీగా కూడా ఉన్నారు. అయితే వీరిలో ఎంతమంది ప్రజలను ఒప్పించగలరు.. మెప్పించగలరు.. ఓటు బ్యాంకును సాధించగలరు.. అనే విషయాలు ఎటు తేలడం లేదు. గత ఎన్నికల్లోనే ఒకరిద్దరు సీనియర్ నాయకులు తమ వారసులను రంగంలోకి దింపాలని భావించారు. , పోటీ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అటు వైసిపి ఇటు టిడిపి కూడా వారసులకు టికెట్లు ఇవ్వలేదు. దీంతో వారసులు పక్కకు తప్పుకోవాల్సి వచ్చింది. అయితే ఇప్పుడు వచ్చే ఎన్నికల నాటికి మాత్రం ఖచ్చితంగా తమ వారసులను బరిలో నెలపాలని సీనియర్లు ఇప్పటినుంచే పటు బడుతున్నారు. తమ పిల్లలను నియోజకవర్గాల్లోకి దింపేశారు కూడా. ఇలాంటి వారిలో ఉమ్మడి విశాఖపట్నంలోని నర్సీప ట్నం నియోజకవర్గం నుంచి చింతకాయల విజయ్ దూకుడుగా ఉన్నారు. ఈయన పార్టీలో సీనియర్ యువనేతగా పనిచేస్తున్నారు. గత ఎన్నికల సమయంలోనూ దీనికి ముందు కూడా ఆయన యాక్టివ్గా పార్టీ కార్యక్రమాల్లో పార్టిసిపేట్ చేశారువచ్చే ఎన్నికల్లో కచ్చితంగా విజయ్ కు టికెట్ ఇవ్వాల్సిందేనని ఆయన తండ్రి, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పట్టుబడుతున్నారు. పైగా లోకేష్ టీం లో ఉన్నారన్న చర్చ కూడా వినిపిస్తోంది. దీంతో ఖచ్చితంగా విజయ్‌కు టికెట్ లభించటం ఖాయమని అంటున్నారు. ఇక స్థానికంగా ఉన్న రాజకీయాలను గమనిస్తే చింతకాయల విజయ్ కు యువత ఫాలోయింగ్ ఎక్కువగానే ఉంది. ప్రజల్లోనూ అయ్యన్నపాత్రుడుకు ఉన్న సానుభూతి.. వారికి ఉన్న రాజకీయ వర్గం విజయ్‌కు అనుకూలంగానే మారే పరిస్థితి కనిపిస్తోంది. దీంతో ఆయన విజయం సాధించడం ఖాయమని చెబుతున్నారు ఇక ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని ఆముదాల వలస నియోజకవర్గం నుంచి ఈ దఫా తమ్మినేని చిరంజీవి కచ్చితంగా పోటీ చేస్తారని ఆయన తండ్రి అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఘంటాపదంగా చెబుతున్నారు. వాస్తవానికి గత ఎన్నికల్లోనే చిరంజీవి నాగ్‌కు టిక్కెట్టు ఇవ్వాలని సీతారాం పట్టుబట్టారు. కానీ.. అనూహ్యంగా రాజకీయ పరిణామాలు మారిపోవడంతో జగన్ ఈ విషయాన్ని పక్కనపెట్టి సీతారామ్‌కే టికెట్ కేటాయించారు. కానీ ఇప్పుడు ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నందున వచ్చే ఎన్నికల్లో చిరంజీవి నాగ్ కు టికెట్ ఇవ్వాల్సిందేనని సీతారాం తేల్చేశారు. దీనిపై వైసీపీ అధినేత జగన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోయినప్పటికీ టికెట్ ఖాయమనే చర్చ నడుస్తోంది ఇక చిరంజీవి రాజకీయాలను చూసుకుంటే గత రెండు ఎన్నికల్లో కూడా తండ్రి తరఫున ఆయన ప్రచారం చేశారు. యువతను ఆకట్టుకునే లాగా వ్యవహరించారు. ముఖ్యంగా ఐటి రంగంలో అనుభవం ఉన్న చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని ముమ్మరం చేయడం విశేషం. తరచుగా సోషల్ మీడియాలో ఆయన అనేక పోస్టులు పెడుతూ ఉంటారు. యూట్యూబ్ లో చానల్స్ కూడా నడుపుతారు. దీంతో ఆయనకు మంచి ఫాలోయింగ్ ఉందని చెబుతారు. ఇది వచ్చే ఎన్నికల్లో చిరంజీవికి కలిసివచ్చే అంశం అని అంటున్నారు. ఇక ఉత్తరాంధ్రకు చెందిన మరో యువ నాయకుడు కిడారి శ్రావణ్ కుమార్ 2014లో వైసిపి తరఫున అరకు నుంచి పోటీ చేసిన కిడారి సర్వేశ్వరరావు తర్వాత కాలంలో టిడిపిలోకి వచ్చారు. ఆయనకు మంత్రి పదవి దక్కుతుందని కూడా చర్చ నడిచింది. ఇంతలోనే మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో సర్వేశ్వరరావు మృతి చెందారు. అనంతరం ఆయన వారసుడిగా కిడారి శ్రావణ్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు ఆయనకు మంత్రి పదవి కూడా ఇచ్చారు. నిజానికి అప్పటికి అటు అసెంబ్లీకి కానీ ఇటు శాసన మండలికి కానీ శ్రావణ్ కుమార్ ప్రాతినిధ్యం వహించడం లేదు. అయినప్పటికీ ఆరు మాసాల పాటు ఆయన మంత్రిగా పనిచేశారు. తర్వాత 2019 ఎన్నికల్లో అదే అరకు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయనకు టిడిపి టికెట్ ఇచ్చింది. కానీ వైసీపీ హవాతో పాటు జగన్ పాదయాత్ర కారణంగా శ్రావణ్ కుమార్ పరాజయం పాలయ్యారు. ఓ రకంగా చెప్పాలంటే ఆయనకు డిపాజిట్ దక్కలేదని కూడా ప్రచారంలో ఉంది. గత ఎన్నికల విషయానికి వచ్చేసరికి అసలు పార్టీ టికెట్ కూడా ఇవ్వలేదు. అంతర్గతంగా చేయించిన సర్వేలు పార్టీ సీనియర్ నాయకులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకున్న చంద్రబాబు గత ఎన్నికల్లో ఈ టికెట్ను మిత్రపక్షమైన బిజెపికి కేటాయించారు. ఇక వచ్చే ఎన్నికల నాటికైనా కిడారి శ్రావణ్‌కు టికెట్ దక్కుతుందా లేదా అనేది చూడాలి. ప్రస్తుతం అయితే ఆయన తన ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయం లో యువతను ఆకర్షించే దిశగా కూడా ప్రయత్నిస్తున్నారు. కానీ, వచ్చే ఎన్నికల నాటికి టికెట్ విషయంలో పార్టీ నుంచి ఇంకా ఎటువంటి హామీ లభించలేదు. ఆయన చేసే పనితీరు, పార్టీలో వ్యవహరించే విధానాలు, పార్టీని ముందుకు తీసుకెళ్లే విషయంలో ఎలా వ్యవహరిస్తారు అనే అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే టికెట్ పై క్లారిటీ వచ్చే అవకాశం ఉందని స్థానిక టిడిపి నేతలు చెబుతున్నారు. సో ఇలా కొంతమంది యువ నాయకులు ఉత్తరాంధ్ర నుంచి రాజకీయాల్లోకి వచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మరి ఏ మేరకు సక్సెస్ అవుతారు అనేది చూడాలి.

## వైద్యులకు ఉద్వాసన

-మొదటిపేజీ తరువాయి

విధులకు దూరంగా ఉన్న వారు కూడా వీరిలో ఉన్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్(కాండక్ట్) రూల్స్ (అతిక్రమణ)--3 --1964 అనుసరించి వైద్యులను విధుల నుంచి తప్పించినట్లు పేర్కొన్నారు. ఏడాదికి మించి విధులకు దూరంగా ఉన్న వారిని రాజీనామా చేసినట్లుగా భావించి చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని తెలిపారు. అయినా.. సంజాయిషీ నోటీసులను జారీ చేసి తగిన సమయం ఇచ్చామని చెప్పారు. అయినప్పటికీ స్పందన లేనందున 51 మంది వైద్యులను విధులు నుంచి తప్పించినట్లు మంత్రి శ్రీ సత్యకుమార్ వివరించారు. విధుల నిర్వహణలో అలక్ష్యంగా వ్యవహరించే వారిని, అనధికారికంగా విధులకు దూరంగా ఉండే వారి విషయంలో కఠిన చర్యలు తప్పవని మంత్రి సత్యకుమార్ హెచ్చరించారు. విధుల్లో బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టంచేశారు. బోధనాసుపత్రుల్లో రెగ్యులర్ విధానంలో ప్రభుత్వ నోటిఫికేషన్లు అనుసరించి, విధుల్లో చేరిన వారు అనధికారికంగా డ్యూటీలకు గైర్హాజరవుతున్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి వారు ఎక్కువగా ఉన్నారు. సొంత వ్యాపకాలతో అనధికారికంగా వీరు విధులకు దూరంగా ఉంటున్నందున ఈ ప్రభావం రోగులకు అందే వైద్య సేవలపై తీవ్రంగా కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో మంత్రి సత్యకుమార్ జారీచేసిన ఆదేశాలు అనుసరించి, డీఎంఈ అధికారులు అనధికారికంగా విధులకు దూరంగా ఉన్న వారి వివరాలను సదరు ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి తెప్పించి, జాబితాను సిద్ధం చేశారు. వీరిని అధికారకంగా విధుల నుంచి తప్పించేందుకు అవసరమైన నియమ నిబంధనలను అధికారులు అనుసరించారు. అసోసియేట్ ప్రొఫెసర్లలో 8 మంది ఉండగా ఆంధ్ర వైద్య కళాశాలకు చెందిన ఒకరు 2020 ఫిబ్రవరి 7 నుంచి విధులకు దూరంగా ఉన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్లు 41 మంది ఉండగా ఒకరు 2022 ఆగస్టు 22వ తేదీ నుంచి విధులకు హాజరుకావడం లేదు. కడప, అనంతపురం, ఒంగోలు, తిరుపతి, విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, నెల్లూరు, మార్కాపురం కళాశాలలకు చెందిన వారు వీరిలో ఎక్కువగా ఉన్నారు. ట్యూటర్లలో ఇద్దరు ఉన్నారు. ఒకరైతే ఏడేళ్ల నుంచి విధులకు దూరంగా ఉన్నారు. ప్రొఫెసర్ల కేటగిరిలో ముగ్గురు దీర్ఘకాలం నుంచి విధులకు దూరంగా ఉన్నారు. వీరి విషయంలోనూ కఠిన చర్యలు త్వరలో ఉండబోతున్నాయి. ఐదుగురు ప్రొఫెసర్లు దీర్ఘ కాలౌ నుంచి విధులకు దూరంగా ఉండగా అధికారుల నోటీసుల జారీ అనంతరం ఇద్దరు విధుల్లో చేరారు ఏడాదికి మించకుండా విధులకు దూరంగా ఉన్న వారు 11 మంది ఉన్నారు. వీరికి డీఎంఈ అధికారులు ఛార్జిమెమోలు జారీచేయగా విధుల్లో చేరారు. మిగిలిన 33 మంది ఇంకా విధుల్లో చేరలేదు. వీరిలో అసోసియేట్ ప్రొఫెసర్లు ఇద్దరు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 31 మంది చొప్పున ఉన్నారు. నిర్ణీత గడువు (ఏడాది) దాటితే ఉద్వాసన వంటి చర్యలు ఉంటాయి. మరోవైపు జీరో వేకెన్సీ పాలసీ కింద నియామకాలను ప్రభుత్వం వెనువెంటనే చేపడుతోంది.

## టెన్నల్‌లోనే మంత్రి ఏకంగా 20 గంటలు..



-మొదటిపేజీ తరువాయి

రాకపోగా, రఫా రఫా నరుకుతాం, రక్తం చిందిస్తాం, అంటూ బరితెగించి బాహాటంగానే చెబుతున్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే వారు కావాలా? రక్తాన్ని పారించే వాళ్ళు కావాలో ప్రజలు ఆలోచించాలని నిమ్మల ఆవేదన చెందారు. దాదాపు 20గంటలు వెలిగొండ టన్నెల్స్ లోనే ఉండి లైనింగ్, బెంచింగ్, పనులు పరిశీలించిన మంత్రి ఆ పనుల సంక్లిష్టతను, నాటి జగన్ ప్రభుత్వం నిర్వాకాన్ని చూసి చలించి పోయారు. ఈ నేపథ్యంలోనే వారందరితోపాటు మీడియాతో కూడా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మరోసారి చెప్పారు. వెలిగొండ పూర్తి చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే ధడ సంకల్పంతో చంద్రబాబు ఉన్నారని మంత్రి చెప్పారు. ఈ కారణంగానే వారం, వారం వెలిగొండ ప్రాజెక్టు పనులపై చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. తాను పగలు, రాత్రి, టన్నెల్స్ లోనే ఉండి, 5 గ్యాంట్రీల పనితీరును పరిశీలించానని చెప్పారు. మ్యాన్ పవర్, వెహికల్ మూమెంట్ కోఆర్డినేషన్, కార్మికులు, ఏజెన్సీ ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని వారికి సూచించినట్లు వివరించారు. క్లిష్టమైన టన్నెల్స్ లో రాత్రింబవళ్ళూ పనిచేస్తున్న కార్మికులు, అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులకు భరోసా కల్పించడానికి, ఉత్తేజాన్ని, విశ్వాశాన్ని పెంచడానికి టన్నెల్స్ లో గడిపానని అన్నారు.

ప్రాజెక్టు అవశ్యకతను కార్మికులు, అధికారులకు తెలియజేయడానికే రాత్రి, పగలు టన్నెల్స్ లో ఉండి పనులను పరిశీలించానని చెప్పారు.

## ఏపీలో మూడో ఫ్రంట్ సాధ్యమేనా

**నెల్లూరు :** ఏపీలో కొత్త పార్టీ రాబోతోందా. అది కూడా ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సీనియర్ పోలీస్ అధికారి పీవీ సునీల్ కుమార్ నాయకత్వంలో వస్తోందా. అసలు ఏపీ రాజకీయాల్లో కొత్త పార్టీ ఏర్పాటు చేయాల్సిన అనివార్యత ఉందా. అందుకు రాజకీయ వాతావరణం కలసి వస్తుందా ఇవన్నీ ప్రశ్నలు. వీటికి జవాబు పీవీ సునీల్ కుమార్ ఇంటర్వ్యూలో పూర్తి క్లారిటీతో ఇచ్చారు. ఏపీలో తాను కొత్త పార్టీ చేస్తానా లేదా అన్నది భవిష్యత్తు నిర్ణయిస్తుంది అని ఆయన చెప్పడం విశేషం. తాను రాజకీయ పార్టీ ఏర్పాటు చేయను అని ఆయన ఎక్కడా చెప్పలేదు. అదే సమయంలో రాజకీయ పార్టీ ఏర్పాటు అవసరం ఉందనే అంటున్నారు. దళితుల హితం తన అజెండా అని ఆయన చెప్పారు. దళితుల ఉద్ధరణ కోసం వారికి రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా సముచితమైన స్థానం కోసం కొత్త రాజకీయం అవసరం అని ఆయన అభిప్రాయపడ్డారు. అదే సమయంలో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నుంచి దళితులు ఓటు వేసే వారుగానే ఉండిపోయారు తప్ప రాజ్యాంగబద్ధమైన పదవులు అందుకోలేకపోయారు అని ఆయన అన్నారు. ఈ రాష్ట్రంలో ఎవరికి ఓటు వేసినా దళితుల స్థితిగతులు మారలేదని ఆయన చెప్పుకొచ్చారు. పదహారు శాతం పైగా ఓటు షేర్ కలిగిన దళితులకు రాజకీయ అధికారం తప్పనిసరిగా కావాల్సి ఉందని సునీల్ కుమార్ నొక్కి చెప్పారు. తాను ప్రధాన రాజకీయ పార్టీలలో చేరి వాళ్ళ నుంచి బీఫారం తీసుకుని బానిసగా మాత్రం బతకను అని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో కొత్త రాజకీయ పార్టీ అవసరం ఉందని అన్నారు. రాజకీయాలు డైనమిక్ అని ఎపుడు ఏమి జరుగుతుందో తెలియదు అన్నారు కాబట్టి తాను పార్టీ పెడతానా లేదా అన్నది వేచి చూడాలని అన్నారు. తాను రాజకీయ పార్టీ పెట్టడం వల్ల ఎవరికి నష్టం లాభం అన్నది తనకు అనవసరం అని సునీల్ కుమార్ చెప్పారు. దళితులు బాగుపడడమే తన లక్ష్యమని అదే తన టార్గెట్ అని కూడా నొక్కి చెప్పారు. ఏపీ రాజకీయాల్లో సామాజిక రాజకీయ మార్పు రావాల్సి ఉందని సునీల్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో కాపులు పెద్ద సంఖ్యలో ఉన్నారని వారి తరువాతా అత్యధిక సంఖ్యలో దళితులు ఉన్నారని ఆయన చెప్పారు. ఈ రెండు సామాజిక వర్గాలు కలిస్తే కనుక యాభీ శాతం కంటే ఎక్కువ ఓటు బ్యాంక్ తమది అవుతుందని అన్నారు. ఆ దిశగా ప్రయత్నాలు అయితే సాగుతున్నాయని అన్నారు. అది తనతోనే కాదని 2005 నుంచి ఈ ఆలోచనలు ఉన్నాయని సునీల్ కుమార్ చెప్పడం విశేషం. సరైన సమయం వస్తే కచ్చితంగా ఈ ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయని కూడా ఆయన ఆశాభావం గా చెప్పారు. మాల మాదిగల మధ్యన కూడా విభేదాలు లేవని ఇపుడు అంతా ఒక్కటిగానే ముందుకు వస్తున్నారని ఆయన చెప్పారు రాష్ట్రంలో కాపులకు దళితులకు మధ్య సామరస్య వాతావరణమే ఉందని సునీల్ కుమార్ చెప్పారు. ఒక చుండూరు ఒక కారంచేడు లాంటి ఘటనలు అయితే ఎక్కడ కాపులు చేయలేదని అన్నారు. చిన్న పాటి గొడవలు మాత్రమే ఉన్నాయని అవన్నీ పట్టించుకోవాల్సింది లేదని అన్నారు. ఏపీలో కాపులకు ఐకాన్ గా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉన్నారని యాంకర్ గుర్తు చేసినపుడు సమయం వచ్చినపుడు ఎవరిని కలవాలో అందరినీ కలుస్తామని సునీల్ కుమార్ బదులిచ్చారు. దీనిని బట్టి చూస్తే ఫ్యూచర్ లో కాపులు ప్లస్ దళితులతో కొత్త పార్టీ రావచ్చు అన్న చర్చ అయితే సాగుతోంది.

# భారత సాహిత్యాన్ని విశ్వవేదికపై నిలబెట్టిన విశ్వకవి రవీంద్రునికి జయంతి నివాళి

**నోబెల్ కీర్తి తెచ్చిన గీతాంజలి కవి... జనగణమన సృష్టికర్తకు ఘన వందనం**

**కూనవరం, మే 06 : ప్రజా జ్యోతి** భారతదేశ సాహిత్య సంపదను ప్రపంచానికి చాటి చెప్పి, భారత జాతి గౌరవాన్ని విశ్వస్థాయికి చేర్చిన మహామనీషి, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్, జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నారు. కవి, తత్వవేత్త, సంగీతకారుడు, విద్యావేత్త, చిత్రకారుడు, మానవతావాది వంటి అనేక రంగాల్లో అపూర్వ ప్రతిభ కనబరిచిన ఠాగూర్ భారతీయ సంస్కృతికి చిరస్థాయి వెలుగుదీపంగా నిలిచారు. 1861 మే 7న కోల్‌కతాలో జన్మించిన రవీంద్రుడు చిన్ననాటి నుంచే సాహిత్యంపై అసాధారణ ఆసక్తి కనబరిచారు. ఆయన రచించిన “గీతాంజలి” కవితా సంపుటి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకొని, 1913లో సాహిత్యంలో నోబెల్ బహుమతిని సాధించింది. దీంతో నోబెల్ బహుమతి అందుకున్న తొలి ఆసియా మహాకవిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. భారత జాతీయ గీతం లి“జనగణమన”లికు రూపకర్తగా ఆయన ప్రతి భారతీయుని హృదయంలో చిరస్థానం సంపాదించుకున్నారు. ఈ గీతాన్ని భారత రాజ్యాంగ సభ 1950 జనవరి 24న అధికారిక జాతీయ గీతంగా ఆమోదించింది. అంతేకాక బంగ్లాదేశ్ జాతీయ గీతమైన “అమర్ సోనార్ బంగ్లా”ను కూడా ఆయనే రచించడం ఆయన విశ్వవ్యాప్త కీర్తికి నిదర్శనం. రవీంద్రుడు కేవలం కవి మాత్రమే కాదు... జాతీయ చైతన్యానికి జ్యోతి. స్వాతంత్ర్యోద్యమ భావజాలానికి అండగా నిలిచి, బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారు. దేశభక్తి గీతాల ద్వారా ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని నింపారు. విద్య ద్వారా సమాజ మార్పు సాధ్యమని విశ్వసించి శాంతినికేతన్ విద్యాసంస్థను స్థాపించి సృజనాత్మక విద్యకు కొత్త దారులు తీశారు. “ఎక్కడ మనసు భయంలేకుండా ఉంటుందో... అక్కడే నిజమైన స్వేచ్ఛ ఉంటుంది” అనే ఆయన సందేశం నేటికీ మానవాళికి మార్గదర్శకం. మాతృభూమిపై అపారమైన ప్రేమ, మానవ సంబంధాలపై అచంచలమైన విశ్వాసం, సాహిత్యంపై అనంతమైన తపన కలిగిన ఈ విశ్వకవి 1941 ఆగస్టు 7న కన్నుమూశారు. అయినప్పటికీ ఆయన ఆలోచనలు, రచనలు, గేయాలు తరతరాలకు ప్రేరణగా నిలుస్తూనే ఉన్నాయి. రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా యువత సాహిత్యం, సంస్కృతి, మానవతా విలువలను అలవర్చుకొని



ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని విద్యావేత్తలు పిలుపునిస్తున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి శుభాకాంక్షలు. సేకరణ : డా. ఎం.వి. కాళేశ్వరరావు, ఉపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మర్రిగూడెం, కూనవరం మండలం, పోలవరం జిల్లా.

# నేడు గన్నవరంలో టీడీపీ ‘విస్తృత స్థాయి’ సమావేశం

**పాల్గొననున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్, అబ్జర్వర్ శ్రీనివాస్ యాదవ్**

**పార్టీ బలోపేతమే లక్ష్యంగా చర్చలు**

**మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య**

**ఎటపాక, మే 06 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపేందుకు, నియోజకవర్గ అభివృద్ధిపై దిశానిర్దేశం చేసేందుకు నేడు (గురువారం) మండల స్థాయి విస్తృత సమావేశం నిర్వహించనున్నారు. గన్నవరం గ్రామంలోని కార్తికేయ శివాలయం సమీపంలో మధ్యాహ్నం 2:00 గంటలకు ఈ భారీ కార్యక్రమం ప్రారంభం కానుంది. రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మిరియాల శిరీష దేవి భాస్కర్, నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాస్ యాదవ్ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. మండలంలోని పార్టీ స్థితిగతులు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై వీరు నాయకులకు, కార్యకర్తలకు మార్గనిర్దేశం చేయనున్నారు. ముఖ్యంగా స్థానిక సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ వేదికను ఉపయోగించుకోవాలని పార్టీ వర్గాలు నిర్ణయించాయి. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉన్న అన్ని కమిటీల సభ్యులు, అనుబంధ సంఘాల నేతలు, క్లస్టర్, యూనిట్




మరియు బూత్ లెవల్ ఇంచార్జిలు ఈ సమావేశంలో తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే శిరీష దేవి భాస్కర్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. మండలంలోని



సీనియర్ నాయకులు, యువ కార్యకర్తలు, మాజీ ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి హాజరయ్యే కార్యకర్తలకు, నాయకులకు మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించినట్లు పార్టీ మండల కమిటీ ప్రకటించింది.

# క్రీడలతో మానసిక ఆరోగ్యం





**క్రీడాకారులు గెలుపోటములతో కాకుండా క్రీడా స్ఫూర్తితో ఆడాలి**

**ఘనంగా ఈ.అనసూయమ్మ మెమోరియల్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్**

**క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన యువ నాయకులు రాజేంద్ర గౌడ్,భువనేష్ గౌడ్ మరియు టిడిపి నాయకులు**

**హోళగుంద, మే 6, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు బుధవారం దివంగత శ్రీమతి ఇ.అనసూయమ్మ జ్ఞాపకార్థం, ఈ.బి.జి గోవింద్ గౌడ్ ౘ సన్స్ వారి ఆధ్వర్యంలో ఈ. అనసూయమ్మ మెమోరియల్ మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆమె తనయులు, టిడిపి యువ నాయకులు ఈ,రాజేంద్ర గౌడ్, భువనేష్ గౌడ్,టిడిపి నాయకులు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ నాయకులు రాజేంద్ర గౌడ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ను ప్రారంభించారు.మొదటి మ్యాచ్ కు యువ నాయకులు రాజేంద్ర గౌడ్ టాస్ వేసి టోర్నమెంట్ను ప్రారంభించారు.ఈ సందర్భంగా యువ నాయకులు రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ తన తల్లి అనసూయమ్మ జ్ఞాపకార్థంగా, తండ్రి తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈ గోవింద్ గౌడ్ సహాయ సహకారాలతో క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించే సంకల్పంతో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలలో మొదటి విజేతగా నిలిచిన జట్టుకు 50 వేల నగదు, రెండవ విజేతగా నిలిచిన జట్టుకు 30 వేల నగదు బహుమతిగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈ.గోవిందు గౌడ్ చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.అదేవిధంగా ఈ క్రీడా పోటీలను నిర్వహించేందుకు ఆర్గనైజర్లుగా బాగోడి శ్రీనివాసులు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మల్లికార్జున, హెచ్ మల్లయ్య, సిద్ధార్థ, మోయిన్,షాలి అమాన్, మహమ్మద్ గౌస్ తదితరులు ఆర్గనైజర్లుగా ఉంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ ఆర్గనైజర్లు యువ నాయకులు రాజేంద్ర గౌడ్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం కబీర్ సాబ్,టిడిపి మాజీ మండల కన్వీనర్ వీరన్న గౌడ్,జనసేన మండల కన్వీనర్ అశోక్,టిడిపి మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్, ఎస్ఎంసి చైర్మన్ ద్వారకానాథ్, యువ నాయకులు ల్యాబ్ గిరి, మండల తెలుగు యువత అధ్యక్షుడు బకాడి వీరేష్, సీనియర్ నాయకులు రామాంజిని, పంచగుండిగ వెంకటేష్, రారావి సిద్దు,మల్లయ్య,టిడిపి నాయకులు, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి జిల్లా నూతన కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ...!

**పాల్గొన్న టిడిపి నాయకులు**

**హోళగుంద, మే 6, ప్రజా జ్యోతి న్యూస్ –** కర్నూలు జిల్లా టిడిపి నూతన పార్టీ కార్యాలయ నిర్మాణానికి జిల్లా ఇంచార్జ్ శ్రీమతి ఆది కృష్ణమ్మ అధ్యక్షతన బుధవారం అంగరంగ వైభవంగా భూమి పూజ నిర్వహించారు.ఈ వేడుకకు ఆలూరు టిడిపి ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్,మండల కన్వీనర్ తిప్పయ్య, నాయకులు వలి బాషా, బషీర్, సలీం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా, కార్యకర్తలకు అందుబాటులో ఉండేలా ఈ నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. నూతన పార్టీ కార్యాలయం నిర్మాణం ప్రారంభం రావడంతో జిల్లా తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొందన్నారు.రాబోయే రోజుల్లో పార్టీ కార్యకలాపాలకు ఈ నూతన కార్యాలయం ప్రధాన వేదికగా నిలుస్తుందని, కార్యకర్తలకు ఇది ఒక భరోసా అని ధీమా వ్యక్తం చేశారు.ఈ



వేడుకల్లో జిల్లా స్థాయి కీలక నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కాగువాడ లో శానిటేషన్ డ్రైవ్.

**పంచాయతీ అభివృద్ధి అధికారి యస్ పి.సమత.**



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** కాగువాడ గ్రామం లో స్వచ్ఛ పథంలొ భాగంగా వివిధ వీధి లో శానిటేషన్ డ్రైవ్ చేశారు ఈ కార్యక్రమంలో లో మాజీ సర్పంచ్ నల్లి జగదీశ్వర రావు , పంచాయతీ అభివృద్ధి అధికారి యస్ పి.సమత, యువ నాయకుడు నల్లి పైడి నాయుడు,ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి 1,20,000/- వేలు రూపాయలు విరాళం అందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** ఎల్ ఎన్ పేట,పాతపట్నం, మెలియాపుట్టి,మండలాల్లో పలు ఆలయాల ప్రతిష్ట మహోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజిఆర్ ఎల్ ఎన్ పేట మండలం గడేవానిపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ గౌరీ సమేత నీలకంటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ఆలయ అభివృద్ధికి 25,000/- వేలు, రూపాయలు విరాళం అందజేశారు. పాతపట్నం మండలం పెద్ద లోగిడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక శ్రీ లక్ష్మీ సరస్వతి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని 20,000/- వేలు రూపాయలు విరాళం అందజేశారు. పాతపట్నం మండలం బొమ్మిక గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని 50,000/- వేలు రూపాయలు విరాళం అందజేశారు. మెలియాపుట్టి మండలం జాడుపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ గుమ్మడి పోలమ్మ గ్రామ దేవత ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని 25,000/- వేల రూపాయలు విరాళం అందించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు. ఆలయాల ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయాల అభివృద్ధికి 1,20,000/- వేలు రూపాయలు విరాళం అందించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అనంతరం ఎమ్మెల్యే కమిటీ సభ్యులు,గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో భక్తిభావం పెంపొందించేలా ఆలయ ప్రతిష్ట జరగడం సంతోషకరమని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,ఆయా మండలలా ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యానికి 8 నెలల చిన్నారి బలి



**బనగానపల్లె :మే= 06 ప్రజాజ్యోతి** సిపిఐ మండల కార్యదర్శి శివయ్య... బనగానపల్లె పట్టణంలో ఉన్నటువంటి సురేఖ మెటర్నటిడ చిల్డ్రన్స్ హాస్పిటల్ లొ వైద్యుల నిర్లక్ష్యానికి 8 నెలల చిన్న పాప శ్రీ సత్య మరణానికి కారణం అయింది జలుబు చేసిందని తీసుకొని పాప తల్లిదం డ్రులు పసుపల గ్రామానికి చెందిన కమలహాసన్. .నాగేశ్వరి. హాస్పిటల్కు తీసుకురడం జరిగింది. శ్రీ సత్య కు జలుబు ౘ దగ్గు వైద్యం కోసం డాక్టర్ సునీ ల్ కుమార్ రాజ్దగ్గరికి వచ్చి చూపించడం జరిగింది. డాక్టర్ గారు పాపకి మూడు ఇంజక్షన్స్ వేయడం తో డోస్ ఎక్కవ అయి వికటించడం తో మూడు సెకండ్ల సమయంలోనే పాప శ్రీ సత్య అపస్థి తిలోకి వెళ్లిపోవడం జరిగింది. ఈ డాక్టర్ గమనించి పాప ను నంద్యాల హాస్పిటల్కి తీసుకెళ్ళమని అంబులెన్స్ ను డాక్టర్ సునీల్ కుమార్ రాజు పిలిపించి తను కూడా అంబులెన్స్ లో వెళ్లడం జరిగింది. తర్వాత నంద్యాల డాక్టర్ గారు ప్రాణంతో లేదని తెలపడం జరిగింది. కావున ఈ పాప ప్రాణాలకు డాక్టర్ సునీల్ కుమార్ రాజ్ గారి బాధ్యులు కాబట్టి ఇతని పైన కఠినచర్యలు తీసుకోవాలి పాపకు ఇచ్చిన మందులు ఏ కంపినివి నకిలివా లేదా ఎక్స్పై డేట్ అయినవ వీటి పైన జిల్లా వైద్య అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి ఈ చర్యకు బాధ్యులైన హాస్పిటల్ యాజమాన్యానికి డాక్టర్ గారిపై చర్యలు తీసుకోవాలి సురేఖ హాస్పిటల్ పర్మిషన్ రద్దు చేయాలి ఎన్నో రోజులుగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా చెప్తానే వున్నాము నాణ్యతలేని డాక్టర్లు మెడికల్ మాఫియా విచ్చలవిడిగా జరుగుతా ఉంది అని ఎన్నోసార్లు జిల్లా వైద్య అధికారులకు మీడియా ద్వారా తెలియ జెయడం జరిగింది కాని వారికీ చీమ కుట్టినట్లు కూడాలేదు తక్షణమే జిల్లా వైద్యాధికారులు అందించి తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని సిపిఐ బనగానపల్లె మండలం కార్యదర్శి శివయ్య డిమాండ్ చేశారు ఈ సందర్భంగా జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి మండల సమితి సభ్యులు సుబ్రమణ్యం గంగన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గోదావరి కరకట్టను పటిష్టం చేస్తాం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి

**లీకేజీ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలన**

**సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ**

**ఎటపాక, మే 06 (ప్రజాజ్యోతి):** రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషదేవి బుధవారం ఎటపాకలోని గోదావరి కరకట్ట బలహీనమైన ప్రాంతాలు, స్లూయిజ్ లీకేజీలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత వరదల సమయంలో కరకట్ట దెబ్బతినడంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, భయాందోళనలను గ్రామస్తుల నుంచి తెలుసుకున్నారు.ఇటీవల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు ముళ్ళా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందజేసిన విషయం తెలిసిందే. ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె వెంటనే స్పందించి ఎటపాకలో పార్టీ శ్రేణులతో కలిసి పర్యటించారు. స్లూయిజ్ లీకేజీలు ఉన్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులతో ప్రస్తుత పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. కరకట్ట ఎత్తు పెంచి పటిష్టపరచడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "ఎటపాక ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడటం మా బాధ్యత. సమస్యను వెంటనే రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తాం. కరకట్టను శాశ్వతంగా బలపరిచే చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే స్పందనపై స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం



వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే కరకట్ట పరిస్థితి దిగజారిందని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యపై చర్యలు ప్రారంభించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, అన్నవరం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు గోడేటి భగవత్ కుమారి, మాజీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, బీసీ సెల్ నాయకులు గోసుల వీర్రాజు, ఎస్సీ సెల్ నాయకులు పసుపులేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల త్యాగాలు చిరస్మరణీయం







**స్థానిక సంస్థలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి**

**కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించేది తెలుగుదేశం పార్టీనే**

**కార్యకర్తలకు భీమా సదుపాయం కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ!..**

**ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని సన్మానం!..**

**శాసనసభ్యురాలు,రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిర్యాల శిరీషాదేవి!..**

**వి.ఆర్.పురం,మే6(ప్రజాజ్యోతి ప్రతినిధి)**తెలుగుదేశం పార్టీలో కార్యకర్తల త్యాగాలు చిరస్మరణీయమని రంపచోడవరం శాసన సభ్యురాలు,రాష్ట్ర ఎస్టీ సంక్షేమకమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి, స్పష్టంచేశారు.వర రామచంద్రపురంలో తెలుగుదేశం, పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, అధ్యక్షతన రేఖపల్లిలో సమావేశం నిర్వహించారు. సమా వేశానికి హాజరైన ఆమెకు పార్టీ శ్రేణులు భారీఎత్తున ఘనస్వాగతం పలికారు.సమావేశంలో శాసన సభ్యురాలు మిర్యాల శిరీషా దేవి, మాట్లాడుతూ,కార్యకర్త కష్టాన్ని,తన కష్టంగా భావిస్తానని పేర్కొన్నారు.మనము క్రమశిక్షణ గల పార్టీలోఉంటున్నాము మనముఅంతే క్రమశిక్షణగా ఉండాలని కార్య కర్తలకు సూచించారు.పార్టీలో పనిచేస్తున్న కార్యకర్తకు సముచిత స్థానాన్ని అందించే క్రమంలో బాధ్యతగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యకర్తలయొక్క పనితీరులు బట్టి,వారికిమంచి అవ కాశాలు ఉంటాయని స్పష్టంచేశారు.పార్టీ పనిలోచేసే క్రమంలో మనపార్టీ యాప్ లో మనము చేసేపార్టీ పనులువి వరాలు ఎప్పటికప్పుడు అందులో అప్లోడ్ చేయాలని పిలుపునిచ్చారు.అలాగే నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసమస్యలపై క్షుణ్ణమైన అవగాహన ఉండాల న్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలనుండి ఉత్పన్నమయ్యే,ప్రతీసమస్య పరిష్కారంకొరకు పార్టీ శ్రేణులు ద్వారా సమాయత్తం చేసి పరిష్కారం దిశగా అడుగులు వేయాలని దానికి తనవంతుగా పూర్తిస్థాయిలో ఎల్లప్పుడూ సహాయసహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.మనపార్టీలో సభ్యత్వం తీసుకుని ప్రమాద మరణం జరిగిన వారికి భీమా సదుపాయాలుకూడాఉన్నాయన్నారు.గతంలో 2 లక్షల రూపాయలు ఉండే ప్రమాదబీమా ప్రస్తుతం మంత్రిజాతీయ అధ్యక్షులు లోకేష్ బాబు,సారధ్యంలో రూ 5 లక్షల రూపాయలకు పెంచినట్లు పేర్కొన్నారు.కార్యకర్తలు ఎలాంటి ఆపదలోఉన్నా తనదృష్టిలో పెట్టాలని సాధ్యమైనంత వరకు పరిష్కారం చేస్తానని హమీ ఇచ్చారు.కూటమి పార్టీ శ్రేణులతో కలసి ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.త్వరలో జరిగే స్థానికసంస్థల ఎన్నికలకు అందరు కలిసికట్టుగా ఉండాలని కోరారు.ప్రతిపక్ష పార్టీకి ధీటుగా ఉండాలని ఎలాంటి ఇబ్బ ందులు ఉన్నా ముందుగా మండల,స్థానిక నాయకత్వం దృష్టిలో పెట్టాలని సూచించారు.తరువాత తనకు తెలియజేస్తే తన వంతుగా పూర్తి స్థాయిలో సహాయ సహకారం అందిస్తానని హామీఇచ్చారు. గ్రామస్థాయిలో కార్యకర్తలు పడేకష్టాలు,అన్నీ తనకుతెలుసని అందరికీ సామాజిక సమీకరణల ద్వారా న్యాయం చేస్తానని పేర్కొన్నారు.అందుకే కార్యకర్తల అభీష్టంమేరకు అందరికి ప్రాధాన్యత క్రమంప్రకారం పనులు చేయిస్తానని పేర్కొన్నారు. మొసలి రక్షిత ను సన్మానించిన శాసన సభ్యురాలు!.. కె. జి.బి.వి,పాఠశాలల్లో చదివి 10 వ తరగతి లో 524/600 మార్కులు సాధించిన విద్యార్థిని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి సన్మానించారు.ఉత్తమ ప్రతిభచూపించిన ఆమెను మంగళ వారం ఆమె శాలువ కప్పి సన్మానంచేసి ప్రశంసించారు. తల్లిదండ్రులను అభినందనలు తెలిపారు.విద్యార్ది ఉజ్వల భవిష్యత్తుకోసం తనవంతుగా ఎప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ॥అధికారులు పనితీరు మెరుగ్గా ఉండాలి!..॥ప్రత్యేక అధికారులు విధుల నిర్వహణలో అలసత్వం లేకుండా పారదర్శకంగా పని చేయాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు.వరరామచంద్రపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో,ఎలాంటిలోపాలు లేకుండా పనిచేయాలని సూచించారు.క్షేత్ర స్థాయిలో నెలకొన్న మౌళిక వసతుల, తదితం అంశాలపై అధికారులను అడిగితెలుసుకున్నారు.గ్రామాల్లో నెల కొన్న ప్రతీసమస్య ప్రాధాన్యత ప్రకారం పూర్తిచేయాలని సూచిం చారు.నిధులు వినియోగంలో పారదర్శకత లేకుండా చేస్తే సహించేది లేదన్నారు.ప్రత్యేక అధికారులు గ్రామా ల్లోఅవసరమైన పనులు చేపట్టేటప్పుడు కూటమి శ్రేణులకు తెలియజేసి,అభివృద్ధి చేయాలని సూచిం చారు పను లుఎక్కడ అవసరమో నిధులు అక్కడే ఖర్చు చేయాలని పూర్తిస్థాయిలో పారదర్శకంగా ఉండాలని ఆదేశించారు. అన్నవరం వంతెన పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి!.. అభివృద్ధి నిర్మాణపనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ , ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి అన్నారు. వరరామచంద్రాపురంలో ఆమె పర్యటించిన ఆమె అన్న...

# ప్రావిడెంట్ ఫండ్ ఆన్లైన్ ప్రక్రియను వేగవంతం చేయండి

**- జడ్పీ సీఈఓ కు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ వినతి.**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 6 (ప్రజా జ్యోతి)** మండల, జిల్లా పరిషత్ పరిధిలోని ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలకు సంబంధించిన ఆన్లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి చీదెళ్ళ సుబ్రమణ్యం కు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. బుధవారం ఉదయం కడపలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ముఖ్య కార్యనిర్వహణాధికారి చీదెళ్ళ సుబ్రమణ్యం ను కలిసి ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలకు సంబంధించిన సమస్యలపై యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ మండల, జిల్లా పరిషత్ పరిధిలోని ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలు జిల్లా పరిషత్ కార్యాలయం వారు నిర్వహిస్తారని, రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఉపాధ్యాయులకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలను ఆన్లైన్ ద్వారా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు, దీనివల్ల ఖాతాల నిర్వహణ పారదర్శకంగా ఉండటంతో పాటు, ఉపాధ్యాయుల ఖాతాల వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కడప జిల్లాలో ఆన్లైన్ విధానం లేకపోవడం మూలాన గతంలో యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన ఆన్లైన్ విధానం కోసం ముఖ్య కార్యనిర్వహణాధికారికి పలుమార్లు ప్రాతినిధ్యాలు చేశామన్నారు. యుటిఎఫ్ ప్రాతినిధ్యం మేరకు స్పందించిన గత సీఈవో ప్రావిడెంట్ ఫండ్ ఆన్లైన్ ప్రక్రియను జిల్లా పరిషత్ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రారంభించారన్నారు. అయితే ఆన్లైన్ ప్రక్రియ పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులకు అందుబాటులోకి రాలేదని తెలిపారు. దీంతోపాటు ప్రావిడెంట్ ఫండ్ స్లిప్పులను సైతం జిల్లా పరిషత్ వారు వెబ్సైట్ నుండి తొలగించడంతో ఉపాధ్యాయులకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ వివరాలను తెలుసుకోవడం ఇబ్బందికరంగా ఉందన్నారు. అలాగే ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలను నిర్వహిస్తున్న రాజంపేట క్లర్క్ పదవీ విరమణ చెందడంతో ఆ స్థానం ఖాళీగా ఉందన్నారు. దీనివల్ల గత కొంతకాలంగా ఉపాధ్యాయుల సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ రుణాల మంజూరుతో పాటు పదవీ విరమణ చెందిన ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ తుది చెల్లింపుల



ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ముఖ్య కార్యనిర్వహణాధికారి తగు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. యుటిఎఫ్ జిల్లా శాఖ విజ్ఞప్తి పై స్పందించిన జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి చీదెళ్ళ సుబ్రమణ్యం మాట్లాడుతూ వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని, ఆన్లైన్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు ఖాళీగా ఉన్న క్లర్క్ స్థానాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, డి.సుబ్బారావు, జె.వి.సుబ్బారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల రక్షణకు ఉండవల్లి గాంధీబాబు సేవలు అద్భుతం!..

**ఆత్మీయసమ్మేళనంలో గాంధీబాబుకు సన్మానం!..**



రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్!..వి.ఆర్.పురం,మే6(ప్రజాజ్యోతి ప్రతినిధి)బాలల హక్కుల పరిరక్షణకు ఉండవల్లి గాంధీబాబు,చేసినసేవలు అందరికీ ఆదర్శంగా తీసుకోవాలని,రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యా దవ్,స్పష్టంచేశారు.బుధవారం బాలల హక్కుల కమీషన్ సభ్యుడిగా ప్రభుత్వం మరోసారి నియ మించిన,గాందీబాబును ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, పేరాబత్తుల రాజశేఖర్ ఎమ్మెల్సీలు ఆత్మీయ సమ్మేళనంలో సన్మానించారు. బాలలకోసం చేసినకృషికిగుర్తింపు ఇచ్చిన ఈసందర్భంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, మాట్లాడుతూ,ఉండవల్లి గాందీబాబు,బాలల హక్కుల పరిరక్షణకు చేసినసేవలు అమోఘం.ప్రభుత్వం ఈసేవలను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు,మాట్లాడుతూ, బాలల సంక్షేమంలో,సంరక్షణలో,బాలల హక్కుల్లో,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ సభ్యులు ఉండవల్లి గాందీబాబు, అందరికీ ఆదర్శం"అంటూ పేర్కొన్నారు.ప్రభుత్వం గాందీ బాబును బాలల హక్కుల కమీషన్ సభ్యుడిగా మళ్లీ నియమించడం బాలల సంక్షేమ కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుంది కొనియాడారు.ఈ ఆత్మీయ సమ్మేలన కార్యక్రమంలో అతిరథమహారధులు పాల్గొన్నారు.

## ఐటీడీపీ ఛాంపియన్ శ్రీకాంత్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి

**కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా**



**ఎటపాక, మే 06 (ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకుంటున్న ఎటపాక మండలం ఐటీడీపీ ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్‌ను రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషదేవి భాస్కర్ బుధవారం పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీకాంత్ తీవ్రంగా గాయపడగా ఆయనకు శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం ఎటపాకలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీకాంత్‌ను ఎమ్మెల్యే స్వయంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందిస్తున్న చికిత్స, కోలుకుంటున్న తీరుపై కుటుంబ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. శ్రీకాంత్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యా కొంచెం పక్కకు జరగండి ఎంపీ శబరమ్మకు మా కష్టం చెబుకుంటే పరిష్కారం అయితది.

**టీడీపీ జిల్లా ఆఫీస్ భూమి పూజ వద్ద కూడా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజల నుంచి వినతుల స్వీకరణ.**



**నంద్యాల:మే= 06 ప్రజాజ్యోతి** ఓ మహిళల తన వికలాంగురాలై బిడ్డను అతి కష్టంపై సంకన వేసుకొని అయ్యా కొంచం పక్కకు జరగండి మా కష్టం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరమ్మకు చెబికుంటే పరిష్కారం అయితది అని వందల మందిని దాటుకుంటూ రావడాన్ని చూసి అందరు ఆశ్చర్యానికి గురైయ్యారు. బుధవారం నంద్యాల నూనెపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో రెండు ఎకరాలు మార్కెట్ యార్డు భూమిలో 30 ఏళ్ల లీజు పద్ధతిలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా నూతన కార్యాలయ నిర్మాణంకు రాష్ట్ర మంత్రులు బి. సి. జనార్దన్ రెడ్డి, ఎన్ ఎం డి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు బుడ్డా. రాజశేఖరరెడ్డి, గిత్తా. జయసూర్య లతో పాటు అనేక మంది టీడీపీ ప్రముఖులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మహిళలు, ఇతరులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి తమ సమస్యలను వినతి పత్రం రూపంలో ఇచ్చేందుకు పోటీ పడ్డారు. టీడీపీ జిల్లా కార్యాలయం భూమి పూజలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ అందరం ఐక్యంగా జిల్లా కేంద్రంలో పార్టీ ఆఫీస్ నిర్మాణంలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని, నిర్మాణం త్వరగా పూర్తి చేసుకొని టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అర్జీదారులు అధికంగా తన కోసం రావడంతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అక్కడే ప్రజా ధర్బార్ నిర్వహించి ఓపికగా అందరి వినతి పత్రాలు తీసుకొని, అక్కడి నుంచే సంబందిత అధికారులకు ఫోన్ ద్వారా భాధితుల సమస్యలు వివరించి కొన్ని అక్కడికక్కడే పరిష్కారం చూపారు. తోచుకోవద్దు మీ అందరికి సమయం ఇస్తా, మీ సమస్యలకు పరిష్కారం ప్రభుత్వం ద్వారా చూపిస్తా అన్నారు. ఎండలో వికలాంగురాలిని మోసుకొని వచ్చిన తల్లి వద్దకే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వచ్చి సమస్య విని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి సదరన్ క్యాంపు డ్యూటీ డాక్టర్ కు ఫోన్ చేసి వికలాంగులను తిప్పుకోవద్దు, ఈమెను మీ దగ్గరకు ఇప్పుడే పంపుతున్నా వారి సమస్య పరిష్కరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# మండల సమస్యలు వివరించా





## జనసేనపార్టీ మండలఅధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..

**వి.ఆర్.పురం,మే6(ప్రజాజ్యోతి ప్రతినిధి)**వరరామచంద్రాపురం, మండలంలోని ప్రధాన సమస్యలు రంపచోడవరం, నియోజకవర్గ శాసనసభ్యురాలు మిర్యాల శిరీషా దేవికి,వివరించానని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, చెప్పారు.బుధవారం నివాసానికి (స్వగృహానికి) సాదరంగా ఆహ్వానించారు.ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ, మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలు పరిష్క రించాలని కోరామని సూచించారు. ముఖ్యంగా త్రాగునీరు,అన్నవరం వంతెన,రాబోవు వర్షాభావ పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్లేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశామన్నారు. కల్మషంలేకుండా ప్రజాసేవచేస్తే ప్రజాభిమానం తప్పకుండా ఉంటుందని అన్నారు. రేఖపల్లి పి.హెచ్.సి,లో పిల్లలు డాక్టర్ ని ఏర్పాటు చేయాలని సూచిం చారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పరిస్కారానికి మీవంతు సహాయ సహకారాలు అందించాలని ఎవ్వరినీ నొప్పించకుండా పరిహారం, ఆర్ఆర్, ఇవ్వాలని కోరామన్నారు. ఈ సమస్యలు వివరించిన వారిలో జనసేన పార్టీ మండల కమిటీ సభ్యులు బాగుల అంజన్ రావు,బాగుల ప్రమీల రాణి,పెదపేట్ల పవన్ కళ్యాణ్, మాచర్ల వేణుబాబు, ముంజపు సాయిరాం,మాదిరెడ్డి శ్రీనివాస్, అల్లాడ శ్యాం, కొత్తూరి శేషు ,ముత్యాల దుర్గా ప్రసాద్,కూటమి నేతలు తదితరులు హాజరయ్యారు.

# సంచార, దళిత, పీడిత కులాల పిల్లల చదువే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం.లి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల:మే= 06 ప్రజాజ్యోతి** సంచార, దళిత, పీడిత కులాల పిల్లల చదువే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని, బేడ బుడగ జంగం కులానికి తెలుగుదేశం పార్టీ ద్వారానే న్యాయం జరుగుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం నంద్యాల వై ఎస్ ఆర్ నగర్ లోని బేడ బుడగ విద్యార్థుల వసతి గృహంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి కార్యక్రమంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ ను తాను చిన్నప్పటి నుంచి చూస్తున్న, తన కులం బాగుకోసం నిరంతరం పనిచేస్తున్నాడని అభినందించారు. పిల్లల భవిష్యత్ కోసం మనోహర్ లాంటి వారు అవసరం అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో రెండు సార్లు ఏకగ్రీవంగా తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపారని, తాను బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ కోసం రెండు సార్లు పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లానని, టీడీపీ మీకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు. బిక్షాటనతో సంచార జాతి బిడ్డల చదువుకు దూరంగా ఉంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్రంలోనే మొట్ట మొదటగా ప్రత్యేకంగా బుడగ జంగాల అర్బన్ రెసిడెన్సీ వసతి నంద్యాలలో ప్రభుత్వ ఏర్పాటు మంచి పరిణామం అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ మాట్లాడుతూ పార్లమెంట్ లో బేడ బుడగ జంగం కులానికి ఎస్ సి రిజర్వేషన్ కోసం కృషి చేయాలని, నంద్యాల వసతి గృహంకు ప్రభుత్వం స్థలం కేటాయించి శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని, అర్బన్ రెసిడెన్సీయల్ వసతిని అర్బన్ పదం కాకుండా రెసిడెన్సీయల్ గా మార్పుకు చర్యలు తీసుకువాలని, విద్యార్థులకు మినరల్ వాటర్ ఫ్లాంట్ మంజూరు చేయాలని కోరగా వెంటనే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబ్దరి స్పందించి జిల్లా కలెక్టర్ ద్వారా 40 సెంట్ల ప్రభుత్వ స్థలం వసతి గృహంకు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ఫ్లాంట్ మంజూరు చేస్తున్నామని, బిక్షాటన మాని ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అవరోధించాలని, ఇక్కడ చదివి ఇటీవల 10 వ తరగతి పరీక్షల్లో 450 మార్కులు సాధించిన విద్యార్థులను స్ఫూర్తిగా



తీసుకోవాలని, మీకు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని టీచర్స్, విద్యార్థులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఎంపీ, డి ఈ ఓ జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష ప్రాజెక్టు కో - ఆర్డినేటర్ నిత్యానందరాజులు, కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, ఆప్కాబ్ రాష్ట్ర మాజీ చైర్మన్ బి ఎస్ నవీన్ కుమార్, బేడ బుడగ జంగం రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గరాముడు, ఎస్ సి, ఎస్ టి మానిటరింగ్ కమిటీ సభ్యురాలు ఎరుకల రాజేశ్వరమ్మ, హాస్టల్ నిర్వాహకులు గడ్డం సుబ్బారాయుడు. జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# కూనవరంలో టీడీపీ శక్తి ప్రదర్శన.. 60 కుటుంబాల భారీ చేరిక







**ఎమ్మెల్యే శిరీష దేవి సమక్షంలో టిడిపి బల ప్రదర్శన.... కూనవరం సభ సక్సెస్**

**కూనవరం మే 6 ప్రజా జ్యోతి** కూనవరం మండల కేంద్రంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశం రాజకీయంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మండల పార్టీ అధ్యక్షులు యడవల్లి భాస్కర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి ముఖ్య అతిథిగా హాజరుకాగా, నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్ పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ఎమ్మెల్యే శిరీషాదేవి ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 60 కుటుంబాలు ఇతర పార్టీలను వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం సమావేశానికి మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. కొత్తగా చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, కార్యకర్తల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి గ్రామస్థాయిలో మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు గత వైఎస్ఆర్‌సీపీ పాలనలో పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాలేదని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలులో విఫలమైందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పోలవరం నిర్వాసితులకు న్యాయం జరుగుతోందని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక జిల్లాతో పాటు రూ.2000 కోట్ల నిధులు కేటాయించడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. మిగిలిన గ్రామాలకు 2029 నాటికి పూర్తి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. గండి కొత్తగూడెం, మెట్టరామవరం తదితర గ్రామాల్లో రహదారులు, స్థానిక సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో పార్టీ జిల్లా, మండల, అనుబంధ విభాగాల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, బూత్ ఇంచార్జిలు, మహిళా నాయకులు, యువత ప్రతినిధులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేట గ్రామ శివారులో రైతులతో కలిసి మొక్కజొన్న, వరిని పరిశీలించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె : మే= 06 ప్రజాజ్యోతి** రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం.... రైతులకు పంట సబ్సిడీ,పంట నష్ట పరిహారం కల్పించలేని కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొంటున్న కూటమి ప్రభుత్వం రైతులకు ఏమి చేసిందో చెప్పాలి గిట్టుబాటు ధర కోసం 3000 కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం బనగానపల్లె నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు పంట నష్టం పరిహారం కల్పించిన ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల నుంచి నేరుగా పంట కొనుగోలు చేసిన ఘనత మా వైఎస్సార్సీపీ ప్రభుత్వంది. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నేరుగా ఎరువులు అందించిన ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నేడు కూటమి ప్రభుత్వంలో ఎరువులు కోసం రోడ్డు ఎక్కుతున్న రైతన్నలు నేడు కూటమి ప్రభుత్వంలో పండించిన పంట కు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకొంటున్న రైతన్నలు. రోడ్డున పడుతున్న రైతన్న కుటుంబాలు రైతు చనిపోతే ఆ కుటుంబానికి ఆదుకోలేని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. పాల్గొన్న సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి,అంబటి రవి రెడ్డి,వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శులు అందె శ్రీనివాస రెడ్డి, మనోహర్ రెడ్డి,కర్రెద్దుల సుబ్బారెడ్డి,రాఘవ రెడ్డి,సూర కిషోర్ కుమార్, జి.టి వెంకటరామిరెడ్డి, ఎంపిటిసి వెంకట సుబ్బయ్య,మాజీ వార్డు మెంబర్ సూరి ,సెగె కృష్ణారెడ్డి,గోధుల రామసుబ్బారెడ్డి, పోలూరు కృష్ణా,తమ్మడపల్లె సుబ్బారెడ్డి, తమ్మడపల్లె మధు యాదవ్, హాజీ హుస్సేన్, అబ్బాస్ హుస్సేన్,రైతులు, వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు



## రేలా ఉత్సవాల లోగోను ఆవిష్కరించిన ఐటీడీఏ పీవో

హాజరైన నాలుగు మండలాల ఆదివాసి గిరిజన సంఘం నాయకులు



**చింతూరు మే. 6 ప్రజాజ్యోతి** ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో మే నెల 24,25,26 తేదీలలో రంపచోడవరం లో జరిగే "ఆదివాసీ రేలా ఉత్సవాలను" జయప్రదం చేయాలని ఉత్సవాల లోగోను చింతూరు ఐ టి డి ఎ లో ఆవిష్కరణ చేసిన ఐ టి డి ఎ - పి వో శుభం నొక్వాల్ ఆదివాసీ గిరిజన సంఘం టీమ్ జిల్లా కార్యదర్శి పులి.సంతోష్ కుమార్,జిల్లా నాయకులు సీసం.సురేష్, చిన్నమట్టపల్లి మాజీ సర్పంచ్ పిట్టా.రామారావు,కూనవరం ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు బాబు.బొర్రయ్య,తెల్లం.తమ్మయ్య, సోడి.శంకర్, వి ఆర్ పురం ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు పూనెం.ప్రదీప్ కుమార్, కారం.సుందరయ్య, చింతూరు ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు కారం.నాగేష్,ధర్ముల.వీరభద్రం,ఎటపాక ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు కాక.అర్జున్ దొర, ఇర్ప.అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం తరలిస్తే 48 గంటల్లో నగదు జమ

. కొందరు వ్యక్తులు కావాలనే ప్రభుత్వంపై బురద చల్లుతున్నారు
. మండల అధ్యక్షుడు సిద్దా దుర్గాప్రసాద్



**తాళ్లపూడి, మే 6, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండల పరిధిలో ఉన్న రైతులు మిల్లులకు ధాన్యం తరలించిన 24 గంటల నుంచి 48 గంటలలో రైతుల యొక్క ఖాతాలోకి నగదు జమ అవుతున్నాయని తాళ్లపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిద్దా దుర్గా ప్రసాద్ అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఆర్ ఎస్ కె ల ద్వారా రైతులు తమ ఇష్టం వచ్చిన మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తే 48 గంటల లోపు ఖాతాలోకి నగదు జమ కావడం జరుగుతుందని అన్నారు. కాబట్టి రైతులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. అవగాహన లేని కొంతమంది రైతులు ఆర్ఎస్ కె ద్వారా ధాన్యాన్ని తరలించకుండా నేరుగా నిబంధనలకు విరుద్ధంగా మిల్లులకి తరలించి పది రోజులు గడిచిన నగదు జమ కాలేదని అంటున్నారని ఆర్ఎస్ కె ల తరలించిన ధాన్యం సొమ్ము రైతుల ఖాతాలోకి జమ అయ్యాయని అన్నారు. కూటమి ప్రభుత్వం పై బురద జల్లాలనే ఉద్దేశంతో పొలం లేని రైతులను అడ్డుపెట్టుకుని కొంతమంది కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైస్ మిల్లుల పరిమితులను బట్టి రైతులకు 48 గంటల లోపే నగదు జమ అవుతున్నాయని అన్నారు కాబట్టి రైతులు వాస్తవాలు తెలుసుకుని తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు

## వంతెన మరమ్మతులకు ఎంపీకు వినతిపత్రం సమర్పించిన అల్లూరి విక్రమాదిత్య



**తాళ్లపూడి, మే 6, ప్రజాజ్యోతి న్యూస్** చారిత్రక నేపథ్యం ఉన్న కొవ్వాడ కాలువ వంతెన శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో దానికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు పురందేశ్వరికి వినతిపత్రం సమర్పించడం జరిగిందని టిడిపి యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య తెలిపారు. పురాతన కాలంలో నిర్మించిన ఈ వంతెన పిల్లర్లు ఇటీవల వరద ప్రవాహానికి దెబ్బతిన్న నేపథ్యంలో వెంకటాయపాలెం, అన్నదేవరపేట గ్రామాలకు ఇది ప్రధాన కాలినడక వంతెన పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రానున్న వర్షాకాలంలో వంతెన మరింత దెబ్బతింటే రైతులు తమ ఉత్పత్తులను తరలించడానికి, రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడతారని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ?ఈ సమస్యపై ఎంపీ పురందేశ్వరి సానుకూలంగా స్పందించారని అన్నారు. అధికారులతో మాట్లాడి వంతెన మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ?పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ.. ఈ వంతెన లేకపోవడం వల్ల స్థానిక రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను ఎంపీకి వివరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మాజీ ఎంపీటీసీ పెదపాటి కృష్ణమోహన్, గ్రామ ప్రముఖులు పసుపులేటి దత్తాత్రేయలు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

## పూజలు జరుగుతున్నా అభివృద్ధి లేక దిగువ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంఫోర్త్ వార్డ్



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బుపామిడి దిగువ** లక్ష్మీనరసింహస్వామి కాలనీ ఫోర్త్ వార్డ్ అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం శిథిలావస్థకు చేరుకుంది. భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రమైన ఈ ఆలయంలో ప్రతి శుక్రవారం, శనివారం విశిష్ట పూజలు నిర్వహించబడును.పెన్నోబిలం లక్ష్మీనరసింహ స్వామి తిరునాళ్ల సమయంలో ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో భారీగా జరుగుతున్నాయి.అయితే ప్రస్తుతం దేవాలయంలో దీప, దూప, నైవేద్యాలు కూడా సరిగ్గా. జరగకపోవడం, భవనం క్రమంగా శిథిలమవడం భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు పామిడి ఇన్‌చార్జ్ ఈశ్వర్‌ను కలసి, ఆలయ పునర్నిర్మాణం చేపట్టాలని ఎస్సీ కాలనీ వాసులు మీడియా ముఖంగా వినతి తెలిపారు.ఇప్పటికే అనేక దేవాలయాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన గుమ్మనూరు.ఈశ్వర్, తమ కాలనీలోని ఈ పురాతన ఆలయాన్ని కూడా పునర్నిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

# చింతలచెరువు గ్రామంలో వైభవంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట





**చాగలమర్రి , మే 06( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి మండలంలోని చింతలచెరువు గ్రామంలో ఉమామహేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట వేద పండితుడు శ్రీనివాస శర్మ ఆధ్వ ర్యములో సోమవారం నుంచి బుధవారం వరకు అత్యంత వైభవంగా నిర్వహించారు.గణపతి పూజ , కలశ స్థాపన , ఆరాధన , యంత్రాభిశేకం , దీక్షా హోమాలు చేశారు. ఆలయ ములో ఘనంగా మూడురోజుల పాటు కార్య క్రమాలు నిర్వహిం చారు. మూడవ రోజు ధ్వజస్తంభ ప్రతిష్ట నాగ ప్రతి ష్టలు చేసి పూర్ణాహుతి హోమం నిర్వహించారు. పూజారి కిషోర్ శర్మ మాట్లాడుతూ ఆలయంలో జరిగిన కార్యక్రమాలు వివరిం చారు. పూజ అనంతరం భక్తదులందరికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు , గ్రామ పెద్దలు , తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్టెల్ కేబుల్ నెట్వర్క్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఉప్పర ప్రసాద్ మృతి

**ఎయిర్టెల్ కేబుల్ వర్క్ కు తీసిన గుంతలో మరణించిన సంఘటన మీద ఇంజనీరింగ్ ~**

**ఎక్షన్ అధికారులను సస్పెండ్ చేసి, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మీద చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వినతి**

**గుంతకల్లు మే 6 (ప్రజా జ్యోతి):** పట్టణంలో ఎయిర్టెల్ కేబుల్ వర్క్ కు వారు తీసిన గుంతలో పడి ఉప్పర ప్రసాద్ మరణించాడు దీనికి కారకు లైన ఇంజనీరింగ్ సెక్షన్ అధికారుల ను సస్పెండ్ చేయాలని అలాగే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మీద చర్యలు తీసుకొని, మరణించిన వ్యక్తి కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవిని, కోరుతూ మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు కి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కార్యదర్శి బి.సురేష్ ఆధ్వర్యంలో సమస్యల మీద వినిత పత్రం ఇచ్చారు. సురేష్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో గత కొన్ని నెలలుగా ఎయిర్టెల్ కేబుల్ వర్క్ పనులు నిర్వహించడం జరుగుతున్నది. ఈ వర్క్ తీసుకున్న కాంట్రాక్టర్ విచ్చల విడిగా ప్రధాన రోడ్లలో సిసి రోడ్లను ధ్వంసం చేస్తూ మంచి నీటి పైపులైను డామేజ్ చేస్తూ సేఫ్టీ మెజర్మెంట్స్ గాని ఎటు వంటి ముందు జాగ్రత్తలు తీసుకోకుండానే గుంతలను తవ్వుతూ ఉండడంతో మున్సిపాలిటీ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్డు మంచినీటి పైపులైకు తీవ్రంగా నష్టం జరుగుతున్నది. ప్రధాన రోడ్ల లో ఎక్కడబడితే అక్కడ గుంతలు తొవ్వడంతో దారిలో వెళ్లే వాహనదారులకు ప్రజల కు వృద్ధులకు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కోవడం జరుగుతుం ది. కొంతమంది గుంతల్లో పడి రక్త గాయాలు కావడం జరిగినది. రామి రెడ్డి కాలనీ పక్కన ఉన్న ట్యాంకర్ డ్రైవర్ ఉప్పర్ ప్రసాద్ 29/4/2026 తేదీన పోటర్ లైన్ ఏరియాలో ఉన్న తన స్నేహితుడు మరణించినదని తెలిసి రాత్రి అతని మృతదేహాన్ని సందర్శించి తిరిగి వస్తూ ఆలూరు రోడ్ లో విద్యానగర్ ఫస్ట్ క్లాస్ దగ్గర కేబుల్ వర్క్ కోసం తీసిన గుంతలో స్కూటీ మీద వచ్చి పడిపోవడంతో రక్త గాయాలై హాస్పిటల్ అడ్మిట్ అయి చికిత్స పొందు తూ 3/5/2026 తేదీన మరణించడం జరిగినది. ధర్మవరం రోడ్డు, కసాపురం నకు వెళ్లే సర్కిల్ దగ్గర గుంత లు తీసినప్పుడు మంచినీటి పైప్లైలకు డామేజ్ చేయడంతో కొన్ని వార్డుల ప్రజలకు వారం రోజులు మంచినీళ్లు కుళాయి లకు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడం జరిగినది.కేబుల్ వర్క్ కాంట్రాక్టర్ తో మున్సిపల్ ఇంజనీర్ అధికారులు అవినీ తికి కుమ్మక్కై ఉండడంతో కాంట్రాక్టర్ ప్రధాన రోడ్లలో విచ్చలవిడిగా గుంతలు తవ్వుతున్న సేఫ్టీ మెజర్మెంట్స్ పాటించకున్న చూసి చూడ కుండా వదిలేయడం జరిగినది. దీని ఫలితంగా ఒక నిండు ప్రాణాన్ని కాంట్రాక్టర్ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి బలి కావడం జరిగినది. దీనివలన వారి కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తి మరణించడంతో వారి కుటుంబాన్ని రోడ్డుపాలు చేయడం జరిగినది. దీని మీద పూర్తి విచారణ జరిపి వెంటనే బాధ్యులైన



అధికారులను సస్పెండ్ చేయాలి, కాంట్రాక్టర్ మీద క్రిమినల్ కేసులను నమోదు చెయ్యాలి, మరణిం చిన వ్యక్తి కుటుంబానికి ఎక్స్ గ్రేషియాను 50 లక్షల రూపా యలు ప్రకటించాలి, తమరు ఈ విషయాలు మీద వెంటనే స్పందించి చర్యలు తీసుకోక పోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ సభ్యులు సర్దార్ రామాంజనేయులు, ఐఎఫ్టియు పట్టణ కార్యదర్శి రాందాస్, భాష, పిడిఎస్యు నియోజవర్గం కార్యదర్శి వినోద్ సాయి తదితరులు పాల్గొనడం జరిగినది.

# కాశినాయన మండలంలో వైఎస్ఆర్సీపీకి భారీ షాక్ రితేష్ రెడ్డి సమక్షంలో టీడీపీ లోకి 20 కుటుంబాల చేరిక

**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మే 6 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సమర్థవంతమైన నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజారంజక పాలనను చూసి, అలాగే స్థానికంగా బద్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ కె. రితేష్ రెడ్డి గారు ప్రజల సమస్యల పట్ల స్పందిస్తున్న తీరుకు ఆకర్షితులై వైఎస్ఆర్సీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు సాగుతున్నాయి. కాశినాయన మండలం, ఇటుకలపాడు పంచాయతీ కొట్టాలపల్లి గ్రామంలో వైఎస్ఆర్సీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రితేష్ రెడ్డి గారి సమక్షంలో సుమారు 20 కుటుంబాలు వైఎస్ఆర్సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. కాశినాయన మండలం సొసైటీ అధ్యక్షుడు బంగారు గురువు రెడ్డి, కొట్టాలపల్లి టీడీపీ నాయకుడు కె. మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రితేష్ రెడ్డి గారు పార్టీలో చేరిన వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు: ఎం. నారాయణరెడ్డి, ఎం. మల్లికార్జున్రెడ్డి, వి. కేశవరెడ్డి, కే. వెంకటరామిరెడ్డి, ఎం. నర్సింహులు, జి. పోలయ్య, ఎం. వెంకటసుబ్బయ్య, ఎం. రవీంద్రారెడ్డి, వి. పెద్ద ఖాదర్ రెడ్డి, జి. నాగరాజు, కే. కృష్ణారెడ్డి, వీరయ్య, పోలయ్య, దేవినేని కృష్ణారెడ్డి మరియు ఇతర కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పారదర్శక పాలన పట్ల ప్రజల్లో పూర్తి నమ్మకం ఏర్పడిందని, అందుకే స్వచ్ఛందంగా టీడీపీలోకి వస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిష్కరించడమే తన బాధ్యత అని, పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి , రోహిత్ రెడ్డి బాలయ్య పల్లె కృష్ణారెడ్డి దుగ్గిరెడ్డి రామచంద్రయ్య నాయుడు రామ సుబ్బారెడ్డి రమణారెడ్డి ఎల్ ఎస్ బి డ్యామ్ చైర్మన్ ఈగ వెంకట రమణ రెడ్డి బద్వేలు మండల పార్టీ



అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి బద్వేల్ మాజీ ఎంపీపీ ప్రతాపరెడ్డి రంగసముద్రం పంచాయతీ ఎంపీటీసీ కల్వకూరి రమణ మండల స్థాయి నాయకులు, గ్రామ ముఖ్య నేతలు మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాతకోట గ్రామ రహదారి సమస్యపై పాడేరు ప్రజావాణి కార్యక్రమంలో కూటమి నాయకులు ఫిర్యాదు. స్పందించిన ఐ.టీ.డీ.ఏ ఇంజనీరింగ్ అధికారులు.

రెండు రోజుల్లో పనులు ప్రారంభం. హర్షం వ్యక్తం చేసిన కూటమి నాయకులు.

**అనంతగిరి మండలం. మే 6. ప్రజా జ్యోతి న్యూస్.** రిపోర్టర్ శంకర్. 2024.సంవత్సరంలో మద్దిగరువు.పాతకోట రేగం. తదితర ఆరు గిరిజన గ్రామాలకు పక్కా రహదారులనిర్మాణం కొరకు నిధులు మంజూరు కాగా అప్పటినుంచి ఇప్పటివరకు అరకొర పనులు చేపట్టి రహదారుల పనులుమధ్యలో నిలిపివేశారు. పనులు నిలిపివేయడంతోస్థానిక ప్రజానీకం అనేక ఇబ్బందులకులోనై రహదారి సమస్య పరిష్కారం కోరుతూ అనేకసార్లు ధర్నాలు చేశారు. ఎన్ని చేసినా ఉపయోగం లేకపోవడంతో చివరకు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. అల్లూరి సీతారామరాజు.జిల్లా అనంతగిరి మండలం. అనంతగిరి గ్రామపంచాయతీ పరిధి పైన తెలిపిన గ్రామాలకు రహదారుల నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని కోరుతూ అనంతగిరి మండలం కూటమి నాయకులు మండల బి.జె.పి ఉపాధ్యక్షుడు సింహాద్రి. తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు మోసియా రంజిత్. అనంతగిరి మాజీ వైస్ సర్పంచ్అర్జున్. తదితరులు ఇటీవల కాలంలో పాడేరు ఐ.టి.డి. ఏ.కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుకు స్పందించిన ఇంజనీరింగ్ అధికారులు తక్షణమే




పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్కు ఆదేశించడంతో బుధవారం నాడు రహదారికి సంబంధించిన సామాగ్రి ఏర్పాటు చేశారు. మరో రెండు రోజుల్లో పనులు ప్రారంభం కానున్నాయి. కూటమి నాయకుల ఫిర్యాదు.పోరాటంతో ఇంజనీరింగ్ యంత్రాంగం కదిలింది. దీంతో స్థానిక ప్రజానీకం.నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు పాడేరు డివిజన్ ఎగ్జిక్యూట్ ఇంజనీరింగ్ అధికారికి కృతజ్ఞతలు తెలిపారు.

## యూత్ కనెక్ట్ లో భాగంగా యువతకు అవగాహన కల్పించిన ఎస్సై టి రామకృష్ణ



తాళ్లపూడి, మే 6, ప్రజాజ్యోతి న్యూస్ యువత మత్తు పదార్థాలు , బెట్టింగులకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెడితే భవిష్యత్తు బాగుంటుందని తాళ్లపూడి ఎస్సై టి రామకృష్ణ తెలిపారు.పోలీసులు కు యువతకు సత్సంబంధాలను పెంచి పోలీసులపై యువతలో ఉన్న అభిప్రాయాన్ని మెరుగుపరిచే విధంగా నిర్వహించే యూత్ కనెక్ట్ కార్యక్రమాన్ని బుధవారం తాళ్లపూడి మండలం గజ్జరంగ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యువతకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి యువతకు వివరించారు. సమాజ అభివృద్ధిలో యువతదే కీలకపాత్ర అని అన్నారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సురేష్, ఫణి తదితరులు ఉన్నారు.

## నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం లోని కిసాన్ సెజ్ ప్రాంగణంలో మహానాడు కోసం వేడుకగా భూమిపూజ



**మే 6 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి ):** మే 27, 28, 29వ తేదీల్లో జరిగే మహానాడు కార్యక్రమానికి సంబంధించిన భూమిపూజ వేడుకగా జరిగింది. కొడవలూరు మండలం లోని కిసాన్ సెజ్ ప్రాంగణంలో ఈరోజు ఉదయం జరిగిన ఈ వేడుకకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, టీడీపీ సీనియర్ నేతలు భారీగా హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేసి పసుపు పండుగ కోసం అంకురార్పణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ,నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు బీద రవిచంద్ర,తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు గౌరవ శాసనసభ్యులు శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,శ్రీ కురుగుండ రామకృష్ణ, శ్రీ పాశం సునీల్ కుమార్, శ్రీ కావ్య కృష్ణారెడ్డి,శ్రీ కాకర్ల సురేష్,శ్రీ ఇంటూరి నాగేశ్వర రావు మరియు కార్పొరేషన్ చైర్మన్లు,మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర,జిల్లా కమిటీ నాయకులు తో కలసి పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎరువులపై రైతులకు శిక్షణ

**డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి**




**ఎమ్మిగనూరు మే 06(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని కేవీకే బనవాసిలో సమతుల్య ఎరువుల వినియోగం" పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సుమారు 100 మంది రైతులు హాజరయ్యారు. డా. కె. రాఘవేంద్ర చౌదరి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ పత్తి, వేరుశెనగ, వరి, కంది పంటలలో సమగ్ర పోషక నిర్వహణ (×చీవీ) ప్రాధాన్యతను వివరించారు. అలాగే జీవ ఎరువుల వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ, పంట దిగుబడుల పెంపులో వాటి పాత్ర గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షాధార ప్రాంతాల్లో ముందస్తు వర్షాకాల పొడి విత్తనాలు (గ్రతీవ-ఎశీఅంశీశీఅ నతీఎ ఒశీషఱఅస్త్ర), పచ్చి ఎరువుల సాగు, నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, పంటల మార్పిడి, వేసవి లోతుదుక్కులు, తక్కువ వర్షపాతం పరిస్థితులకు అనుకూలమైన పంటలు మరియు వర్షాభావాన్ని తట్టుకునే రకాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు స్కె. ఎం.డి. ఖాద్రి, వ్యవసాయ అధికారి శివశంకర్, మారి ఎన్‌జీఓ ప్రాంతీయ మేనేజర్ శ్రీమతి నవ్య, స్పెషల్ ప్రాజెక్ట్ ఆన్ కాటన్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా గుంతకల్లులో వెలసిన కసాపురం ఆంజనేయస్వామి ఎంతో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం కసాపురం ఆంజనేయస్వామి టెంపుల్ నందు అన్నదాననీ కి ఉచితంగా టోకెన్లు కూడా ఇస్తున్నారు.కార్యక్రమానికి భక్తాదులు రోజుకు విడుదినాల్లో. మంగళవారం శనివారం రోజుల్లో రోజుకు ఎంతోమందికి పైగా అన్నదాన కార్యక్రమం నిత్యం అన్నదానం జరుగును భక్తులు కానుకలతో సమర్పించిను ఇక్కడ కొలువైన పుణ్యక్షేత్రంలో కోరిన కోరికలు తీర్చే శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి తలుచుకుంటే ఎలాంటి పని అయినా సక్సెస్ తుందని భక్తుల కోరికలు తీర్చే కొలువై ఉన్న ఆంజనేయస్వామి అలాగే ఈ టెంపుల్లో శ్రీరామ సీతా సమేత రాముడు టెంపుల్ కూడా ఇందులో ప్రసిద్ధి చెందినది ఇక్కడ భక్తులకు ఎటువంటి సదుపాయాలు అన్నియు.సౌకర్యాలు కలవు.

# సూర్యలంకను టాప్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలి: కలెక్టర్



**బాపట్ల మే 06 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సూర్యలంక బీచ్ అభివృద్ధిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని, పర్యాటకులను ఆకట్టుకునే విధంగా వేగంగా పనులు పూర్తి చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్‌ను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో పర్యాటక శాఖతో పాటు సంక్షేమ, విద్యాశాఖల పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. సూర్యలంక బీచ్‌లో స్వదేశీ దర్శన్ 2.0 పథకం కింద రూ.97.52 కోట్లతో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణాలు కేవలం పూర్తి చేయడమే కాకుండా ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా రూపకల్పన చేయాలని సూచించారు. సందర్శకులకు అనుభూతి కలిగించే విధంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. బీచ్ ప్రాంతంలో పనులకు అడ్డంకిగా ఉన్న దుకాణాలు, ఆక్రమణలను తక్షణమే తొలగించాలని ఎమ్మార్వో సలీమాకు ఆదేశించారు. ఎండు చేపల వ్యాపారులను పంచాయతీ స్థలానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణానికి ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని, మెరైన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆక్రమణలను వారం రోజుల్లో తొలగించాలని స్పష్టం చేశారు. బీచ్ ప్రవేశ ఆర్చ్, ఫిష్ పాండ్ నమూనాలను త్వరగా సమర్పించాలని తెలిపారు.ఎంఓయూ కుదుర్చుకున్న సంస్థలు పనులు ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని, ఏ సమస్యలైనా ఉంటే తక్షణమే పరిష్కారం కోసం తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.అలాగే జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఆయుష్ డిస్పెన్సరీ భవనాలను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో కొనసాగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇంకా ప్రారంభం కాని పనులపై వివరణ కోరారు.వికలాంగుల సంక్షేమ భవనాల మరమ్మతులు, పెయింటింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ హాస్టళ్లలో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ కాంప్లెక్స్‌లను సమన్వయంతో పూర్తి చేయాలని ఆదేశించారు.విద్యాశాఖలో పీఎం శ్రీ పథకం కింద జిల్లాలో చేపడుతున్న పాఠశాల అభివృద్ధి పనులను సమీక్షించిన కలెక్టర్, పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఆటిజం, భవిత కేంద్రాల నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, బీసీ వెల్ఫేర్ డీడీ రాజ్ దేబోరా, మెప్మా పీడీ ఆనంద్ పాల్, డీసీహెచ్ఎస్ పద్మావతి, ఐటీ మేనేజర్ గోపీనాథ్, జీఎండీఐసీ రామకృష్ణ, ఎమ్మార్వో సలీమా, ఎంపీడీవో బాబురావు, ఏపీటీడీసీ డీఈ టి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపనలో పాల్గొనాలని ఎంపీ ,రుడా చైర్మన్ లకు ఆహ్వానం అందించిన అల్లూరి విక్రమాదిత్య





**తాళ్లపూడి, మే 6, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో సుమారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన పునర్నిర్మాణానికి ఈ నెల 11 సోమవారం ముహూర్తం ఖరారైంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని కోరుతూ గ్రామ ప్రముఖులు టిడిపి యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరికి, రూడా చైర్మన్ మరియు జిల్లా టీడీపీ అధ్యక్షులు బొడ్డు అనంత వెంకటరమణ చౌదరికి ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఆహ్వానాన్ని స్వీకరించిన ఎంపీ, ఆధ్యాత్మిక చింతనతో చేపడుతున్న ఈ పునర్నిర్మాణ కార్యక్రమానికి తాను తప్పనిసరిగా హాజరవుతానన్నారని రాష్ట్ర పరిపాలనపై శ్రీరాముడి ఆశీస్సులు మెండుగా ఉన్నాయని పేర్కొంటూ, ఇంతటి బృహత్తర కార్యక్రమానికి తనను ఆహ్వానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ?వందేళ్ల నాటి ఈ ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపనను గ్రామంలో పండుగ వాతావరణంలో, అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ?కార్యక్రమంలో అల్లూరి విక్రమాదిత్య, పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ?ముళ్ళపూడి శ్రీరామ చంద్రమూర్తి, ?డాక్టర్ పసుపులేటి దత్తాత్రేయులు, తాళ్లపూడి మాజీ ఎంపీటీసీ ?పెదపాటి కృష్ణ మోహన్, ?అర్చకులు పెద్దింటి భార్గవ, ?డాక్టర్ రవికుమార్ రెడ్డి మరియు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు

# దువ్వూరులో,మహిళల భద్రతపై అవగాహన సదస్సు కార్యక్రమం





**దువ్వూరు, మే 06 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలోని సివివి కళ్యాణ మండపంలో బుధవారం మహిళల భద్రత పై దువ్వూరు పోలీసులు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ మరియు భద్రతా చర్యలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మహిళలకు విస్తృత అవగాహన కల్పించేందుకు కమ్యూనిటీ పోలీసు లో భాగంగా " మీ రక్షణ – మా బాధ్యత" పేరుతో దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మైదుకూరు డిఎస్పీ రాజేందర్ ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల పట్ల అవగా హన కలిగి ఉండాలని, ఆపద సమయంలో భయం వీడి పోలీసులను సంప్రదించాలని కోరారు.వేధింపులు జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సామా జికంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. మైదుకూరు రూరల్ సిఐ శివ శంకర్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ మరియు ఇతర భద్రతా చర్యలపై మహిళలకు అవగాహన కల్పించారు.ఆపదలో ఉన్నప్పుడు డయల్ 112 లేదా డయల్ 100 లేదా శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు ,ఐసిడిఎస్ సూపర్ వైజర్ వరలక్ష్మి,ఎపిఎం వేణుగోపాల్ రెడ్డి మరియు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చీరాలలో నూతన కోర్టు ప్రారంభం



**బాపట్ల మే 06 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చీరాలలో ఏర్పాటు చేసిన సెకండ్ అడిషనల్ సివిల్ జడ్జ్ కమ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టును హైకోర్టు న్యాయమూర్తులు ప్రారంభించారు. బుధవారం చీరాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సెకండ్ అడిషనల్ సివిల్ జడ్జ్ కమ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్, జస్టిస్ వై. లక్ష్మణరావుకు చీరాల ఇంచార్జి ఆర్డీవో గ్లోరియా, చీరాల తహసీల్దార్ గోపికృష్ణ స్వాగతం పలికారు. కోర్టు ప్రారంభంతో చీరాల పరిధిలో న్యాయ సేవలు మరింత సులభతరం కానున్నాయని అధికారులు తెలిపారు

## ఐదుగురు బెల్ట్ షాపు యాజమాన్లకు బైండోవర్ కేసులు::-

ఎక్సైజ్ ఐ కే కృష్ణారావు



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.**పాతపట్నం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం అమ్ముతున్న ఐదుగురుపై భయంగావర్ కేసులు నమోదు చేసినట్లు పాతపట్నం ఎక్సైజ్ సీఐ కృష్ణారావు బుధవారం విలేకరులకు తెలిపారు. మండల పరిధిలోని పాతపట్నం, ప్రహరాజ్ పాలెం, జగ్గిలబొంతూ, రోమదల గ్రామాలలో అక్రమంగా మద్యం బెల్ట్ దుకాణాలు నిర్వర్తిస్తున్న ఐదుగురు వ్యాపారస్తులపై పాతపట్నం తహసిల్దార్ నందిగాం ప్రసాద్ రావు ఎదుట బుధవారం రెండు లక్షల పూచి ఖర్చుతో వారి ఐదుగురుపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ కృష్ణారావు తెలిపారు. వీరు మరల అక్రమంగామద్యం అమ్ముతూ పట్టుబడితే రెండు లక్షల జరిమానా విధించబడుతుందని తహసిల్దార్ ప్రసాదరావు తెలిపారు. పాతపట్నం మండల పరిధిలోని గ్రామాలలో ఎవరైనా అక్రమంగా మద్యం బెల్ట్ దుకాణాలు నిర్వర్తిస్తున్నట్లు సమాచారం అందితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు..

## ఘనంగా రాతిదూలం లాగుడు పోటీలు లి

విజేతలకు బహుమతులు అందజేసిన తెదేపా నాయకుడు ధర్మతేజ



**కంబదూరు, మే 6(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని ములకనూరు గ్రామంలో తిమ్మప్ప స్వామి పల్లకి ఉత్సవం సందర్భంగా గ్రామంలో రాతిదూలం ఎద్దుల లాగుడు పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళ్యాణదుర్గం తెదేపా నాయకుడు దేవినేని ధర్మతేజ హాజరై విజేతులకు బహుమతులు అందజేశారు. పోటీలలో మొదటి బహుమతిని రాప్తాడు ప్రాంతానికి చెందిన వృషభాలు కైవసం చేసుకోగా వారికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు బహుమతి అందజేశారు సోములదొడ్డి గ్రామానికి చెందిన వృషభాలు విజయం సాధించగా ఎర్రబోతుల లక్ష్మీదేవి జ్ఞాపకం 40 వేల నగదును అదేవిధంగా మూడవ బహుమతిని అనంతపురం పట్టణంలోని ప్రియాంక నగర్ కు చెందిన వృషభలు గెలుచుకోగా వారికి 30 వేల నగదు బహుమతిని మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ స్థానిక నాయకులతో కలిసి దేవినేని ధర్మతేజ చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.

## ఏపీ జననాయకుడిగా లోకేష్

**విజయవాడ :** తెలుగుదేశం పార్టీలో నారా లోకేష్ ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. ఆయన చంద్రబాబు తరువాత స్థానంలో ఉన్నారు. ఈ మధ్యనే ఆయనకు పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కూడా ఇచ్చారు బాబు ఆయనతో ప్రమాణం చేయించారు. ఇక ప్రభుత్వంలో కీలక శాఖలను చూస్తున్న యువ మంత్రిగా ఉన్నారు. అలా పార్టీ ప్రభుత్వంలో లోకేష్ ప్రాధాన్యతమైన ప్రభావవంతమైన పాత్ర నిర్వహిస్తున్నారు. అయితే ఇది మాత్రమే సరిపోదని జనాలకు పార్టీ జనాలకు లోకేష్ మరింతగా కనెక్ట్ కావాల్సిన అవసరం ఉందని పార్టీ భావిస్తోంది అని అంటున్నారు. రాష్ట్రంలో చూస్తే పక్కా మాస్ లీడర్ గా లోకేష్ ని చూపించాలన్న వ్యూహం టీడీపీకి ఉందని అంటున్నారు. లోకేష్ ఇప్పటికే పార్టీ వారిని కలుస్తున్నారు. ప్రభుత్వంలో మంత్రులతో కూడా ఇంటరాక్ట్ అవుతున్నారు. ఎమ్మెల్యేలతో కూడా ఆయన కలసి మెలసి ఉంటున్నారు. క్యాడర్ కి దగ్గరగా ఉండడం చేస్తున్నారు. అయితే ఇది చాలదని అంత కంటే ఎక్కువగా జనంలో ఉండేలా ఒక బృహత్ కార్యక్రమం పార్టీ పెద్దలు డిజైన్ చేస్తున్నారు. అది ఎంతలా అంటే లోకేష్ పేరు జన బాహుళ్యంలో మారు మోగేలా అని అంటున్నారు. లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో తనలోని నాయకత్వ లక్షణాలను బయటపెట్టారు. దాంతో అందరూ ఆయనలోని కొత్త కోణాన్ని చూశారు అలా ఒకేసారి లోకేష్ పది మెట్లు ఎక్కేశారు. అయితే ఇపుడు పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో లోకేష్ మళ్ళీ జనంతో కనెక్ట్ కావాల్సి ఉందని భావిస్తున్నారు. ఇక నారా లోకేష్ విషయం తీసుకుంటే ఆయన 2023లో చేపట్టిన యువగళం పాదయాత్ర సూపర్ సక్సెస్ అయింది అంతకు ముందు ఆ తరువాత అన్నట్లుగా లోకేష్ పాత్రను మార్చేసింది. ఇక ఆ మీదట టీడీపీ కూటమి విజయం సాధించడం లోకేష్ ప్రభుత్వంలో మంత్రిగా ఉండడం గడచిన రెండేళ్ళలో తన సత్తాను తన శాఖలల నిరూపించుకోవడం వంటివి జరుగుతున్నాయి. అయితే ఈసారి అలా కాదు, 2029 ఎన్నికల నేపథ్యంలో లోకేష్ ఇంతకు ఇంత రాజకీయంగా రాటు తేలాలీ అంటే జనంలో నిత్యం ఉండేలా పార్టీ రాష్ట్ర స్థాయి పర్యటనలు కార్యక్రమాలు డిజైన్ చేస్తోంది అని అంటున్నారు ఫుల్ ఫోకస్ ఉండేలా : ఏపీలో చంద్రబాబుకు దిగ్గజ నేతగా పేరుంది. ఆయన వారసుడిగా లోకేష్ కి పార్టీలో ఎదురులేదు, యాక్సెప్టెన్స్ ఉంది. అయితే జనసామాన్యంలో కూడా దానికి బలమైన ఆమోదం అవసరం అన్నదే పార్టీ వ్యూహకర్తల భావనగా ఉంది. చంద్రబాబు తరువాత సిసలైన నాయకుడు పార్టీకే కాదు రాష్ట్రానికి రేపటి రాష్ట్ర భవిష్యత్తుకూ లోకేష్ అని ఏపీలోని ఆరు కోట్ల జనాలు అంతా ఆమోదించేలా ఉండాలీ

## విశాఖలో ఎమ్మెల్యే వర్సెస్ కార్పొరేటర్..!

**విశాఖపట్టణం :** విశాఖపట్నంలోని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి సెంట్రల్ పార్క్ (పాత సెంట్రల్ జైలు రోడ్డు) వద్ద సుమారు ఆరు కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయ తలపెట్టిన ఫుడ్ కోర్టు నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ ప్రాజెక్టుపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం, ప్రస్తుతానికి పనులన్నింటినీ నిలిపివేస్తూ స్టేటస్ కో విధిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొద్దిరోజుల క్రితమే ఈ ఫుడ్ కోర్టు నిర్మాణానికి విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అట్టహాసంగా శంకుస్థాపన చేశారు.అయితే, గ్రీనరీ మరియు బహిరంగ ప్రదేశాల కోసం ఉద్దేశించిన సెంట్రల్ పార్క్ స్థలంలో వాణిజ్య పరమైన ఫుడ్ కోర్టును నిర్మించడం నిబంధనలకు విరుద్ధమని జనసేన సీనియర్ నేత, కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ హైకోర్టును ఆశ్రయించారు. పర్యావరణ నిబంధనలను పక్కనబెట్టి, పార్కును వాణిజ్య కేంద్రంగా మార్చడం వల్ల నగరంలోని ఊపిరితిత్తుల్లాంటి పార్కులు దెబ్బతింటాయని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసును విచారించిన జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం స్టేటస్ కో విధిస్తూ ఆదేశాలిచ్చింది.వేసవి సెలవుల అనంతరం కోర్టు తిరిగి తెరిచి, విచారణ జరిగే వరకు ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టవద్దని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో తమ వివరణ ఇవ్వాలని జీవీఎంసీ , వీఎంఆర్డీఏ , జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖలకు నోటీసులు జారీ చేసింది. ఈ పరిణామం ఇప్పుడు విశాఖ జనసేనలో అంతర్గత విభేదాలను రోడ్డుపైకి తెచ్చింది. ఒకవైపు జనసేనఎమ్మెల్యే వంశీకృష్ణ ఈ ప్రాజెక్టును తన ప్రతిష్టాత్మక విజయంగా చెప్పుకుంటుండగా, అదే పార్టీకి చెందిన కార్పొరేటర్ మూర్తి యాదవ్ కోర్టుకు వెళ్లి దాన్ని అడ్డుకోవడం రాజకీయంగా కలకలం రేపుతోంది.నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని మూర్తి యాదవ్ వర్గం ఆరోపిస్తుంటే.. అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వంశీకృష్ణ మద్దతుదారులు విమర్శిస్తున్నారు. గతంలో ఇదే ప్రాంతంలో ఉన్న నైట్ ఫుడ్ కోర్టును తొలగించి, పాత వెండర్లను కాదని కొత్త వారికి షాపులు కేటాయిస్తున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో ఈ స్టే రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## రేణిగుంట శాఖా గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన

# శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**రేణిగుంట :** రేణిగుంటలోని శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలను. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి అన్నారు. రేణిగుంట శాఖ గ్రంథాలయం నందు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల సందర్శించినచైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి తో పాటు ముఖ్య అతిథులు గా పాల్గొని ప్రసంగించారు . చైర్మన్ గురువారెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు కూటమీ ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు సారధ్యంలో మంత్రివర్యులు లోకేష్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా తీసుకొని వేసవి విజ్ఞాన శిబిరాలను నిర్వహిస్తున్నాం అన్నారు ఈ శిబిరాల ద్వారావిద్యార్థులకు పుస్తక పఠనం నాయకత్వ లక్షణాలు మంచి ఉపన్యాసకులుగా తీర్చిదిద్దడం కథలు చెప్పడం, , యోగ, స్పోకెన్ ఇంగ్లీష్, జనరల్ నాలెడ్జ్ డ్రాయింగ్ పరిసరాలను ఏ విధంగా శుభ్రంగా ఉంచుకోవాలో విధానాన్ని కంప్యూటర్ పరిజ్ఞానం యోగా ధ్యానం తదితర అంశాలను నేర్పిస్థామని తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 8 నుంచి 11 గంటల వరకు శిబిరం కూటమి ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసింది అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కొని వారి సృజనాత్మకతను వెలికి తీయాలని లక్ష్యముతో మీ మేధాశక్తిని పెంచే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది అన్నారు ఈ యొక్క శిబిరాలను విద్యార్థులు 5వ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్నవారు వినియోగించుకొని తమ యొక్క నైపుణ్యాన్ని పెంచుకోవాలని చైర్మన్ పిలుపునిచ్చారు గ్రంథాలయాల అనేటివి సరస్వతి దేవి నిలయాలు మీకు విజ్ఞానాన్ని పెంపొందించే జ్ఞానబండాగారాలు అన్నారు గత ప్రభుత్వాలు రాజకీయ నాయకులను విదేశాలకు పంపింది చూసాం మరి ఈరోజు విద్యా మంత్రినారా లోకేష్ విదేశాల్లో విద్యా వ్యవస్థ పై అధ్యయనం చేయడం కోసం ఉపాధ్యాయులను ఒక బృందం గా ఏర్పాటు చేసి విదేశాలకు పంపి అక్కడ ఉన్నటువంటి విద్యా వ్యవస్థను వారు అధ్యయనం చేసి అక్కడ ఉన్నటువంటి ఆలోచనలను తీసుకొచ్చి మీకు నేర్పించే విధంగా నిర్ణయం తీసుకొని వారు ఉపాధ్యాయుని పంపడం వారికి విద్య లయాలపై ఉన్నటువంటి ఆలోచన అదే విధంగా మెరుగైనటువంటి విద్యను ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నేర్పించాలని లక్ష్యంతో పనిచేస్తున్న మంత్రివర్యులు నారా లోకేష్ అనే విషయాన్ని మీకు తెలియపరుస్తున్నామన్నారు దానికి నిదర్శనమే ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లలో మంచి మార్కులు ఉత్తీర్ణత సాధించడం నిదర్శనం అన్నారు గ్రంథాలయాల ద్వారా కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయి ఎందరో ఐఏఎస్ నుండి టీచర్ వరకు ఉద్యోగ అవకాశాలు పొందారు అటువంటి గ్రంథాలయాలని మీరు కూడా విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం వైపు మొగ్గుచూపి క్రమశిక్షణతో సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దబడాల అనే ఆశయంతో ఈ వేసవిజ్ఞాన శిబిరాలను కూటమిప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా రేణిగుంట్ల గ్రంథాలయాన్ని స్థానిక నాయకులు మరియు శాసనసభ్యుల సహకారంతో పాఠకులకు ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేస్తాం అని గురువారెడ్డి అన్నారు. సీనియర్ నాయకులు క్లస్టర్ ఇన్చార్జ్ సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలను పాఠకులకు అనుకూలంగా తీసుకువచ్చి బాగా అభివృద్ధి చేయాలని యొక్క వేసవి విజ్ఞాన శిబిరాలని విద్యార్థులు వాడుకోవాలని కోరారు క్లస్టర్ ఇంచార్జ్ పుష్ప నాథ్ ఈ యొక్క వేసవి విజ్ఞాన శిబిరాలు ప్రభుత్వం మంచి ఆలోచనతో ఏర్పాటు చేయడం జరిగింది అటువంటి శిబిరాలను విద్యార్థులు ఉపయోగించుకుని మంచి పౌరులుగా తీర్చిదిద్దబడాలని ఆశిస్తున్నామన్నారు అదేవిధంగా గ్రంథాలయా భవనం పై కప్పు పాడయినందువల్ల రిపేరు చేయాలని కోరారు పట్టణ పార్టీ అధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వం సదుద్దేశంతో ఈ యొక్క వేసవిలో పిల్లలకు ఈ కార్యక్రమం తీసుకురావడానికి స్వాగతిస్తున్నాం ఆ విధంగా విద్యార్థులంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు విద్యార్థులు చేస్తున్న యోగ కార్యక్రమం నాయకులతో కలిసి చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి తిలకించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి తో పాటు పార్లమెంటు పార్టీ మాజీ ఉపాధ్యక్షులు ప్రస్తుత క్లస్టర్ ఇంచార్జ్ సుబ్రమణ్యం రెడ్డి రేణిగుంట క్లస్టర్ ఇంచార్జ్ పుష్ప నాథ్ రేణిగుంట పి ఎ సి ఎస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి రేణిగుంట పట్టణ పార్టీ అధ్యక్షులు మహబూబ్ బాషా పార్టీ నాయకులు మురళి సాగర్ కన్నా రెడ్డి సిపిఐ నాయకులు రమణ జనసేన నాయకులు త్యాగరాజు గ్రంథాలయ అధికారి నాగరాణి తదితరులు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు

# వస్తావా.. నీ రేటెంత..?

**హైదరాబాద్ లో ఆకతాయిల బారినపడ్డ లేడీ ఐపీఎస్ !**

**వివాదంగా లేడీ సింగం నైట్ స్టోరీ**





**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో రాత్రి 11 గంటలు దాటితే చాలు ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. నగర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో బస్టాండ్ ల వద్ద, మెట్రో స్టేషన్ల వద్ద ఒంటరిగా అమ్మాయి కనిపిస్తే చాలు, గద్దల్లా వాలిపోతారు. బైక్స్ పై అమ్మాయి సమీపంలో రౌండ్లు కొడుతూ, కొద్దిసేపు గమనించి, వెంటనే దగ్గరకు వచ్చేస్తారు. వస్తావా మాతో, నీ రేటెంత అంటూ ప్రశ్నల వర్షం కురిపించి వేధింపులకు పాల్పడుతుంటారు. నెమ్మదిగా బేరాలు మొదలెడతారు. ఇలా నగర వ్యాప్తంగా అనేక ప్రాంతాల వద్ద ఇదే తంతు. తాజాగా ఇలాంటి ఆకతాయిలపై దృష్టిపెట్టి, వార్తల్లో నిలిచారు లేడీ సింగం, మల్కాజ్ గిరి నూతన పోలీస్ కమిషనర్ సుమతిమల్కాజిగిరి సీపీగా బాధ్యతలు తీసుకున్న మొదటి రోజే, టార్గెట్ ఆకతాయిలు అంటూ రంగంలోకి దిగారు. అర్ధరాత్రి 12 గంటలకు దిల్‌సుఖ్ నగర్ బస్టాండ్ వద్దకు సివిల్ డ్రస్ చేరుకున్న పోలీస్ కమిషనర్ సమతి. రోడ్డుప్రక్కన సాధారణ మహిళలా నిల్చున్నారు. అటుగా వెళుతున్న ఆగతాయిలు, ఆమెను గమనించడం మొదలు పెట్టారు. అలా కొద్దిసేపటికే ఒక్కొక్కరుగా ఆమె చుట్టూ చేరుకున్నారు. హాలో వస్తావా.. నీ రేటెంత .. అంటూ అడగటం మొదలుపెట్టారు. అలా అర్ధరాత్రి 12 గంటల నుండి తెల్లవారుజామున 3.30 గంటల వరకూ సుమారు మూడున్నర గంటలపాటు లేడీ ఐపీఎస్‌ను కొందరు పోకిరీలు తమ మాటలతో వేధించారు. రోడ్డుపై నడుకుంటూ వెళుతున్న ఆమెను బైక్ లతో అడ్డుప డుతూ, ఈ రాత్రికి వస్తావా.. అంటూ బేరాలు మొదలెట్టారు. అలా ఆకతాయిల వేధింపులు భరిస్తూ , అక్కడున్న పరిస్దితు లను స్వయంగా గమనిస్తూ రోడ్డుపక్కన గంటలపాటు నిల్చుని రాత్రివేళల్లో మహిళల పరిస్థితి ఎలా ఉంటుందో స్వయంగా పరిశీలించారు మల్కాజిగిరి సీపీ సుమతి. మూడున్నర గంటలుగా అటువైపు ఏ ఒక్క పోలీసు కానిస్టేబుల్ రాలేదు. కనీసం పెట్రోలింగ్ వాహనం సైతం అటువైపు రాకపోవడంతో ఆకతాయిలు ఇంకా రెచ్చిపోయారు. బైక్ లపై చక్కర్లు కొడుతూ, ఒంటరి మహిళను వేధించడం ఆపలేదు. తెల్లవారుజామున 3.30గంటల ప్రాంతంలో ఓ కానిస్టేబుల్ అటుగా వచ్చి, కమిషనర్ వద్ద నిల్చున్నారు. మరికొద్దిసేపటికే ఓ ఎస్సై వచ్చి మఫ్టీలో ఉన్న ఐపీఎస్ అధికారి సుమతికి సెల్యూట్ కొట్టారు. పోలీస్ ఆ మహిళకు సెల్యూట్ కొట్టడంతో అక్కడున్న ఆకతాయిలకు ఒక్కసారిగా గుండె ఆగినంత పనైంది. అసలు ఏం జరుగుతుందో వారికి అర్థం కాలేదు.ఆమె ఒంటరి మహి ళకాదు. వాళ్లు అనుకున్నట్లు సాధారణ మహిళ అంతకన్నా కాదు. ఆమె సివిల్ డ్రస్ లో ఉన్న ఐపీఎస్ అధికారిణి మల్కాజ్ గిరి పోలీస్ కమిషనర్ అని తెలుసుకున్న పోకిరీలకు గుండె ఆగినంత పనైంది. ఇంకేముంది క్షణాల్లో పెట్రోలింగ్ వెహికల్ స్పాట్‌కు రావడం, ఆమెను వేధించిన 40మంది ఆకతాయి లను అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించడం చకచకా జరిగిపోయాయి. మరో పోలీసు వాహ నంలో స్టేషన్ కు చేరుకున్న ఐపీఎస్ సుమతి , పోకిరీలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇంకోసారి రోడ్లపై ఒంటరి అమ్మాయిల ను టార్గెట్ చేస్తే తాట తీస్తానంటూ వార్నింగ్ ఇచ్చారు. ఇలా పోలీసులకు చిక్కిన 40 మందిలో విద్యార్దులు, ఉద్యోగులతో పాటు గంజాయి సేవించిన బ్యాచ్ కూడా ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇలా సాహోసోపేతమైన ఆపరేషన్లు చేయడం సుమతికి ఇప్పుడేం కొత్తకాదు. సరిగ్గా 25ఏళ్ల కిందట 2001లో డీఎస్పీగా ఛార్జ్ తీసుకున్న వెంటనే కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద ఒంటరిగా మఫ్టీలో వెళ్లినిల్చుని, వేధించడానికి వచ్చిన ఆకతాయిల భరతం పట్టారు. వివాదంగా మారుతున్న ఐపీఎస్ ఆపరేషన్.. ఇలా తెలుగు రాష్ట్రాల్లో లేడీ సింగం, ఐపీఎస్ అధికారిణి సుమతి ధైర్య సహసాలకు సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తుతు న్నాయి. ఆఫీసర్ అంటే ఇలా ఉండాలి.. హ్యాట్సాఫ్ మేడం అంటూ పొగడ్తలతో కామెంట్స్ , పోస్టులు పెడుతూ మల్కాజ్ గిరి కమిషనర్ చర్యలను మెచ్చుకున్నారు. అయితే ఇదే క్రమం లో ఆమెపై విమర్శలు, కౌంటర్లు కూడా అంతే స్దాయిలో వస్తు న్నాయి. ఇవి కాదు మేడం , రాజకీ యాల్లో అవినీతి చేసే నేత లను, తప్పులు చేసి తప్పించుకునే బడాబాబులకు శిక్షలు వేయండి అంటూ నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.

## బంగారు దుకాణాల యజమానులు, స్వర్ణకారులకు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహణ

**మహబూబ్‌నగర్ :** పట్టణంలోని విరాట్ విశ్వకర్మ సహకార సంఘం కార్యాలయం నందు బులియన్ మార్కెట్ మరియు స్వర్ణకారులు సంఘం సభ్యులతో కలిసి బంగారు దుకాణాల యజమానులు మరియు స్వర్ణకారులకు భద్రతా చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ డి.జానకి, నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, బంగారు దుకాణాలు మరియు స్వర్ణకారుల భద్రత కోసం పటిష్టమైన ఏర్పాట్లు అత్యవసరమని తెలిపారు. ప్రతి షాప్‌లో నాణ్యమైన సీసీ కెమెరాలు, నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటల పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు. కెమెరాల ఫుటేజ్‌ను నిర్దిష్ట కాలం వరకు భద్రపరచడం, షాప్ ఎంట్రీ-ఎగ్జిట్ పాయింట్లు స్పష్టంగా కవరయ్యేలా ఏర్పాటు చేయడం కీలకమని పేర్కొన్నారు. అదేవిధంగా అలారం సిస్టమ్స్, సురక్షిత లాకర్లు వంటి భద్రతా ఏర్పాట్లతో పాటు మొబైల్ అలర్ట్ సిస్టమ్స్, యాక్సెస్ కంట్రోల్ వంటి ఆధునిక భద్రతా సాంకేతికతలను కూడా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే జిల్లా పోలీస్ అధికారులకు బంగారు షాపులు ఉన్న ప్రాంతాలలో గస్తీని మరింత బలోపేతం చేయాలని, నిరంతరం మొబైల్ పార్టీలు తిరుగుతూ పర్యవేక్షణ నిర్వహించాలని ఎస్పీ గారు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తూ, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఆన్‌లైన్ యాత్ర/టికెట్ బుకింగ్ మోసాలు, ఫేక్ కాల్స్ మరియు మెసేజెస్ ద్వారా డబ్బులు మోసగించే ఘటనలు పెరుగుతున్నాయని చెప్పారు. తెలియని లింకులు క్లిక్ చేయకుండా, అనుమానాస్పద కాల్స్‌కు స్పందించకుండా, వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ఏవైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. రోడ్డు భద్రత కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, స్వీయ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. "ప్రజా భద్రతే మా ధ్యేయం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ పోలీసులతో సమన్వయం కలిగి పనిచేయాలని ఎస్పీ కోరారు.

## రైతుల కష్టాల పట్టడం లేదు

**వరంగల్ :** వరంగల్ వేదికగా జరిగిన 'రైతు సంగ్రామ సదస్సు'లో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. వరంగల్ జిల్లా కాకతీయ పౌరుషాల గడ్డ అని కొనియాడిన కేటీఆర్, ఇక్కడి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని ప్రకటించారు. నాలుగేళ్ల క్రితం వరంగల్‌లో కాంగ్రెస్ ప్రకటించిన 'రైతు డిక్లరేషన్' ఒక నయవంచన అని, అది కేవలం ఓట్ల కోసమే చేసిన 'కొంగజపం' అని ఆయన మండిపడ్డారు. డిక్లరేషన్‌లో ఇచ్చిన 34 హామీలను గాలికొదిలే శారని, వంద రోజుల్లోనే నెరవేరుస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా అతీగతీ లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓట్లు వేసిన రైతులు నేడు అరిగోస పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు డిక్లరేషన్‌ను ఒక బోగస్ చిత్తు కాగితంగా అభివర్ణించిన కేటీఆర్... ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు మేళాలను 'దగా మేళాలు'గా సంబోధించారు. కేసీఆర్ హయాంలో ఎకరాకు రూ. 10 వేలు అందిస్తే, రూ. 15 వేలు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్.. నేడు కనీసం ఉన్న సౌకర్యాలను కూడా అందించ లేకపోతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికి 69 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ రాష్ట్ర రైతు ప్రయోజనాల కోసం ఒక్క పైసా కూడా తీసుకురాలేదని ఆక్షేపించారు. రైతుల సహనాన్ని పరీక్షించవద్దని, వడ్ల కొనుగోళ్లలో జాప్యం జరిగితే కాంగ్రెస్ నేతలను గ్రామాల్లో రైతులు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు.

## క్రిషాంక్ కు బెయిల్

**హైదరాబాద్ :** బీఆర్‌ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో నమోదైన కేసుల్లో ఆయనకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. కేసు వివరాల్లోకి వెళితే... కూకట్‌పల్లిలో కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజేంద్ర కుమార్ నివాసం వద్ద గొడవ పడ్డారనే ఆరోపణలపై పోలీసులు క్రిశాంక్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దీనికి అదనంగా, 2024లో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక పాత కేసులో కూడా పోలీసులు పీటీ వారెంట్ జారీ చేసి ఆయనను మేడ్చల్ కోర్టులో హాజరుపరిచారు. ప్రభుత్వ వ్యతిరేక పోస్టులు పెట్టడం, అధికారులను దూషించడం వంటి అంశాలపై ఈ కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో ఉన్న క్రిశాంక్, వీటిపై బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు.హైకోర్టులో విచారణ సందర్భంగా, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సెలవు రోజుల్లో కూడా పీటీ వారెంట్లు జారీ చేస్తూ తనను వేధిస్తున్నారని క్రిశాంక్ తరపు న్యాయవాదులు వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ, నిబంధనల మేరకు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. అంగన్‌వాడీలకు ఫోన్ల కొనుగోలులో జరిగిన అవకతవకలు, మంత్రులపై తాను చేసిన విమర్శల కారణంగానే తనపై అక్రమ కేసులు బనాయించారని క్రిశాంక్ ఈ సందర్భంగా ఆరోపించారు.

## చింతల్ లో సంచలనంగా మర్డర్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని జీడిమెట్ల పోలీస్టేషన్ పరిధిలో జరిగిన హత్య సంచలనంగా మారింది. హత్య జరిగిన తీరు తాజాగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సహజీవనం చేస్తున్న వ్యక్తిని అత్యంత కిరాతకంగా నిద్రలోనే పరలోకానికి పంపేశారు తల్లీ,కొడుకులు. శవాన్ని మాయం చేసే క్రమంలో ఇంటి ఓనర్‌కు అనుమానం రావడంతో పోలీసులకు చిక్కారు. దీంతో మొత్తం మర్డర్ స్కెచ్ బయటపడింది.చింతల్ అంబేద్కర్ నగర్‌లో శివారెడ్డి అనే వ్యక్తితో పదేళ్ల క్రితం గార్లపల్లి అరుణకు పరిచయం ఏర్పడింది. బాలానగర్‌లోని సూర్య ఇంజనీరింగ్ వర్క్స్‌లో ఇద్దరూ పని చేస్తుండగా ఏర్పడిన పరిచయం కాస్తా, సహజీవనం వరకూ వెళ్లింది. గత పదేళ్లుగా ఇద్దరూ కలిసే ఉంటున్నారు. శివారెడ్డితో పరిచయానికి ముందే అరుణకు, సాయిరత్నం అనే కొడుకున్నాడు. తల్లి,కొడుకూ వాళ్లు ఉంటున్న ఇంట్లోనే శివారెడ్డికి ఆశ్రయం కల్పించారు. అలా బాలానగర్ సమీపంలో ఒకే ఇంట్లో ఉంటున్న ముగ్గురూ ఇటీవల చింతల్ అంబేద్కర్ నగర్‌కు ఇల్లు మారారు.రోజూ మద్యం సేవించే అలవాటున్న శివారెడ్డి , తప్పతాగి ఇంటికొచ్చి అరుణను , ఆమె కుమారుడు సాయిరత్నాన్ని విపరీతంగా వేధించేవాడు. మానసికంగా , శారీరకంగా చిత్రహింసలకు గురిచేసేవాడు. అలా శివారెడ్డి వేధింపులు భరించలేని తల్లి, కొడుకులూ కలసి శివారెడ్డిని హతమార్చేందుకు ప్లాన్ చేశారు. హత్య చేయాలనుకున్న నాటి నుంచి పక్కా ప్లాన్‌తో ముందుకెళ్లారు తల్లీ , కొడుకులు . ముందుగా యూట్యూబ్ వీడియోలను చూసిన కొడుకు సాయిరత్నం, శివారెడ్డిని ఎలా చంపాలనేది ప్లాన్ చేశాడు. యూట్యూబ్ వీడియోల తల్లికి చూపించిన హత్యకు ప్లాన్ చెప్పాడు. గూగుల్ సహాయంతో కత్తి ఎక్కడ కొనాలి, హత్య తరువాత ఎలా తప్పించుకోవాలనేది రూట్ మ్యాప్ సైతం సిద్ధం చేసుకున్నారు. అనుకున్నది అనుకున్నట్లుగా అమలు చేసేందుకు ఈనెల 3వ తేది అర్ధరాత్రి దాటిన తరువాత, రోజూ మాదిరి తప్పతాగి ఇంటికొచ్చిన శివారెడ్డికి ఏమాత్రం అనుమానం రాకుండా , భోజనం పెట్టి పడుకోబెట్టారు. గాఢ నిద్రలో ఉన్న సమయంలో అప్పటికే కొనుగోలు చేసిన మటన్ కత్తితో, ఒకరు పట్టుకోగా, మరొకరు అత్యంత కిరాతకంగా గొంతు కోశారు. శివారెడ్డి ప్రాణాలు కోల్పోయాడని నిర్ధారించుకున్న తరువాత శవాన్ని సంచిలో మూటకట్టి, తరలించే క్రమంలో స్థానికులకు, ఇంటి యజమానికి అనుమానం రావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన జీడిమెట్ల పోలీసులు, మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం రిపోర్టు తరువాత నిందితులను తమ స్టైల్‌లో విచారించగా వాస్తవాలు వెలుగుచూశాయి. గూగుల్ ఉపయోగించి, హత్యకు ప్లాన్ వేసినట్లు, హత్య తరువాత ఎలా తప్పించుకోవాలో కూడా గూగుల్ మ్యాప్స్ ద్వారా స్కెచ్ వేసినట్లుగా నిందితులు అంగీకరించారు. మంచి కోసం ఉపయోగించే గూగుల్ టెక్నాలజీని ఇలా హత్యల కోసం వాడేస్తుండటం పోలీసులకు సైతం షాకిచ్చింది.

## లోపాలను ఎత్తి చూపడమే జర్నలిజం


**హైదరాబాద్ :** అంతర్జాతీయ జర్నలిస్టుల సమాఖ్య 100వ వార్షికోత్సవ కాంగ్రెస్ వేడుకల్లో సీనియర్ జర్నలిస్ట్ సిల్వేరి శ్రీశైలం హాజరయ్యారు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో 3 రోజుల పాటు జరిగిన చారిత్రాత్మక సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న మీడియా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే మీడియా బలంగా వుండాలని.... 'ప్రజాస్వామ్యానికి మీడియా నాలుగో స్తంభమని తెలిపారు. లోపాలను నిర్భయంగా ఎత్తిచూపడమే పత్రికల ఉద్దేశ్యమని..., ఇటీవల కాలంలో ఈ 'నిర్భీతి'కి భారీ మూల్యం చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అణచివేతను ప్రశ్నించే స్వతంత్ర మీడియా సంస్థలు, జర్నలిస్టులపై దేశద్రోహం, యుఎపిఎ వంటి కఠిన చట్టాలను ప్రయోగించడం ఆందోళనకరమన్నారు. . సమాచార ప్రవాహాన్ని అడ్డుకోవడం ద్వారా వాస్తవాలను బయటకు రాకుండా చేసే ప్రయత్నంలో భాగమేనని... . జర్నలిస్టులపై భౌతిక దాడులు, బెదిరింపులు ఆన్‌లైన్ వేధింపులు పెరిగాయని, ముఖ్యంగా రాజకీయంగా సున్నితమైన అంశాలపై వార్తలు రాసే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.. మారుతున్న సాంకేతిక కాలంలో జర్నలిజం ఎదుర్కొంటున్న సవాళ్లు, డిజిటల్ యుగంలో వార్తా సేకరణలోని సాధకబాధకాలు వంటి అంశాలపై చర్చించనున్నట్టు సిల్వేరి శ్రీశైలం తెలిపారు. భవిష్యత్తు తరాల జర్నలిస్టులకు ఒక దిశానిర్దేశం చేయనున్న ఇలాంటి అత్యున్నత స్థాయి సదస్సులో పాల్గొనడం ద్వారా లభించే అనుభవం, మన దేశంలో బాధ్యతాయుతమైన, పారదర్శకమైన జర్నలిజాన్ని మరింత బలోపేతం చేసేందుకు దోహదపడుతుంది ఆయన అన్నారు.పత్రికా స్వేచ్ఛ అనేది కేవలం జర్నలిస్టుల హక్కు మాత్రమే కాదు, సమాచారం తెలుసుకోవాలనే పౌరుల ప్రాథమిక హక్కు.పత్రికా స్వేచ్ఛ, జర్నలిస్టుల భద్రత గురించి చర్చిస్తున్న తరుణంలో, భారతీయ మీడియా ఎదుర్కొంటున్న సవాళ్లను, సాధించిన విజయాలను ఈ అంతర్జాతీయ వేదికపై వినిపించే అవకాశం దక్కడం తెలుగు జర్నలిస్ట్ సిల్వేరి శ్రీశైలానికి దక్కడం విశేషం. ఇది వ్యక్తిగత గౌరవమే కాకుండా, మన దేశ జర్నలిస్టులందరికీ దక్కిన గుర్తింపుగా భావిస్తున్నట్టు ఔజఏఎ కార్య వర్గం తెలిపింది. జర్నలిస్టుల హక్కులు, వారి భద్రత, స్వయంప్రతిపత్తిని కాపాడటమే లక్ష్యంగా ఈ అంతర్జాతీయ ఫోరమ్ ప్రధాన ఉద్దేశం.ఈ సమావేశాల్లో 140 దేశాల నుండి జర్నలిస్టుల సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. 1972లో స్థాపించబడిన ఔజఏఎ దేశంలో నైతిక బాధ్యతాయుతమైన జర్నలిజం కోసం, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది. సిల్వేరి శ్రీశైలం 2018 నుంచి 2021 వరకు ఔజఏఎ జాతీయ కార్యదర్శిగా పనిచేశారు. ఆ సమయంలో రాజేంద్ర ప్రభు, ఎన్.డి. త్రిఖా వంటి దిగ్గజ జర్నలిస్టుల మార్గదర్శకత్వంలో పత్రికా స్వేచ్ఛ కోసం, పని చేసే జర్నలిస్టుల ప్రాథమిక హక్కుల కోసం ఆయన పోరాడారు. ప్రస్తుతం ఆయన ఛానల్‌లో సెంట్రల్ డెస్క్ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా బల్క్ డ్రగ్ కుంభకోణం, మిలిటరీ డైరీ ఫామ్ అవకతవకలు, ఆర్మీ రిక్రూట్‌మెంట్ స్కామ్, ః‌ఆఒ బాడీ ఆర్మర్ ప్లేట్ల వ్యవహారం మరియు మిధాని ( ఫర్నేస్ కొనుగోలు స్కామ్ వంటి వాటిపై ఆయన చేసిన రిపోర్టింగ్ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది.

## సంపాదకీయం

# మాస్‌తో పెట్టుకుంటే మడతే...

దేశ రాజకీయాల్లో చరిత్రలో గత రెండేళ్లు అత్యంత కీలకమైన మార్పులకు సాక్ష్యంగా నిలిచాయి. తమ రాష్ట్రాల్లో ఎదురులేని నాయకులుగా వెలుగొందిన అగ్రనేతలు నేడు తమ సొంత గడ్డపై ఓటమి పాలయ్యారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఢిల్లీ, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. 2026లో జరిగిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు మమతా బెనర్జీ రాజకీయ జీవితంలో ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయాయి. ముఖ్యమంత్రిగా ఉంటూ ఆమె తన సొంత నియోజకవర్గమైన భవానీపూర్‌లో పరాజయం పాలయ్యారు. భారతీయ జనతాపార్టీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో ఆమె 15వేల ఓట్లకుపైగా తేడాతో ఓటమి చెందారు. ఈ ఓటమిని మమతాబెనర్జీ జీర్ణించుకోలేకపోయారు. ఇది ప్రజాతీర్పు కాదని, కేవలం లూటీ మాత్రమేనని ఆమె తీవ్ర స్థాయిలో ఆరోపించారు. గత చరిత్రను పరిశీలిస్తే 2021 ఎన్నికల్లో కూడా ఆమె నందిగ్రామ్ నియోజకవర్గంలో ఇదే సువేందు అధికారి చేతిలో ఓడిపోయారు. అయితే అప్పట్లో ఆమె పార్టీ ఘన విజయం సాధించడంతో ఆమె ముఖ్యమంత్రిగా కొనసాగారు. కానీ 2026లో పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేక, బీజేపీ రాజకీయ వ్యూహాల ఒత్తిడి ఆమె పతనానికి దారి తీశాయి. దక్షిణ భారత రాజకీయాల్లో బలమైన నేతగా గుర్తింపు పొందిన ఎంకే స్టాలిన్‌కు కూడా 2026 చేదు అనుభవాన్ని మిగిల్చింది. మే 2026లో జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే అధినేత స్టాలిన్ తన నియోజకవర్గం కొలత్తూరులో ఊహించని విధంగా ఓడిపోయారు. వరుసగా మూడుసార్లు ఇక్కడి నుంచి గెలిచిన ఆయనకు ఈసారి ఓటరు మొహం చాటేశారు. టీవీకే పార్టీ అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో ఆయన 8, 795 ఓట్ల స్వల్ప తేడాతో పరాజయం పాలయ్యారు. ఈ ఓటమి స్లాలిన్‌ను, డీఎంకే శ్రేణులను తీవ్ర ఆత్మరక్షణలోకి నెట్టింది. ఒక ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గంలో ఓడిపోవడం అనేది ఆ రాష్ట్రంలో మారుతున్న రాజకీయ గాలికి నిదర్శనంగా చెబుతున్నారు.గతంలో కూడా ఇలాంటి ఉద్దండులు ఓడిపోయిన చరిత్ర ఉంది. రాజకీయాల్లో అనతి కాలంలోనే అగ్రస్థానానికి చేరుకున్న అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ ఓటర్లు 2025లో షాక్ ఇచ్చారు. ఫిబ్రవి 2025లో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఓటమి చెందారు. బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ చేతిలో ఆయన సుమారు మూడు వేలకుపైగా ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. అధికారంలో ఉన్న వారు ఓడిపోవడం అనే ప్రక్రియ 2023 అసెంబ్లీ ఎన్నికల నుంచి ఊపందుకుంది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలైంది. దీని వల్ల అప్పటి ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లాట్(రాజస్థాన్), భూపేష్ బఘేల్(ఛత్తీస్‌గఢ్) తమ కుర్చీలను కోల్పోవాల్సి వచ్చింది. ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ స్పష్టమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. మమతా బెనర్జీ, స్టాలిన్, కేజ్రీవాల్ వంటి నాయకులు తమ సొంత నియోజకవర్గాల్లో ఓడిపోవడం అనేది కేవలం వ్యక్తిగత ఓటమి కాదు. పశ్చిమ బెంగాల్‌లోనని కీలకమైన నియోజకవర్గం భవానీపూర్‌లో హోరాహోరీ పోరు ముగిసింది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో భవానీపూర్ నియోజకవర్గంలో విజయం సాధించిన బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి, మమతా బెనర్జీని 15,114 ఓట్ల తేడాతో ఓడించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో భవానీపూర్ నియోజకవర్గం ఆరంభం నుంచే అందరి దృష్టిని ఆకర్షించింది. యాదృచ్ఛికంగా, భవానీపూర్‌తో పాటు నందిగ్రామ్‌లో కూడా సువేందు అధికారి 9000కుపైగా ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ ఓటమి తృణమూల్‌కు, ముఖ్యంగా మమతాబెనర్జీకి బిగ్ షాక్ అనే చెప్పాలి. ఈసారి బెంగాల్‌లో కాషాయ తుపాను సంచలనాలు నమోదు చేసింది. చాలా జిల్లాల్లో కమలా పువ్వులు వికసించాయి. అనేక చోట్ల తృణమూల్ కాంగ్రెస్‌ను దాదాపుగా తుడిచిపెట్టేశారు. నందిగ్రామ్, భవానీపూర్ అనే రెండు నియోజకవర్గాల్లో సువేందు అధికారి పోటీ చేయంతో అందరి దృష్టి ఈ రెండు అసెంబ్లీ నియోజకవర్గాలపై పడింది. నందిగ్రామ్‌లో సువేందు సమీప ప్రత్యర్థి తృణమూల్‌కు చెందిన పవిత్ర కర్. ఈ అభ్యర్థి ఎన్నికలకు ముందు బీజేపీని వీడి తృణమూల్‌లో టికెట్ పొందారు. ఈ పవిత్ర కర్ ఒకప్పుడు సువేందు సహాయంతో బీజేపీలో చేరారని వినికిడి. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో సువేందు ఈ అభ్యర్థిని ఓడించారు. అది ఆయా పార్టీల పతనాన్ని లేదా ప్రజల్లో ఉన్న ఆగ్రహాన్ని సూచించే కీలక సంకేతం. ఇక అస్సాంలో అస్సాం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని షాక్ ఇచ్చాయి. ముఖ్యంగా ఆ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రచారంలో ఉన్న, మూడుసార్లు ఎంపీగా గెలిచిన గౌరవ్ గొగోయ్ తన సొంత ఇలాకా జోర్హాట్‌లో ఓటమి పాలవ్వడం అందరినీ విస్మయానికి గురిచేసింది. మాజీ ముఖ్యమంత్రి తరుణ్ గొగోయ్ వారసుడిగా భారీ అంచనాలతో బరిలోకి దిగిన గౌరవ్.. బీజేపీ సీనియర్ నేత హితేంద్రనాథ్ గోస్వామి చేతిలో దాదాపు 22,000 ఓట్ల భారీ తేడాతో పరాజయం పాలయ్యారు. తన లోక్‌సభ పరిధిలోని దాదాపు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ పట్టు కోల్పోవడం గమనార్హం. గౌరవ్ గొగోయ్ ఓటమికి ప్రధాన కారణం ప్రజలకు అందుబాటులో లేకపోవడమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రచార సమయంలో ఆయన క్షేత్రస్థాయిలో తగినంతగా కనిపించలేదని.. కేవలం తన తండ్రి పేరు మీద, అహోం సామాజిక వర్గ సమీకరణాల మీద అతిగా ఆధార పడటం బెడిసి కొట్టిందని చెబుతున్నారు. అలాగే బీజేపీ వ్యూహాత్మకంగా గౌరవ్‌ను 'జాతీయ రాజకీయాలకు మాత్రమే సరిపోయే నేత'గా చిత్రీకరించడంలో సఫలమైందని పేర్కొంటున్నారు. స్థానిక సమస్యల కంటే ఢిల్లీ రాజకీయాలకే ఆయన ప్రాధాన్యత ఇస్తారన్న ప్రచారం ఓటర్లను తీవ్రంగా ప్రభావితం చేసిందని వివరిస్తున్నారుభారత రాజకీయాల్లో ఇప్పుడు కొత్త నాయకత్వానికి, మార్పుకు సమయ ఆసన్నమైందని ఫలితాలు నిరూపిస్తున్నాయి. రాబోయే కాలంలో ఈ నాయకులు తిరిగి పంజుకుంటారా లేదా కొత్త శక్తులు మరింత బలోపేతం అవుతాయా అనేది వేచి చూడాలి.

# దీదీ ధిక్కార స్వరం!



తృణమూల్ కాంగ్రెస్ అధినేత, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విలక్షణ నాయకురాలు. పదిహేనేళ్లపాటు అవిచ్ఛిన్నంగా రాష్ట్రాన్ని పాలించి తొలిసారి ఓటమి చవిచూసిన ఆమె దీన్ని తేలిగ్గా వదలదల్చుకోలేదని తాజా పరిణామాలు చెబుతున్నాయి. 'ఎన్నికల సంఘం(ఈసీ) ఆసరాతో మా గెలుపు కొల్లగొట్టారు. మేం ఓడిపోలేదు. కాబట్టి రాజీనామా చేసే ప్రసక్తే లేద'ని ఆమె బాంబు పేల్చారు. ఆమె అయిదేళ్ల పదవీకాలం ఎటూ ఈ నెల ఏడుతో ముగుస్తుంది. తాజా పరిణామాల నేపథ్యంలో గవర్నర్ ఈలోగానే ఆమె ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి, రాష్ట్రపతి పాలన విధించాలని సిఫార్సు చేస్తారా... లేక గడువు ముగిశాక ఆమెను సచివాలయంలోకి రాకుండా అడ్డుకుంటారా అన్నది చూడాల్సి ఉంది. ఓడిపోయినవారు ప్రత్యర్థి ఎన్నికను న్యాయస్థానంలో సవాలు చేసే ప్రత్యా మ్నాయం ఉంటుంది. అవన్నీ తేలటానికి ఏళ్లూ పూళ్లూ పడుతుంది. సీనియర్ నాయకు రాలు గనుక ఇవన్నీ ఆమెకు సంపూర్ణంగా తెలిసే ఉంటాయి. కానీ అక్కడితో ఆగిపోతే ఆమెకూ, ఇతర నాయకులకూ తేడా ఉండేది కాదు. వైదొలగక తప్పదని తెలిసినా తగినంత రచ్చచేసి నిష్క్రమించటం ఆమె ఎత్తుగడ కావొచ్చు. యూత్ కాంగ్రెస్ నాయకు రాలిగా పనిచేసినప్పటినుంచి మమత స్ట్రీట్ ఫైటర్. వామపక్ష ఫ్రంట్ ప్రభుత్వంపై సాగిస్తున్న పోరాటంలో పార్టీనుంచి సరైన సహకారం అందటం లేదన్న ఏకైక కారణంతో ఆమె కాంగ్రెస్‌ను విడిచిపెట్టారు. సొంతంగా తృణమూల్ కాంగ్రెస్‌ను స్థాపించారు. ఆ తర్వాత ఆమెదంతా అలుపెరగని పోరాట చరిత్ర. ఇంత రగడకు ఏకైక కారణం ఎన్నికల సంఘం(ఈసీ). స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట బిహార్‌లో అమలైన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎన్నో ఆరోపణలు వెల్లువెత్తాక కూడా ఇతర రాష్ట్రాల్లోనైనా సజావుగా పూర్తి చేయాలన్న ఇంగిత జ్ఞానం ఆ సంస్థకు లేకపోయింది. బెంగాల్‌లో దాన్ని మరింత అధ్వాన్నం చేసింది. తొలగింపు ల్లోనూ, చేర్పింపుల్లోనూ అవకతవకలకు అంతూ దరీ లేకుండా పోయింది. ఫాం--7 కింద ఊరూ పేరూలేని వారు దాఖలు చేసిన ఫిర్యాదుల్ని ఆసరా చేసుకుని తాఖీదులు పంపడం, కావలసిన పత్రాలన్నీ ఇచ్చాక నిబంధనల ప్రకారం 2002 రికార్డులతో లింక్ కాలేదంటూ తొలగించటం వంటివి చోటుచేసుకున్నాయి. పేర్లలో అక్షర క్రమంలో స్వల్ప తేడాలొచ్చినా 'తార్కిక వ్యత్యాసం' పేరిట అనర్హులుగా జమేయటం మరో దాష్టీకం. ఏతావాతా 91 లక్షలమంది ఓటర్లు మాయమయ్యారు. పైగా ఏడు లక్షలమంది రహస్యంగా వచ్చిచేరారని మమత ఆరోపిస్తున్నారు. అజ్యుడికేషన్‌లో మాత్రం కేవలం 1,607 మందికి మాత్రమే ఓటుహక్కు పునరుద్ధరించారు. మిగిలిన లక్షలాది దరఖాస్తులు తేలడానికి ఎన్నేళ్లు పడుతుందో ఎవరూ చెప్పలేరు. ఓటుహక్కు ప్రసాదించే సంస్థ అనే ముద్రనుంచి దాన్ని తొలగించటమే ధ్యేయంగా పనిచేస్తున్న సంస్థగా ఈసీ పరివర్తన చెందటంలో మతలబేమిటి? సర్‌పై దాఖలైన పిటిషన్‌ను విచారించిన సందర్భంగా గత నెల 13న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం, ఓటర్ల జాబితాల్లో భారీస్థాయి తొలగింపులు జరిగితే అది ఎన్నికల ఫలితాలపై 'గణనీయమైన ప్రభావం' కలిగిస్తుందని వ్యాఖ్యానించింది. ఆ పరిస్థితే వస్తే ఏం చేయాలో ఆలోచిస్తామని కూడా చెప్పింది. తాజా పరిణామాల నేపథ్యంలో ఎటూ విపక్షాలు సుప్రీంకోర్టు తలుపుతట్టే అవకాశం ఉంది. విచారకరమైన సంగతేమంటే... ఈ ఎన్నికల్లో తానూ ఒక అభ్యర్థినే అన్నట్టు ఈసీ ప్రవర్తించింది. వచ్చిన కేంద్ర పరిశీలకులు సైతం అందుకు తగినట్టే ఉన్నారు. మరి 'ఓట్ చోరీ' ఆరోపణలు రావటంలో వింతేముంది? ఆంధ్రప్రదేశ్‌లో 2024 నాటి ఎన్నికల్లో జరిగిన అవకతవకలపై ఇంతవరకూ ఈసీ చేష్టలుడిగినట్టు ఉండిపోయింది. వైఎస్సార్ కాంగ్రెస్ చేసిన ఫిర్యాదులకు అతీ గతీ లేదు. నిమిషానికి నలుగురు చొప్పున ఓటేయటం గురించీ, సీసీ టీవీ ఫుటేజ్ మాయం చేయటం గురించీ పరకాల ప్రభాకర్ వంటి సామాజికవేత్తలు ప్రశ్నిస్తుంటే మన్నుతిన్న పాములా కూర్చుంది. ఏ సంస్థా ఇంత సిగ్గుమాలినతనాన్ని ప్రదర్శించిన వైనం దేశ చరిత్రలో ఎన్నడూ లేదు. కనీసం ఇప్పుడు సర్ ప్రారంభించబోయే రాష్ట్రాల్లోనైనా సక్రమంగా ప్రవర్తించటం ఈసీ నేర్చుకోవాలి. లేనట్టయితే అక్కడ కూడా ఇలాంటి ఛీత్కారాలే ఎదురవుతాయి.

# సాగు బాగు కోసం సంగ్రామం



'పొలాలకు పోతూ, వస్తూ ఎదురుపడ్డోళ్లమంతా ఎదల దుఃఖం పంచుకుంటున్నాం' అని ఇటీవల గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంగా పలుకరిస్తే, జంగిలప్ప అనే రైతు నాతో ఆవేదనను పంచుకున్నాడు. 'రైతుకు ఏమియ్యకున్నా పురస్తేగాని, కనీసంగా పట్టింపు కూడా లేదని అర్థమైనాక అనాథలతీరైతిమని, రెక్కల కష్టం తప్ప మరేపనీ ఎరుగని రైతు లోలోపల తల్లడిల్లిపోతడన్న' అంటూ ఇంజన్న అనే పేద రైతు జతకూడి చెప్తుంటే అక్కడున్న మా అందరిలో ఆవేదన కలిగింది. ఇప్పుడు ఏ ఊర్లో, ఏ రైతును పలుకరించినా ఆ రైతుల్లానే వేదనను వెళ్లగక్కుతున్నారు. వదిలించుకున్న వేదనను మళ్లీ తగిలించుకొని విలవిల్లాడిపోతున్నారు. తెగులంటుకున్న తెలంగాణల గ్రామాలన్నీ దిగులంటుకొని దినదిన గండంలా గడుపుతున్నాయి. ఏ పీడదినాలైతే మళ్లీ కలలో కూడా రాకూడదని పోరాడారో అవే కల్లంలోకి, అందరి పల్లెంలోకి వచ్చి పడ్డాయి. రెండున్నరేండ్లుగా రేవంత్ సర్కార్ రీతిలేని పనితీరు వల్ల, రాష్ట్ర పునాది రంగంలో పస్తుల విధానం పునరావృతమయ్యింది. దశాబ్దాల పోరాటం, తొమ్మిదిన్నరేండ్ల ప్రగతి విప్లవ ఫలాలు బాల నాగమ్మ కథ సినిమాలో మాయలఫకీరు నాగమ్మను మాయం చేసినట్లు అయిపోయాయి. నిజానికి దశాబ్దాల విధ్వంస, వివక్షా విధానాల బారినపడి అప్పులు తప్ప ఏవీ పండవని ఆశలు చాలించుకున్న సాగు రంగాన్ని సస్యశ్యామలం చేయటానికి కేసీఆర్ ప్రభుత్వం పడరాని పాట్లెన్నో పడింది. రాష్ట్ర ఏర్పాటుకు మునుపు వ్యవసాయం దండగ లాంటి అనేక మాటలు పాలకుల నోటి వెంటే వినీవినీ, నీళ్లు లేక, కరెంట్ రాక రాత్రీపగలూ సేను సెలకల కోసం చకోరపక్షుల్లా బతికిన రైతులు వ్యవసాయంపై విశ్వాసం వదిలేశారు. ఆశ, ఆత్మవిశ్వాసం ఆవిరైన అన్నదాతలు అప్పులు, ఆత్మహత్యలు భరించలేక సేద్యానికి సెలవని వలసల జీవితం ఎంచుకున్నారు. అలాంటి అభద్రతాభావంలో తలమునకలై ఉన్న రైతు లోకంలో విశ్వాసం వికసింపజేయటానికి బీఆర్ఎస్ ప్రభుత్వం సర్వశక్తులు వొడ్డింది. బీఆర్ఎస్ సర్కార్ తెలంగాణ చారిత్రక నేపథ్యం, భౌగోళిక స్థితిగతులు, సామాజిక అవసరాలపైనే ఆర్థిక నమూనాను రూపొందించుకొని అమలుపరిచింది. పునాదిలో ఆరోగ్యకర స్థితిని స్థిరపరచకుండా, ఉపరితలంలో ఏ ఆర్థిక నమూనాతో ఊరేగినా వొరిగేదేమీ ఉండదనే దృష్టికోణం కలిగిన సర్కార్ కాబట్టే రైతు సంక్షేమ పథకాలను అత్యంత ప్రాధాన్యంగా ఆచరించింది.తెలంగాణ వార్తలు సాగునీరు, విద్యుత్తు, విత్తన పంపిణీ, పంటల కొనుగోలు ఇలా అన్నింటా ప్రతి ఏటా ఏమరుపాటుతో నడుచుకున్నది. అయితే ఏడు దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమ పథకాల పేరిట అనుసరించిన మూస, మోస విధానాల వొరవడికి స్వస్తిపలికి వ్యవసాయరంగ శాశ్వత స్థిరీకరణకు లోతైన, మానవీయ నమూనాను కేసీఆర్ సర్కార్ సాగు రంగంలో అమలు చేసింది.

గుండెల నిండా తెలంగాణ తప్ప మరే ధ్యాస లేని గుణమున్న సర్కార్ కాబట్టే చెరువుల నుంచి నదుల వరకు ఏ నీటిబొట్టునూ వదలకుండా వొడిసిపట్టి, వ్యవసాయానికి అనుసంధానించింది కేసీఆర్ ప్రభుత్వం. గోదావరి నుంచి కృష్ణా, తుంగభద్ర వరకు ఏ నది నీటినీ నిరుపయోగంగా కిందకు వదలకుండా కాళేశ్వరం మొదలు తుమ్మిళ్ల దాకా ఏయే ప్రాజెక్టులు, ఎన్నెన్నో ఇక్కట్లను దాటి, వ్యయప్రయాసాలకు వోర్చి కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిందో మన కండ్లకు కనిపిస్తున్నాయి. ఎనిమిదేండ్లలో లక్షా 76 వేల కోట్లను ఒక్క సాగునీటి రంగం మీదనే ఖర్చు చేసి కోటిన్నర ఎకరాలకు సాగునీరు అందించిన సర్కార్ ఈ దేశంలో ఏదైనా ఉన్నదా? లక్షా 37 వేల కోట్లు ఖర్చు చేసి 7 వేల మెగావాట్ల నుంచి 19,464 మెగావాట్లకు స్థాపిత విద్యుత్తు సామర్థ్యాన్ని పెంచటమే కాదు, 6 లక్షల 87 వేల 500 కోట్ల ఆస్తులను విద్యుత్తు రంగంలో సృష్టించింది బీఆర్ఎస్ సర్కార్.

కల్లాల్లోనే రైతుల సంపద వడగండ్ల వానకు ఆగమైపోరాదనే దృఢసంకల్పంతో 4 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 24.73 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యానికి నూతన గిడ్డంగులు నిర్మించటమే కాదు, లక్షా 35 వేల కోట్ల విలువ చేసే ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ఆసరాగా నిలిచింది బీఆర్ఎస్ ప్రభుత్వం. రైతుబంధు, బీమా ఇలా ఎన్నో మానవీయ పథకాల అమలేకాదు, అడుగడుగునా రైతులకు అన్నీ తానై వెంట నిలిచింది.

రేవంత్ సర్కార్ వచ్చిందే తడవుగా రాచి రంపా న పెట్టటానికి అన్నట్లు రైతుబంధుకు గండికొట్టి, నీటి ఇక్కట్లు, కరెంట్ కష్టాలకు తెరలేపింది. చివరికి పండించిన పంటనూ కొనకుండా రైతుల ఉసు రు పోసుకుంటున్నది. రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రె స్ ఇచ్చిన గ్యారెంటీలను గుర్తుచేసుకుంటే సీఎంతో ఏ బేతాళ మాంత్రికుడు కూడా తూగలేడు. ప్రతి మండలంలో అధునాతన మార్కెట్ యార్డ్ నిర్మాణంతో పాటు అనేక హామీలిచ్చి ఆదర్శ రైతు రాజ్యం తెస్తామని పాలకులు గొప్పలు చెప్పారు. కానీ రెండున్నరేండ్లలో పట్టించుకునే నాథుడే కరువై అనాథనైపోయాననే వేదనకు రైతు లోకాన్ని గురిచేశారు. ఎగ్గొట్టినా అసమర్థుడని తిట్టి వదిలేశారు. కానీ చివరికి రెక్కల కష్టాన్ని కూడా కొనకుండా వెక్కిరిస్తున్న కాంగ్రెస్ సర్కార్ తీరును మాత్రం రైతాంగం జీర్ణించుకోలేకపోతున్నది. కండ్లెదుటే కల్లాలన్నీ అల్లకల్లోలంగా మారిపోతున్నాయి.

ఇప్పుడు ఏ ఊరి రైతును కదిలించినా కండ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయి. గ్యారెంటీలు ఎగ్గొట్టిందే కాకుండా, కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చినవన్నీ కూడా రేవంత్ సర్కార్ నిలిపేసింది. పైగా, వ్యవసాయ రంగంలో విధ్వంసక పాలనా నమూనాను అమలుపరుస్తున్నది. ఇలా ఒకవైపు రైతాంగాన్ని హింసిస్తూ, మరోవైపు ఈనెల 4 నుంచి రైతు వారోత్సవాల పేరిట అసత్యాల దంభాచారానికి ఒడిగట్టిన సర్కార్ గాయం మీద యాసిడ్ పోసినట్లుగా రైతులను ఎగతాళి చేస్తున్నది. అందుకే పొలాలకు పోయే తొవ్వల్లో ఏ ఇద్దరు రైతులు ఎదురుపడ్డా దిగులు పంచుకుంటున్నారు. మన సేద్యం కోసం సంగ్రామం తప్ప మరో మార్గం లేనేలేదు. దానికోసమే నేడు వరంగల్‌లో బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సుతో శంఖారావం పూరిస్తున్నది.

# దోసకాయతో కొత్త రుచులు.. ఆరోగ్యానికి ఆరోగ్యం, రుచికి రుచి!



వేసవి కాలంలో దోసకాయ తింటే ఆరోగ్యానికి చాలా మంచిది. నీటి శాతం ఎక్కువగా ఉండే ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అలాగే బరువు తగ్గడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, చర్మ ఆరోగ్యాన్ని పెంచడం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. తక్కువ కేలరీలు, ఎక్కువ పోషకాలు ఉండటం వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. అలాంటి దోసకాయతో చేసే కొన్ని వంటకాల గురించి ఈ రోజు తెలుసుకుందాం...

రోటి పచ్చడి

**కావాల్సిన పదార్థాలు :** దోసకాయలు -- అరకేజీ, పల్లీలు -- పావుకప్పు, పచ్చిమిర్చి -- పదిహేను, టమాటాలు -- మూడు, చింతపండు చిన్న నిమ్మకాయంత, వెల్లుల్లి రెబ్బలు -- ఎనిమిది, ఉప్పు -- రుచికి సరిపడా, ఉల్లిగడ్డ -- ఒకటి, కొత్తిమీర తరుగు -- కొద్దిగా, జీలకర్ర టీస్పూన్

**తయారీ విధానం:** దోసకాయను చెక్కు తీసి ముక్కలుగా కట్ చేసుకోవాలి. అలాగే పచ్చిమిర్చి, ఉల్లిగడ్డ ముక్కలుగా తరుక్కొని పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి నూనె వేయండి. పల్లీలు వేసి దోరగా వేపి పక్కన పెట్టుకోండి. అదే పాన్‌లో పచ్చిమిర్చిలు, రుచికి సరిపడా ఉప్పు వేసి కాసేపు వేపుకోండి. తర్వాత టమాటా ముక్కలు, చింతపండు వేసి వేపుకోండి. ఇప్పుడు రోటిలో జీలకర్ర, వెల్లుల్లిరెబ్బలు, పల్లీలు ఇలా ఒకదాని తర్వాత ఒకటి వేసి మెత్తగా దంచుకోండి. చివరగా పచ్చిమిర్చి, టమాటా కూడా వేసి దంచుకోండి. ఇందులోనే దోసకాయ, ఉల్లిగడ్డ ముక్కలు వేసి కచ్చాపచ్చాగా దంచుకోండి. చివరగా కాస్త కొతిమీర కూడా వేసుకోండి. ఆయిల్ వేడిచేసుకొని ఆవాలు, జీలకర్ర, శనగపప్పు, మినప్పప్పు, కరివేపాకుతో పాటు ఎండుమిర్చిని తుంపి వేసుకొని పచ్చడి తాలింపు వేసుకుంటే చాలు. రుచికరమైన 'దోసకాయ రోటి పచ్చడి' రెడీ!





**దోసకాయ తోటకూర కర్రీ**

కావాల్సిన పదార్థాలు: తోటకూర -- ఆరు కట్టలు(చిన్న), దోసకాయలు -- 600 గ్రాములు, నూనె -- ఐదారు టేబుల్‌స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు -- 10 నుంచి 12, ఎండుమిర్చి -- నాలుగు, ఉల్లిగడ్డ -- రెండు(మీడియం సైజ్‌వి), పసుపు -- కొద్దిగా, ఉప్పు -- రుచికి తగినంత, టమాటాలు -- మూడు, కారం -- రెండు టీస్పూన్లు, ధనియాల పొడి -- రెండు టీస్పూన్లు, కొత్తిమీర తరుగు -- కొద్దిగా.

తయారీ విధానం: ముందుగా కాస్త లేతగా ఉండే తాజా తోటకూరను కాడల నుంచి వేరు చేసుకొని ఒక గిన్నెలో వేసుకోవాలి. ఆపై ఒకటికి రెండు సార్లు శుభ్రంగా కడిగి సన్నగా తరుక్కొని పక్కనుంచాలి. అలాగే దోసకాయలను చెక్కు తీసుకొని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. దోసకాయలు ఎక్కువగా ఉండి తోటకూర కాస్త తక్కువగా ఉండే కర్రీ మంచి రుచికరంగా వస్తుంది. ఆయిల్ వేడయ్యాక తాలింపు గింజలు(ఆవాలు, జీలకర్ర, శనగపప్పు, మినపప్పు) వేసి ఆవాలు చిటపటమనేవరకు వేయించుకోవాలి. అందులో కచ్చాపచ్చాగా దంచిన వెల్లుల్లి రెబ్బలు, ఎండుమిర్చి తుంపలు వేసి పచ్చివాసన పోయేంత వరకు వేయించాలి. తర్వాత ఉల్లిగడ్డ ముక్కలు వేసి అవి మెత్తబడే వరకు వేయించుకోవాలి. అందులోనే పసుపు, రుచికి తగినంత ఉప్పు వేసుకోవాలి. ఉల్లిగడ్డ సగం వరకు వేగిన తర్వాత కరివేపాకు వేయాలి. ఉల్లిగడ్డ కాస్త మెత్తబడ్డాక టమాటా ముక్కలు, దోసకాయ ముక్కలు, తోటకూర తరుగుని కూడా వేసి ఒకసారి బాగా కలపాలి. తర్వాత మూతపెట్టి లో ఫ్లేమ్‌లో మధ్యమధ్యలో కలుపుతూ అన్నీ చక్కగా మగ్గేంత వరకు పది నుంచి పన్నెండు నిమిషాలు ఉడికించాలి. దోసకాయ ముక్కలు మగ్గాయనుకున్నాక తోటకూరను గరిటెతో మాష్ చేస్తున్నట్లు కలుపుకోవాలి. తర్వాత రుచిని బట్టి తగినంత కారం, ధనియాల పొడి వేసుకొని బాగా కలపాలి. మూతపెట్టి మరో రెండు నిమిషాల పాటు సన్నని సెగ మీద మగ్గించుకొని స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. చివర్లో కొత్తిమీర తరుగు వేసుకొని కలిపి దింపేసుకుంటే చాలు. అంతే కమ్మని రుచితో నోరూరించే 'దోసకాయ తోటకూర కర్రీ' రెడీ అయిపోతుంది!

**దోసకాయ ఆవకాయ**

**కావలసిన పదార్థాలు:** దోసకాయ ముక్కలు -- కప్పు, కారం -- మూడు నాలుగు టేబుల్ స్పూన్లు, ఆవ పొడి -- రెండు మూడు టేబుల్ స్పూన్లు, ఉప్పు -- తగినంత, నూనె -- తగినంత, వెల్లుల్లి రెబ్బలు -- పది నుండి పదిహేను, నిమ్మరసం -- కొద్దిగా (కావాలంటే).

తయారీ విధానం: దోసకాయను శుభ్రంగా కడిగి చిన్న చిన్న ముక్కలుగా కోసి తడి లేకుండా చూసుకోవాలి. ఒక గిన్నెలో ముక్కలు, కారం, ఉప్పు, ఆవ పొడి, వెల్లుల్లి వేసి కలపాలి. నూనె కాచి, చల్లారిన తర్వాత పచ్చడిలో పోసి బాగా కలపాలి. చివరగా నిమ్మరసం పిండుకుంటే రుచి మరింత పెరుగుతుంది. దీనిని గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేసుకోవచ్చు.

**దోసకాయ పూర్ణం**

**కావల్సిన పదార్థాలు:** చిన్న దోసకాయలు -- అరకేజీ, చింతపండు, వేయించిన వేరుశనగ గుళ్లు, నువ్వులు, ధనియాలు, ఎండు మిర్చి, కొబ్బరి, ఉప్పు కలిపి పొడి చేసుకోవాలి.

తయారు చేసే విధానం: దోసకాయలు తీసుకొని వాటికి నాలుగు వైపులా గాట్లు పెట్టుకోవాలి (గుత్తి వంకాయలాగా). పైన చెప్పిన మసాలాలన్నీ పొడి చేసి పెట్టుకోవాలి. ఈ మసాలా పొడిని దోసకాయల గాట్లలో కూరి, నూనెలో తాలింపు వేసి, పూర్ణం నింపిన దోసకాయలను ఉడికించాలి. చివరగా కొద్దిగా చింతపండు రసం లేదా బెల్లం జోడిస్తే రుచి అద్భుతంగా ఉంటుంది. దీనిని అన్నం, చపాతీతో పాటు తింటే ఎంతో రుచిగా ఉంటుంది.

# కుండను ఇలా ఉపయోగిస్తే.. ఇక తిరుగుండదు!



ఎండలు మండిపోతున్నాయి. ఎండల్లో చల్లని నీరు తాగడానికి చాలామంది కుండలు వాడుతుంటారు. ఫ్రిజ్ నీళ్ల కంటే కుండ నీళ్లు ఆరోగ్యానికి మంచివి. అయితే కుండను సరిగ్గా నిర్వహించుకోకపోతే అనారోగ్యాల బారిన పడే ప్రమాదముంది. అందుకే కుండను ఎలా శుభ్రంగా ఉంచుకోవాలో తప్పక తెలుసుకోవాలి. నిర్మాణపరంగా కుండ సన్నని రంధ్రాలతో తయారుచేసి ఉంటుంది. ఈ రంధ్రాలే ఎండ వేడి నుండి నీళ్లను చల్లగా ఉంచుతాయి. అయితే ఈ నీళ్లు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. కొత్త కుండను వాడేవాళ్లు ముందుగా దాన్ని నీళ్లల్లో నానబెట్టాలి. ఒక రోజంతా అలాగే ఉంచాలి. ఇలా చేస్తే మట్టి వాసన కూడా రాదు. నానబెట్టిన కుండను ఏదేని డిష్‌వాష్ స్క్రబర్‌తో శుభ్రంగా తోమాలి. ఆ తరువాత ఎండలో పెట్టాలి.

**ప్రతి రోజూ ..**

చాలామంది చేసే తప్పు ఏంటంటే కుండను ప్రతి రోజూ శుభ్రం చేయరు. అందులోనే మళ్లీ మళ్లీ నీళ్లు నింపుతుం టారు. ఇలా చేయడం వల్ల ఎండ వేడికి ఆ నీళ్లల్లో బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంటుంది. దుమ్ము, ధూళి కణాలు కూడా చేరతాయి. ఇలాంటి కుండలో నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిది కాదు. కాబట్టి ప్రతిరోజూ కుండను శుభ్రం చేయాలి.

**సబ్బుతో వద్దు ..**

కుండను సబ్బు, సర్ఫు లాంటి డిటర్జెంట్లతో శుభ్రం చేయకూడదు. కుండలో ఉండే రంధ్రాల్లో వీటి అవశేషాలు అలానే ఉండిపోయి నీళ్ల రుచి మారిపోతుంది. అలా కాకుండా సహజసిద్ధంగా శుభ్రం చేసుకోవాలి. ఉప్పు, బేకింగ్ సోడాతో శుభ్రం చేయడం వల్ల బ్యాక్టీరియా నశిస్తుంది. అలాగే నెలకు ఒకసారి వెనిగర్‌తో శుభ్రం చేసుకోవాలి.

# రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే కలిగే అద్భుతమైన లాభాలు



శరీరంలో నిజంగా ఏం జరుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? చాలా మంది ఇది కేవలం ఆకలి తగ్గడానికే సహాయపడుతుందని భావిస్తారు. కానీ శరీరంలో జరిగే మార్పులు అంతకంటే చాలా పెద్దవిగా ఉంటాయి. । రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే శరీరంలో నిజంగా ఏం జరుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? చాలా మంది ఇది కేవలం ఆకలి తగ్గడానికే సహాయపడుతుందని భావిస్తారు. కానీ శరీరంలో జరిగే మార్పులు అంతకంటే చాలా పెద్దవిగా ఉంటాయి. నిద్రకు ముందు పొట్టకు సరైన విశ్రాంతి ఇచ్చినప్పుడు, శరీరం జీర్ణక్రియపై కాకుండా రిపేర్ (పునరుద్ధరణ) పనులపై దృష్టి పెడుతుంది. దీని వల్ల గట్ (జీర్ణ వ్యవస్థ) రిథమ్ నుంచి నిద్ర ప్యాటర్న్ వరకు అనేక మార్పులు జరుగుతాయి. రాత్రిపూట త్వరగా తినడం వల్ల శరీరంలో జరిగే మార్పుల గురించి వైద్యులు వివరిస్తున్నారు. మొదటగా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల జీర్ణవ్యవస్థ విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో కూడా పని చేస్తూనే ఉంటుంది. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, రాత్రి భోజనం ఆలస్యంగా చేయడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది, ఆమ్లత్వం (ఆసిడిటీ) పెరుగుతుంది.త్వరగా భోజనంసులభంగా బరువు తగ్గవచ్చు..అయితే త్వరగాఆ భోజనం చేస్తే గట్ ఒక నియమిత రిథమ్‌కి అలవాటు పడుతుంది. దీంతో ఉబ్బరం, జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అలాగే నిద్ర నాణ్యత సహజంగా మెరుగవుతుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల శరీరం యాక్టివ్‌గా పనిచేయాల్సి వస్తుంది. హార్ట్ రేట్, శరీర ఉష్ణోగ్రత పెరుగుతాయి. దీంతో నిద్రపోవడం కష్టమవుతుంది. జర్నల్ ఆఫ్ క్లినికల్ స్లీప్ మెడిసిన్ ప్రకారం, నిద్రకు ముందు భోజనానికి కనీసం 2-3 గంటలు వ్యవధి ఉండాలి. దీని వల్ల రాత్రి మధ్యలో లేవడం తగ్గుతుంది. మూడు నెలల్లో ఇది సహజ నిద్ర చక్రాన్ని బలోపేతం చేస్తుంది.అదే విధంగా ఆకలి హార్మోన్లు సమతుల్యం అవుతాయి. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల గ్రెలిన్, లెప్టిన్ అనే ఆకలి నియంత్రణ హార్మోన్లు అసమతుల్యం అవుతాయి. హార్వర్డ్ మెడికల్ స్కూల్ అధ్యయనం ప్రకారం, రాత్రి ఆలస్యంగా తినడం వల్ల మరుసటి రోజు ఎక్కువ ఆకలి వేస్తుంది. అయితే రాత్రిపూట త్వరగా తింటే హార్మోన్లు మళ్లీ సహజ స్థితికి వస్తాయి, అనవసరంగా తినాలనిపించడం తగ్గుతుంది. అంతేకాకుండా బరువు, మెటబాలిజం మెరుగవుతాయి. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల అదనపు కాలరీలు శరీరంలో చేరుతాయి.రాత్రిపూట అలవాట్లుడయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు..రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడతాయి, శరీరం నిల్వ ఉన్న ఎనర్జీని సరిగ్గా వినియోగించుకోవడం మొదలుపెడుతుంది. కొందరికి ప్రత్యేకంగా డైట్ చేయకపోయినా క్రమంగా బరువు తగ్గడం కనిపిస్తుంది. అలాగే గట్ మైక్రోబయోమ్ (మంచి బ్యాక్టీరియా) మెరుగవుతుంది. రాత్రి ఆలస్యంగా తింటే గట్‌లోని మంచి బ్యాక్టీరియా సమతుల్యాన్ని దెబ్బతీస్తుంది. రాత్రి విరామం ఇవ్వడం వల్ల ఈ బ్యాక్టీరియా పునరుద్ధరణకు సమయం దొరుకుతుంది. దీంతో జీర్ణక్రియ మెరుగవడం, ఇన్‌ఫ్లమేషన్ (వాపు) తగ్గడం, ఇమ్యూనిటీ బలపడడం జరుగుతుంది. మల విసర్జన క్రమబద్ధంగా మారుతుంది. వీటితో పాటు ఆసిడ్ రిఫ్లక్స్ తగ్గుతుంది. రాత్రి తిన్న వెంటనే పడుకోవడం వల్ల గుండెల్లో మంట (ఆసిడ్ రిఫ్లక్స్) ఎక్కువగా ఉంటుంది. అయితే త్వరగా భోజనం చేస్తే జీర్ణవ్యవస్థపై ఒత్తిడి తగ్గి ఈ సమస్యలు క్రమంగా తగ్గుతాయి. అయితే రాత్రి భోజనం త్వరగా చేయడం వల్ల లాభాలు చాలా త్వరగా ప్రారంభమై క్రమంగా పెరుగుతాయి. చిన్న అలవాటు మార్పు కూడా శరీర ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపగలదని నిపుణులు తెలియజేస్తున్నారు.

## బిజినెస్

### మహీంద్రా రూ.33 డివిడెండ్




**న్యూఢిల్లీ :** దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన మహీంద్రా అండ్ మహీంద్రా ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.5,259.91 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.3,541.85 కోట్ల లాభంతో పోలిస్తే 48.5 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.42,585.67 కోట్ల నుంచి రూ.54,891.55 కోట్లకు ఎగబాకినట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది. మరోవైపు, 2025–26 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.1,97,792.78 కోట్ల ఆదాయంపై రూ.18,621.71 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. కంపెనీ బోర్డు సమావేశమై రూ.5 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకూ రూ.33 తుది డివిడెండ్‌ను ప్రకటించింది.

### స్టార్ హెల్త్ 1,254 కోట్ల క్లెయిం సెటిల్‌మెంట్



**హైదరాబాద్ :** గడిచిన ఆర్థిక సంవత్సరంలో తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో రూ.1,254 కోట్ల విలువైన 1.8 లక్షల పాలసీలు క్లెయిం చేశామని స్టార్ హెల్త్ ఎండీ, సీఈవో ఆనంద్ రాయ్ తెలిపారు. అంతక్రితం ఏడాది చేసిన రూ.1,014 కోట్ల కంటే ఇది 24 శాతం అధికమని పేర్కొన్నారు. కంపెనీ మొత్తం వ్యాపారంలో తెలుగు రాష్ట్రాల వాటా 10 శాతంగా ఉండగా, వచ్చే మూడు నుంచి నాలుగేండ్లలో ఇది 12 శాతం నుంచి 15 శాతానికి పెరుగనున్నదని ఆశిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా రూ.24 వేల కోట్ల ప్రీమియం వసూళ్లు లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. ఇప్పటికే సంస్థ 35 హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్లను విక్రయిస్తున్నది.

# వృద్ధిరేటుకు గల్ఫ్ దెబ్బ!




సమర్‌కండ్ (ఉజ్బెకిస్థాన్)/న్యూఢిల్లీ, మే 5: అమెరికా, ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం.. భారత జీడీపీ వృద్ధికి అడ్డుపడుతున్నది. ఇప్పటికే ఈ మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల వల్ల దేశంలో ఇంధన సమస్యలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆర్థిక వృద్ధికి సైతం ఇబ్బందులు తప్పవన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే భారత జీడీపీ అంచనాలకు తాజాగా ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) కోతలు పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026–27) 6.3 శాతానికే పరిమితం కావచ్చని ఏడీబీ వార్షిక సమావేశం సందర్భంగా దాని ప్రధాన ఆర్థికవేత్త ఆల్బర్ట్ పార్క్ మంగళవారం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అన్నారు. గత నెలలో 6.9 శాతంగా ఉండొచ్చనగా.. ఇప్పుడు అందులో 0.6 శాతం తగ్గించారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం (2027–28) 7.3 శాతం జీడీపీ నమోదు కావచ్చని ఏప్రిల్‌లో ఏడీబీ చెప్పింది. అయితే తాజా అంచనాలతో ఇది కూడా తగ్గిపోయే అవకాశాలే కనిపిస్తున్నాయి. దేశీయంగా ఉండే బలమైన డిమాండ్‌ను పెరుగుతున్న ద్రవ్యోల్బణం దెబ్బతీస్తుండటమే.. వృద్ధి అంచనాల తగ్గుదలకు కారణమన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**వార్ ఎఫెక్ట్ ఇలా..**


ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధం మొదలైంది. అంతకుముందు బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 70 డాలర్లే. కానీ ఇప్పుడు 40 డాలర్ల మేర పెరిగింది. ప్రస్తుతం 110 డాలర్ల వద్ద కదలాడుతున్నది. అమెరికా క్రూడ్ బెంచ్‌మార్క్ సైతం బ్యారెల్ 100 డాలర్లకుపైగా సూచిస్తున్నది. దీంతో మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు కొనసాగితే.. ముడి చమురు రేట్లు మరింతగా విజృంభించడం ఖాయమే. ఇక పెరుగుతున్న ముడి చమురు ధరలు.. అనుబంధ రంగాలనూ దెబ్బతీస్తున్నాయి. యుద్ధం మొదలై 2 నెలలు దాటిపోవడంతో ఇప్పటికే రిటైల్ మార్కెట్లో ఆయా ఉత్పత్తుల ధరల్ని కంపెనీలు పెంచేశాయి. వివిధ రకాల సబ్బులు, రంగులు, ఎరువుల రేట్లు ప్రత్యక్షంగా.. మిగతా వాటి ధరలు పరోక్షంగా పెరుగడంతో వినియోగదారులపై ఆ భారం పడుతున్నది. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో మెజారిటీ వాటా సౌదీ అరేబియా, కువైట్, ఖతార్ తదితర గల్ఫ్ దేశాలదే. రష్యా నుంచి కూడా పెద్ద ఎత్తునే కొంటుండగా.. అమెరికా ఆంక్షలు అందుకు అడ్డుతగులుతున్నాయి.

ఈ క్రమంలో అమెరికా, ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధం.. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి వచ్చే ముడి చమురుకు బ్రేకులు వేసింది. అమెరికాకు అండగా నిలుస్తున్నాయని పొరుగు దేశాలపై ఇరాన్ గురి పెడుతున్నది. యూఏఈ, బహ్రెయిన్, కువైట్, ఖతార్ దేశాల్లోని చమురు, గ్యాస్ ఉత్పాదక కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నది. ముఖ్యంగా హెర్మూజ్ జలసంధిలో రవాణా ఆగిపోయింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌తో అమెరికా చర్చలు కొంత ఊరటనిచ్చినా.. ఆయా అంశాల్లో ఇరు దేశాల పట్టుదల పశ్చిమాసియాలో నెలకొన్న ఈ సంక్షోభం నివారణకు ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. ఇది చమురు దిగుమతులపైనే ఆధారపడిన భారత్‌ను కలవరపెడుతున్న దిప్పుడు. అంతర్జాతీయంగా బ్యారెల్ ముడి చమురు ధర 10 డాలర్లు పెరిగితే.. దేశీయంగా దిగుమతి బిల్లు 17–18 బిలియన్ డాలర్లు పెరుగుతుంది మరి. అలాగే కరెంట్ ఖాతా లోటు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం, ద్రవ్యోల్బణం, ఆర్బీఐ వడ్డీరేట్ల పెంపు, తయారీ మందగమనం, నిరుద్యోగ సమస్యల వల్ల అంతిమంగా దేశ ఆర్థిక వృద్ధిరేటే బలవుతుందని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు.

**సంక్షోభం ముదిరితే అంతే..: సీఐఐ**

పశ్చిమాసియాలో సంక్షోభం సుదీర్ఘకాలం సాగితే సరుకు రవాణాపై భారీగా ప్రభావం పడుతుందని, ఇంధన ధరలు పెరుగుతాయని, ఇది భారత్‌కు ఆర్థికపరంగా చాలా ప్రమాదకరమని వ్యాపార, పారిశ్రామిక సంఘం సీఐఐ అధ్యక్షుడు రాజీవ్ మేమాని విశ్లేషించారు. ఈ క్రమంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దేశ జీడీపీ వృద్ధిరేటు 6.5 శాతం దిగువకే పరిమితం కావచ్చన్న అంచనాను పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో వెలిబుచ్చారు. కాగా, దేశంలో వ్యాపార నిర్వహణను సులభతరం చేయాలని, న్యాయపరమైన సంస్కరణలను తేవాలని సూచించారు. ఆర్బీఐ ద్రవ్య విధానంపై మాట్లాడుతూ.. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)లకు రుణ లభ్యత మరింతగా పెరుగాల్సిన అవసరం ఉందన్నారు. 'ఈ ఆర్థిక సంవత్సరం భారత్‌లో ద్రవ్యోల్బణం 6.9 శాతంగా నమోదు కావచ్చు. దేశ జీడీపీ 0.6 శాతం తగ్గిపోయే వీలున్నది. భారతీయ ఇంధన అవసరాలు దిగుమతుల ద్వారానే ఎక్కువగా తీరుతున్న నేపథ్యంలో మిడిల్ ఈస్ట్ దేశాల్లో యుద్ధం ప్రభావితం చేస్తున్నది మరి. సరఫరా తగ్గితే పెట్రోల్, డీజిల్, గ్యాస్ రేట్లు ఎగబాకడం ఖాయం. ముఖ్యంగా పెరిగే ఎరువుల ధరలు.. రైతుల వినియోగ సామర్థ్యాన్ని తగ్గిస్తాయి. పంట సాగు, దిగుబడులు కూడా పడిపోవచ్చు. ఇదే జరిగితే ఆహార ద్రవ్యోల్బణం విజృంభిస్తుంది. తుదకు అన్ని రంగాలు ప్రభావితమై వృద్ధిరేటు పతనమే.

# టాప్ లేపిన రైజర్స్



సన్‌రైజర్స్ హైదరాబాద్ దుమ్మురేపింది. సొంతగడ్డపై అదిరే బ్యాటింగ్.. సూపర్ బౌలింగ్.. చక్కటి ఫీల్డింగ్‌తో పంజాబ్ కింగ్స్‌పై పంజా విసిరింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. సొంతగడ్డపై నాలుగో విజయం, మొత్తంగా సీజన్‌లో ఏడో గెలుపుతో 14 పాయింట్లు సాధించిన ఆ జట్టు పేఆఫ్స్ బెర్తుకు చేరువైంది. మొదటి ఏడు మ్యాచ్‌ల్లో అజేయంగా నిలిచిన పంజాబ్‌కు వరుసగా ఇది మూడో ఓటమి. ఈ మ్యాచ్ మొత్తంలో కూపర్ కనోలీ సెంచరీ ఒక్కటే పంజాబ్‌కు సానుకూలాంశం.

సొంతగడ్డపై సన్‌రైజర్స్ అదరగొట్టింది. గత మ్యాచ్ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకున్న కమిన్స్ సేన ఆల్‌రౌండ్ ఆటతో సత్తాచాటింది. బుధవారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 33 పరుగుల తేడాతో పంజాబ్‌ను ఓడించింది. ఇషాన్ కిషన్ (55; 32 బంతుల్లో 2ఐ4, 4ఐ6), హెన్రిచ్ క్లాసెన్ (69; 43 బంతుల్లో 3ఐ4, 4ఐ6) అర్ధసెంచరీలకు.. అభిషేక్ శర్మ (35; 13 బంతుల్లో 2ఐ4, 4ఐ6), ట్రావిస్ హెడ్ (38; 19 బంతుల్లో 3ఐ4, 3ఐ6), నితీశ్‌కుమార్‌రెడ్డి (29 నాటౌట్; 13 బంతుల్లో 2ఐ4, 2ఐ6) మెరుపులు తోడవడంతో మొదట సన్‌రైజర్స్ 4 వికెట్లకు 235 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం ఆతిథ్య జట్టు బౌలింగ్, ఫీల్డింగ్ ముందు పంజాబ్ తేలిపోయింది. 7 వికెట్లకు 202 పరుగులు చేయగలిగింది. ఒంటరి పోరాటం చేసిన కూపర్ కనోలీ (107 నాటౌట్; 59 బంతుల్లో 7ఐ4, 8ఐ6) శతకంతో అజేయంగా నిలిచాడు.

కనోలీ 107 నాటౌట్; 59 బంతుల్లో 7ఐ4, 8ఐ6

ఆరంభంలోనే తేలిపోయింది:

ఢిల్లీ క్యాపిటల్స్‌పై 265 పరుగుల లక్ష్యాన్ని 18.5 ఓవర్లలోనే ఛేదించి ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించిన పంజాబ్.. స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే 236 పరుగుల భారీ లక్ష్యం కష్టమేమీ కాదు. అయితే గత రెండు మ్యాచ్‌ల్లో ఓటమితో ఆత్మవిశ్వాసం సన్నగిల్లిన పంజాబ్.. స్థాయికి తగ్గట్లు ఆడలేకపోయింది. పదునైన బౌలింగ్.. మెరుగైన ఫీల్డింగ్‌తో సన్‌రైజర్స్ తమ ప్రణాళికల్ని పక్కాగా అమలు చేసింది. పంజాబ్ ఫీల్డర్ల మాదిరిగా సన్‌రైజర్స్ మైదానంలో తప్పులు చేయకపోవడంతో ఆ జట్టుకు మొదటి ఓవర్లోనే కష్టాలు మొదలయ్యాయి. తొలి ఓవర్ చివరి బంతికి ప్రియాంశ్ ఆర్య (1).. రెండో ఓవర్ మొదటి డెలివరీకి ప్రభ్‌సిమ్రన్‌సింగ్ (3) పెవిలియన్ బాటపట్టడంతో పంజాబ్ కోలుకోలేకపోయింది. భారీ లక్ష్య ఛేదనలో ఓపెనర్లిద్దరూ మొదటి ఏడు బంతుల్లోనే ఔటవడం పంజాబ్‌ను ఆత్మరక్షణలోకి నెట్టేసింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (5) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవకపోవడంతో పంజాబ్స్ ఓటమి ఖాయమైపోయింది. కమిన్స్ (2/34), నితీశ్ (1/11), ఇషాన్ మలింగ (1/36) మొదటి నాలుగు ఓవర్లలో 3 వికెట్లు పడగొట్టడంతో మ్యాచ్ సన్‌రైజర్స్ వైపు మొగ్గింది. మార్కస్ స్టాయినిస్ (28; 14 బంతుల్లో 3ఐ4, 2ఐ6) బ్యాట్ ఝుళిపించినా.. అదీ కొద్దిసేపే. అతడిని స్పిన్నర్ శివాంగ్‌కుమార్ (2/45) బోల్తా కొట్టించాడు. అయితే ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరో ఎండ్‌లో కనోలీ చెలరేగాడు. సూర్యాంశ్ షెడ్జే (25; 17 బంతుల్లో 1ఐ4, 2ఐ6) అతడికి కాసేపు సహకరించాడు. కానీ షెడ్జే ఔటయ్యాక పంజాబ్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. కానీ కనోలీ చివరి వరకు ధాటిని కొనసాగించి సెంచరీ పూర్తి చేశాడు. ఓటమి అంతరాన్నీ తగ్గించాడు.

క్లాసెన్ 69; 43 బంతుల్లో 3ఐ4, 4ఐ6

**సన్‌రైజర్స్ పరుగుల పంట**


మొదట టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్.. ఉప్పల్‌లో తమకు అచ్చొచ్చిన పిచ్‌పై పరుగుల పంట పండించుకుంది. ఫ్లాట్ పిచ్.. పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో బ్యాటర్లు రెచ్చిపోయారు. పంజాబ్ ఫీల్డర్ల వైఫల్యాలు కూడా తోడవడంతో మరింతగా చెలరేగారు. అర్ష్‌దీప్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ రెండో బంతికే సిక్సర్‌తో ఖాతా తెరిచిన అభిషేక్ (35; 13 బంతుల్లో 2ఐ4, 4ఐ6).. యాన్సెన్ బౌలింగ్‌లో విధ్వంసం సృష్టించాడు. రెండు సిక్సర్లు, రెండు ఫోర్లతో 21 పరుగులు పిండుకున్నాడు. అభిషేక్ నుంచి స్ఫూర్తి పొందిన ట్రావిస్ హెడ్ (38; 19 బంతుల్లో 3ఐ4, 3ఐ6) కూడా బ్యాట్‌కు పని చెప్పాడు. అర్ష్‌దీప్ ఓవర్లో రెండు సిక్సర్లు, ఒక బౌండరీతో 16 పరుగులు సాధించాడు. ఫెర్గూసన్ (1/41) బౌలింగ్‌లో భారీషాట్‌కు ప్రయత్నించిన అభిషేక్.. శ్రేయస్ అయ్యర్ చేతికి చిక్కినా, సన్‌రైజర్స్ జోరు ఆగలేదు. పవర్ ప్లేలో 79/1తో పటిష్ఠ స్థితిలో నిలిచిన సన్‌రైజర్స్.. 8.1 ఓవర్లలో 100 పరుగుల మైలురాయిని అందుకుంది. పంజాబ్ చెత్త ఫీల్డింగ్ సన్‌రైజర్స్‌కు బాగా కలిసొచ్చింది. ఇషాన్ మూడుసార్లు (9, 18, 20 వ్యక్తిగత స్కోర్ల వద్ద) ఔటయ్యే ప్రమాదం నుంచి బయటపడ్డాడు. కనోలీ, ఫెర్గూసన్ సులువైన క్యాచ్‌లను నేలపాలు చేయగా.. ప్రభ్‌సిమ్రన్ స్టంపింగ్ అవకాశాన్ని వదిలేశాడు. క్లాసెన్ 9 పరుగుల వద్ద ఉన్నప్పుడు చాహల్ బౌలింగ్‌లో శశాంక్‌సింగ్ సునాయాస క్యాచ్‌ను విడిచిపెట్టాడు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకున్న ఇషాన్, క్లాసెన్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఇషాన్ 28 బంతుల్లో.. క్లాసెన్ 32 డెలివరీలలో అర్ధసెంచరీలు సాధించారు. 17.1 ఓవర్లలోనే సన్‌రైజర్స్ 200 పరుగులకు చేరుకుంది. 250 స్కోరు ఖాయమనుకున్న సమయంలో ఫెర్గూసన్, అర్ష్‌దీప్, వైశాక్ చివరి మూడు ఓవర్లలో కట్టుదిట్టంగా బంతులేయడంతో సన్‌రైజర్స్ అనుకున్న దాని కంటే తక్కువ స్కోరేచేసింది. వైశాక్ చివరి ఓవర్లో ఆఖరి బంతికి ముందు స్టేడియంలో ఒక ఫ్లడ్‌లైట్ నిలిచిపోవడంతో ఆటకు కొద్దిసేపు అంతరాయం కలిగింది. అప్పటికే ఆ ఓవర్లో సిక్సర్, ఫోర్ కొట్టిన క్లాసెన్.. చివరి బంతికి క్యాచౌట్ అయ్యాడు.

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: అభిషేక్ (సి) శ్రేయస్ (బి) ఫెర్గూసన్ 35; హెడ్ (సి) యాన్సెన్ (బి) చాహల్ 38; ఇషాన్ (సి) సూర్యాంశ్ (బి) అర్ష్‌దీప్ 55; క్లాసెన్ (సి) యాన్సెన్ (బి) వైశాక్ 69; నితీశ్ 29 నాటౌట్; ఎక్స్‌ట్రాలు 9 మొత్తం: (20 ఓవర్లలో 4 వికెట్లకు) 235; వికెట్ల పతనం: 1-54, 2-84, 3-172, 4-235; బౌలింగ్: అర్ష్‌దీప్ 4-0-43-1; యాన్సెన్ 4-0-61-0; ఫెర్గూసన్ 4-0-41-1; చాహల్ 4-0-32-1; విజయ్‌కుమార్ వైశాక్ 4-0-54-1

పంజాబ్ ఇన్నింగ్స్: ప్రియాంశ్ ఆర్య (సి) మలింగ (బి) కమిన్స్ 1; ప్రభ్‌సిమ్రన్ (సి) కమిన్స్ (బి) నితీశ్‌కుమార్ 3; కనోలీ నాటౌట్ 107; శ్రేయస్ (సి) కమిన్స్ (బి) మలింగ 5; స్టాయినిస్ (సి) ఇషాన్ (బి) శివాంగ్ 28; సూర్యాంశ్ (సి) అభిషేక్ (బి) కమిన్స్ 25; శశాంక్ (సి) నితీశ్ (బి) సకిబ్ 4; యాన్సెన్ (సి) హర్ష్ దూబె (బి) శివాంగ్ 19; వైశాక్ నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 9; మొత్తం: (20 ఓవర్లలో 7 వికెట్లకు) 202; వికెట్ల పతనం: 1-4, 2-4, 3-23, 4-63, 5-110, 6-119, 7-187; బౌలింగ్: కమిన్స్ 4-0-34-2; నితీశ్‌కుమార్ 2-0-11-1; మలింగ 4-0-36-1; సకిబ్ 4-0-40-1; శివాంగ్ 4-0-45-2; హర్ష్ దూబె 2-0-36-0

# హీరోల యాటిట్యూడ్‌పై వ్యాఖ్యలు.. అల్లు అర్జున్‌ని కాదంటూ రవిబాబు క్లారిటీ

ఘుజఱ దీుఎబ । తెలుగు చిత్ర పరిశ్రమలో తనదైన శైలితో ప్రత్యేక గుర్తింపు పొందిన దర్శకుడు రవిబాబు మరోసారి వార్తల్లో నిలిచారు. కథ ఏదైనా సరే దానికి వినూత్న ట్రీట్‌మెంట్ ఇవ్వడం ఆయన ప్రత్యేకత. దర్శకుడిగానే కాకుండా నటుడిగా, నిర్మాతగా కూడా తన ముద్ర వేసిన రవిబాబు.. తాజాగా 'రేజర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.రేజర్ మే 8న విడుదలకు సిద్ధమవుతుండగా, ప్రమోషన్లలో భాగంగా ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. గతంలో ఒక ఇంటర్వ్యూలో రవిబాబు మాట్లాడుతూ, "ఒక్క హిట్ వచ్చినా హీరోల బాడీ లాంగ్వేజ్ మారిపోతుంది. కళ్లజోడు పెట్టుకుని బిల్డప్పులు కొడతారు" అని వ్యాఖ్యానించారు. వ్యాఖ్యలు నేరుగా అల్లు అర్జున్‌ని



ఉద్దేశించి చేసినవేనని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ముఖ్యంగా పుష్ప 2: ది రూల్తో భారీ క్రేజ్ సంపాదించిన అల్లు అర్జున్ ప్రవర్తనను ఉద్దేశించారని నెటిజన్లు అభిప్రాయపడ్డారు. ఈ వివాదంపై తాజాగా స్పందించిన రవిబాబు, తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపారు.నేను సోషల్ మీడియాలో లేను. నేను ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయలేదు. బన్నీ నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. ఇండస్ట్రీలో సాధారణంగా జరుగుతున్న విషయాలపై మాత్రమే మాట్లాడాను అని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో జరుగుతున్న నెగెటివ్ ప్రచారాన్ని కూడా ఆయన ఖండించారు. అల్లు అర్జున్ 'పుష్ప 2' ప్రమోషన్ల సమయంలో ఆయన ప్రవర్తనపై సోషల్ మీడియాలో పలు చర్చలు జరిగాయి. 'తగ్గేదేలే' అనే పాత్ర యాటిట్యూడ్‌ను బయట కూడా చూపిస్తున్నారని, కొంతమంది అది అహంకారంగా కనిపిస్తోందని విమర్శించారు.ముంబైలో జరిగిన ప్రెస్ మీట్లలో ఆయన బాడీ లాంగ్వేజ్, సమాధానాల తీరు కూడా ట్రోలింగ్‌కు గురైంది. అలాగే ఆయనను కలవాలంటే కఠిన ప్రోటోకాల్ పాటించాలన్న వార్తలు కూడా వైరల్ అయ్యాయి.వివాదాల్ని పక్కనబెడితే, రవిబాబు ప్రస్తుతం రేజర్ ప్రమోషన్లలో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం ఒక సస్పెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కింది.అడవి నేపథ్యంలో జరిగే ఈ కథలో, మనుషుల కంటే జంతువులే ఎక్కువ వివేకంతో ప్రవర్తిస్తాయనే కాన్సెప్ట్‌ను చూపించనున్నారు. ముఖ్యంగా సినిమాలో కనిపించే కుక్క పాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈ చిత్రానికి వైదీ సంగీతం అందించగా, 'ఫ్లయింగ్ ఫ్రాగ్స్' బ్యానర్‌పై రవిబాబు స్వయంగా నిర్మించారు. విజువల్ ఎఫెక్ట్స్, సౌండ్ డిజైన్ కూడా హైలైట్‌గా ఉండనున్నాయి.

## మళ్లీ బాలయ్యతో జతకట్టబోతున్న విద్యాబాలన్.. కొరటాల శివ సినిమాలో పవర్‌ఫుల్ రోల్!



నందమూరి బాలకృష్ణ మరియు స్టార్ డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ చీదీఖ 112 గురించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ వర్గాల్లో ప్రస్తుతం చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో ఒక కీలకమైన మరియు పవర్‌ఫుల్ పాత్ర కోసం బాలీవుడ్ నటి విద్యాబాలన్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. గతంలో 'ఎన్టీఆర్ బయోపిక్' (కథానాయకుడు, మహానాయకుడు) చిత్రాలలో బసవతారకం పాత్రలో బాలయ్య సరసన మెరిసిన విద్యాబాలన్, దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత మళ్లీ ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటం విశేషం. ఈ సినిమాలో మాఫియా నేపథ్యంలో సాగే ఒక హై-వోల్టేజ్ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉంటుందని, అందులో బాలయ్య 'ఊరమాస్' అవతారంలో కనిపిస్తారని సమాచారం. ఆ ఎపిసోడ్‌లో ఆయనకు జోడీగా విద్యాబాలన్ పాత్ర అత్యంత కీలకంగా ఉంటుందని టాక్. యువసుధ ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తుండగా, బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్ పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. ఈ ఏడాది ఆగస్టులో షూటింగ్ ప్రారంభించి, 2027 సంక్రాంతి కానుకగా ఈ సినిమాను విడుదల చేసేందుకు చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది.



## సెయాన్' మూవీలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే డివైన్ ఫస్ట్ లుక్

వెర్సటైల్ స్టార్ శివకార్తికేయన్, దర్శకుడు శివకుమార్ మురుగేశన్ దర్శకత్వంలో, కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ నిర్మిస్తున్న 'సెయాన్' కోసం చేతులు కలిపారు. బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన అమరన్ తర్వాత శివకార్తికేయన్ మరోసారి రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్‌తో కొలాబరేట్ కావడం విశేషం. విమర్శకుల ప్రశంసలతో పాటు కమర్షియల్ విజయాన్ని అందుకున్న ఆ చిత్రంతో ఏర్పడిన క్రియేటివ్ జర్నీ ఇప్పుడు మరింత బలపడింది.

గ్రాండ్ రూరల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో హీరోయిన్ గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్.. ట్రెడిషన్, డివైన్ వైబ్ మేళవింపుగా ఆకట్టుకుంటోంది. గాజుల షాప్ బ్యాక్‌డ్రాప్‌లో ఆమె కనిపించిన తీరు పాత్రలోని ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. మురుగన్ స్వామి ప్రతీకను గుర్తు చేస్తూ ఆమె కూర్చున్న తీరు మరింత ఆసక్తిని పెంచింది.

రాజ్‌కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్, శివకార్తికేయన్, ప్రముఖ సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ కలిసి పనిచేస్తున్న తొలి సినిమా కావడం ఈ ప్రాజెక్ట్‌కు మరో ప్రత్యేకగా నిలిచింది. తన ప్రత్యేకమైన మ్యూజికల్ స్టైల్‌తో, చార్ట్‌బస్టర్ ఆల్బమ్స్‌తో పేరుగాంచిన సంతోష్ నారాయణన్ సంగీతం ఈ చిత్రానికి స్పెషల్ ఎట్రాక్షన్ కానుంది.

రాజ్‌కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ లెగసీ, టర్మరిక్ మీడియా విజన్ కలిసిన "సెయాన్" 2026లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాలలో ఒకటిగా నిలవనుంది. తారాగణం: శివకార్తికేయన్, భాగ్యశ్రీ బోర్సే

## 'అమరం' మూవీ ఇంటెన్స్ యాక్షన్ ప్యాక్డ్ టీజర్ రిలీజ్

తేజేష్ రాజన్ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం అమరం, తిరుఅరుల్ కృష్ణన్ దర్శకత్వం దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం టీజర్ రిలీజ్ చేశారు. ఇంటెన్స్ యాక్షన్ తో టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఓ ట్రైబల్ స్మగ్లర్, కిల్లర్, ఓ యువతి ప్రయాణం చుట్టూ తిరిగే కథ ఇది. ఎర్రచందనం స్మగ్లర్ల జీవనశైలి, వారు ఎదుర్కొనే కష్టాలు, ప్రమాదాలు, వారి ప్రపంచంలో దాగి ఉన్న వాస్తవాలను కూడా బలంగా ప్రతిబింబిస్తుంది. ఈస్ట్రన్ ఘాట్స్ నేపథ్యంగా తెరకెక్కిన ఈ సినిమా అక్కడి సామాజిక సమస్యలను కూడా బలంగా ప్రజెంట్ చేస్తోంది.వెస్ట్రన్ ఘాట్స్‌లో కూడా కీలక సన్నివేశాలను చిత్రీకరించగా, కడప పరిసర ప్రాంతాల్లో భారీ సెట్స్ నిర్మించారు. దాదాపు 200 మందికి పైగా పాల్గొన్న ప్రత్యేక యాక్షన్ బ్లాక్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. బాంబేకు చెందిన మార్షల్ ఆర్ట్స్ టీమ్ సహకారంతో మాస్టర్ మిరాకిల్ మైఖేల్ ఆధ్వర్యంలో మూడు భారీ యాక్షన్ బ్లాక్స్ తెరకెక్కించారు. లోతైన ప్రేమకథను సిట్యువేషనల్ యాక్షన్‌తో మేళవించి చిత్రాన్ని రూపొందించారు. తేజేష్ తొలి సినిమాకే అద్భుతమైన యాక్షన్ బ్లాక్స్‌లో నటించి ఆకట్టుకున్నారు. ముఖ్యంగా కొడైకెనాల్‌లోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతం డాల్ఫిన్ నోస్ వద్ద తెరకెక్కించిన ఒక కీలక సన్నివేశాన్ని ఆయన సింగిల్ టేక్‌లో పూర్తి చేయడం విశేషం. హీరోయిన్‌గా ఐరా అగర్వాల్ నటించగా, నాగినీడు, సాయి ధీనా, జార్జ్ మరియన్, సురేష్ చంద్ర మీనన్, హరీష్ పరాడి తదితరులు కీలక పాత్రలు పోషించారు.ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన తిరువరుల్ కృష్ణన్ గతంలో నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ వద్ద అసోసియేట్‌గా పనిచేశారు. ప్రముఖ సంగీత దర్శకుడు మిక్కీ జే మేయర్ సంగీతం అందించగా, 'వడచెన్నై', 'అసురన్' చిత్రాలకు ఎడిటింగ్ చేసిన రామర్ ఎడిటర్‌గా వ్యవహరించారు. కొత్త సినిమాటోగ్రాఫర్ భరత్ విజువల్స్ అందించారు.ఈ చిత్రంలో ఐదు పాటలు ఉండగా, వాటికి ప్రముఖ కొరియోగ్రాఫర్ బూపతి మాస్టర్ నృత్య దర్శకత్వం వహించారు. ఆయన రాజు సుందరం, ప్రభుదేవా మాస్టర్లకు సన్నిహిత సహాయ కుడిగా మంచి గుర్తింపు పొందారు. కొడైకెనాల్‌లో ఆర్ట్ డైరెక్టర్ జనా సర్ రూపొందించిన భారీ సెట్‌లో ఓ ప్రత్యేక ఫోక్ సాంగ్‌ను చిత్రీకరించారు. ఈ పాటలో కేరళకు చెందిన 60 మంది డ్యాన్సర్లు పాల్గొనడం విశేషం. మిక్కీ జే మేయర్ అందించిన ఈ ఫోక్ నెంబర్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వేర్వేరు సామాజిక వర్గాల నుంచి వచ్చిన ఓ జంట అనుకోని పరిస్థితుల్లో చేసే ప్రయాణం, ఆ ప్రయాణంలో ఎదురయ్యే సంఘటనలతో సినిమా ఉత్కంఠభరితంగా సాగనుంది.



## 'సతీ లీలావతి'లో డైరెక్టర్‌గా కనిపిస్తా.. ఆ సినిమాతో పోల్చొద్దు : లావణ్య త్రిపాఠి



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ లావణ్య త్రిపాఠి ఈ బ్యూటీ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం సతీలీలావతి భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్ (శివ మనసులో శృతి) సినిమాలను తెరకెక్కించిన తాతినేని సత్య దర్శకత్వం ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రాన్ని మే 8న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా చేసిన చిట్‌చాట్‌లో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది లావణ్య త్రిపాఠి. సతీ లీలావతి సినిమాను ఇప్పటికే చూశా. చాలా బాగుంది. సినిమాపై నాకు చాలా నమ్మకముంది. ప్రేక్షకులు ఎలాంటి ఫలితాన్నిస్తారో చూడాలంది లావణ్య త్రిపాఠి. సినిమా షూటింగ్ టైంలో నేను ప్రెగ్నెంట్ అని తెలిసిందే. కానీ మా టీం ఇచ్చిన సపోర్ట్‌తో సులభంగా షూటింగ్ పూర్తి చేశాను. ప్రతీ రోజూ షూటింగ్ పూర్తయ్యాక ఆస్పత్రికి వెళ్లి చెకప్ చేసుకుంటూ ఉండేదాన్ని. షూట్‌లో చిన్న చిన్న గాయాలవడం సాధారణంగా జరిగేదే కదా. ఈ కథ విన్నప్పుడు వరుణ్‌కు చెప్పాను. అప్పుడు ప్రెగ్నెంట్ అని నాకు తెలియదు. ఎలాంటి లక్షణాలు కూడా లేవు. షూటింగ్ కూడా అంత సులభమేం కాదని నాకు అర్థమైంది. ఈ సినిమా కోసం బరువు కూడా తగ్గాను. కానీ నాకు ఈ శక్తి ఎక్కడినుంచి వచ్చిందో తెలియదు. ఇక నుంచి ప్రెగ్నెంట్ అని తెలిస్తే మాత్రం షూటింగ్స్‌కు బ్రేక్ ఇస్తానంటూ చెప్పుకొచ్చింది. సతీలీలావతిలో తాను డైరెక్టర్ రోల్‌లో కనిపిస్తానని.. సినిమా చాలా ఎంటర్‌టైనింగ్‌గా సాగుతుందని చెప్పింది లావణ్య త్రిపాఠి. సతీ లీలావతిలో చూపించినట్టుగా రిలేషన్స్ బయటిప్రపంచంలో ఉండవు. అలాంటి పరిస్థితి ఏ మహిళకు రాకూడదు. నేను ప్రెగ్నెంట్ కదా అని మూవీ స్క్రిప్ట్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు. కానీ యాక్షణ్ సీక్వెన్స్‌లో మార్పులు చేశారు. తొలిసారి నేను యాక్షన్ సీక్వెన్స్ చేశాను. సినిమాలో కాలితో కొట్టే సీన్ ఒకటి చేసినప్పుడు ఇబ్బందిగా అనిపించిందని చెప్పుకొచ్చింది. ఇందులో సీనియర్ యాక్టర్ నరేశ్, వీటీవీ గణేశ్ అద్భుతమైన పాత్రలు పోషించారు. చాలా వినోదాత్మకంగా ఉంటుంది. ఈమూవీని కమల్ హాసన్ సతీ లీలావతితో పోల్చలేం కానీ ఎంటర్‌టైనింగ్‌గా సాగుతుంది. అదొక క్లాసికల్ మూవీ. దాంతో ఈ సినిమాను పోల్చకూడదంది. సతీలీలావతి చిత్రాన్ని దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ బ్యానర్లపై నాగమోహన్ బాబు ఎం, రాజేష్ టి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నాడు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,